Regd. No. H. 18.

ఏడిప్రతి 0-30 పై.

శుక్రవారం 8-1-71

కంటద్దాలు

డాక్టర్లు నిర్ణయించిన కంటద్దములు,
ప్రేమలం అనుభవముగల పనివార
లచే సరసమగు ధరలకు
విక్రయించబడును.

టి. వి. యం. కృష్ణారావు.
A. M. Inst. B.E.
శారదా రేడియో ఆప్టికల్స్,
(వేలమొదలియార్ వర్క్‌షాపు ప్రక్కన)
ట్రంకురోడ్డు — నెల్లూరు.

శుభోదయం

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 2

8-1-71 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్లో

TARGET
GOLD SEVEN

సూపర్‌డూపర్ కలర్ చిత్రం.

చెన్నా రెడ్డికి ప్రధానిజేసిన ప్రతిపాదనలఅంతరార్థం

నాలుగుకోట్ల ఆంధ్రులు నాలుగుగా చీలిపోయినా, తాను తనపార్టీ అధికారంలో వుండడమే ఇందిరాగాంధీకి కావలసింది!

నాలుగుకోట్ల ఆంధ్రులు ఒకటిగా వున్నా, నాలుగు ఫాగాలుగా చీలినా, ఇందిరాగాంధీగారికి కావలసింది అమె, ఆమెపార్టీ అధికారంలో వుండడమేనని భావించవలసివుంటుంది. తెలంగాణా ప్రజాసమితి నాయకుడు డా॥ చెన్నారెడ్డిగారికి ప్రధానమంత్రి అందజేసిన ప్రతిపాదనల అంతరార్థం ఇదేనని చెప్పడానికి దివ్యశక్తు లేమీ అక్కరలేదు.





ఎవరి ఆరాటం వారిది!

1977 లో రాష్ట్ర శాసనసభా ఎన్నికలు జరిగిన తరువాత తెలంగాణా శాసన సభ్యుల్లో మూడింట రెండువంతులు ప్రత్యేక రాష్ట్రం కావాలని అభిలషిస్తే, అందుకు కేంద్రం సమ్మతిస్తుందనీ, ఈ మధ్యలో తెలంగాణా నాయకులంతాకూడా తెలంగాణా సమస్యా పరిష్కారంకోసం ప్రధాన మంత్రి 1969 ఏప్రిలులో చేసిన అష్ట సూత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషిచేయాలని ప్రధాని చేసిన ప్రతిపాదనలోని ప్రధానాంశం.

1977 లోనైనాసరే ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటు చేస్తామని హామీ నిచ్చినప్పుడు అష్టసూత్ర కార్యక్రమాన్ని కనీసం ప్రత్యేక రాష్ట్రవాదులు ఎందుకు అంగీకరించాలి? పాటించాలి? పైగా అప్పటివరకు రాష్ట్ర ప్రతికవ్యవహారాల్ని ప్రస్తుతపు అనిశ్చితస్థితి కొనసాగవలసిందేనా, ఇది తెలంగాణాకు కాని, ఆంధ్రకు కాని ఏమి ప్రయోజన కరంగా వుంటుంది? ఇప్పటికే రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాదునగరంలో ఆర్థిక జీవనం స్తంభించిపోయింది. కొత్త పెట్టు బడులమాట అలావుంది, గత పది పది హేను సంవత్సరాలుగా ఈ నగరం తమ దనుకొని ఇల్లు వాకిళ్ళు కట్టుకున్నవారు తరలిపోదామన్న ఆలోచనలో పడ్డారు. ప్రాంతీయప్రాతిపదికపైన ఉద్యోగుల విభ జన జరుగబోతున్నప్పటికీ, వారి పరస్పర సంబంధాలు విషమిస్తాయి. ఇది పరిపాల నకు ఏమంత వాంఛనీయంగా వుంటుంది?

ఈ విషయాలెలావున్నా ఈ ప్రతిపాద నలనుచేసి ప్రధానమంత్రి రాజకీయంగా చక్కని ఎత్తువేశారు. ప్రజాసమితివారు, వ్యక్తిగా ప్రతిపాదనలను తిరస్కరిస్తూ వ్యక్తిగా సమితిని రాజకీయపార్టీగా మార్చుకున్నారు. దానితో కాంగ్రెసేతరులెవరూ అందులో వుండడానికి వీలుండదు. అంతే కాక ప్రధాని జాతీయంగా అవలంబించిన విధానాలు కార్యక్రమాలు తమకు ఆమోదయోగ్యంగా వున్నాయనీ, వాటిని బలపరుస్తామని సమితి నాయకులు ముందుగానే ప్రకటించారు. అంటే వీరు లోకసభ ఎన్నికల్లో విజయం పొందినప్పటికీ, పార్లమెంటులో ప్రధానిని సమర్థిస్తారు. తెలంగాణాలోని 14 లోకసభ స్థానాలకు పోటీ పెట్టాలనికూడా వీరు నిశ్చయించారు. అలాగే అధికార కాంగ్రెస్‌కూడా అన్ని స్థానాలకు పోటీ చేస్తుంది. ఇందువల్ల ఎన్ని కల్లో కాంగ్రెస్ గెలిచినా, ప్రజాసమితి గెలిచినా ప్రధానమంత్రికి రాజకీయంగా నష్ట మేమీ వుండదు. ఎవరు గెలిచినా ఆమెనే సమర్థిస్తారు.

కాంగ్రెస్ వర్గాల ఇప్పటి అంచనా-ప్రజా సమితి మొత్తం 14 స్థానాల్లో వీడింటిని గెలుచుకుంటుంది. ఈ విధంగా కాంగ్రెస్, వ్యక్తిసమితి లోకసభ స్థానాలను పంచుకుంటాయి.

ఈ విధంగా లోకసభా ఎన్నికలు జరిగిన తరువాతకూడా తెలంగాణా సమస్య పరిష్కారంకాదు. మళ్ళీ 1972 ఎన్నికల ఫలితాలను చూడాలంటారు.

ఏమైనా ఇటు అధికార కాంగ్రెస్‌వారు, అటు ప్రజాసమితివారు కలిసి ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా నున్నవారెవరు లోక సభకు ఎన్నికకాకుండా చూస్తారనడంలో సందేహంలేదు. అంతేకాక బ్రహ్మానందరెడ్డి గారు చెన్నారెడ్డిగారు తెలంగాణాను తెలం గాణా స్థానాలను తమలోతాను పంచు కుంటారు.

చెన్నారెడ్డిగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణాగూర్చి ప్రధాన మంత్రి చేసిన ప్రతిపాదనలుగా చెప్పబడు తున్నవి ప్రధాని ప్రతిపాదనలు కావని, వాటి నామెకు ఎవరో అందజేస్తే, వాటి గురించి ఆలోచించవలసిందిగా ప్రధాని తమను కోరారని, అప్పుడు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారుకూడా వున్నారని, వారికాయన అభ్యంతరం చెప్పలేదని అన్నారు

ఇవి ప్రధానివి కాకపోతే, ఆమెకు వాటి నందజేసిన వారెవరైవుంటారు? ఢిల్లీలో తెలంగాణాగూర్చి జరిగిన చర్చలకు మూల కారణం తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్య క్షుడు బెజవాడ గోపాలరెడ్డిగారు మాత్రమే. ఆయన వెళ్ళి ప్రధానితో చొరవతీసుకొని తెలంగాణా సమస్యా పరిష్కారానికైనా మార్గాన్వేషణ చేయకపోతే కాంగ్రెస్‌కు భవి తవ్యముండదని, పైగా ఆమెకు వ్యతిరే కంగానున్న శక్తులు బలపడిపోతాయని గట్టిగా చెప్పినమీదటనే ఆమె బ్రహ్మానంద రెడ్డిగారిని చెన్నారెడ్డిగారిని ఢిల్లీకి అవ్వా నించి చర్చలు ప్రారంభించారని తెలుస్తు న్నది. బొక్కారావుగారు వి. వి. రాజగారికి సన్నిహితులు కనుక ఆయన మేధా సంప న్నతకూడా ఢిల్లీ ప్రతిపాదనల వెనుక వుందనీ అభిజ్ఞవర్గాల భావన.

ఏమైనా వి. వి. రాజగారికి తెలంగాణా ప్రజాసమితి ప్రత్యేక రాజకీయపార్టీగా అవతరించడం కాని, తెలంగాణా ప్రధాని ఇందిరా ప్రభావానికి దూరంకావడం కాని ఇష్టంలేదు. ప్రజాసమితి ప్రత్యేక రాజకీయ

మా హైదరాబాదు విలేఖరి

పార్టీగా రూపొందడాన్ని రాజగారు నిరో ధించలేక పోయారు కాని దాన్ని ఇందిరా గాంధీగారికి సన్నిహితంగామాత్రం చేశారు. వ్యక్తిసమితి అంత బారబర్యంతో కాంగ్రెసేతరులందరిని సమితినుంది తొలగించారు. తరువాత కాము వ్యక్తిని అనుయాయులమని వ్యక్తించుకున్నారు.

—కొరవ 6 వ పేజీలో

సంక్రాంతికి
ఇప్పుడే కొనండి

మీకు కావలసిన అన్నిరకాల వస్త్రాలకు మా

బొంబే డైయింగ్
షో రూమ్

ఫుల్ వాయిల్స్, 2×2 వాయిల్స్, స్వీన్ వాయిల్స్ రూటియా వాయిల్స్ (60 రంగులు), ప్రింటింగ్ రకములు, బెడ్‌షీట్లు.

పెరికాట్ షర్టింగులు, పెరికాట్ కోటింగులు, 80/20 పెరీను, కాట్ షర్టింగులు, కాట్ కోటింగులు, ధోవతులు, టవల్స్.

ఇంకా

కనులకింపయిన నెవిలత్ 120 రంగులలో మావద్ద దొరకును. అన్నియు మిల్లువారు నిర్ణయించిన ధరలు.

పండుగలోనం ఆదివారం షోరూమ్ వున్నది.

బొంబే సూర్యనారాయణ అండ్ కో.,
ట్రంకురోడ్డు — నెల్లూరు.

సంక్రాంతికి
మీ అందరికు
మా హృదయపూర్వక వందనములు

ద్వారక

(మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్స్)
ట్రంకురోడ్డు :: నెల్లూరు.
TEL: 946.

Dwaraka Runs along with Fashion.

ప్రజాశక్తి

శ్రీ సాధారణ పుష్య శుద్ధ ద్వాదశి శుక్రవారం 8-1-71

ప్రతిపక్షాల సమైక్యత

ప్రతిపక్ష కాంగ్రెస్, జనసంఘం, సంయుక్త సోషలిస్టుపార్టీలతో ప్రజలు విసిగిపోయి ఎంతోకాలంగా ఎదురుచూస్తుండిన ఈ పార్టీల సమైక్యత కాస్త ఆశాభంగంతో ప్రారంభమైంది. వివరిని మిషంలో స్వతంత్రపార్టీ ఈ సమైక్యతనుండి వెనుకడుగు వేయవలసివచ్చింది. అ కారకా లేకుంటే ఈ సమైక్యతావతరణ ప్రజల్లో ఇంకా వుత్తేజాన్ని వుత్సాహాన్ని కల్గించి వుండవలసింది.

ఆశాభంగమనేది తాత్కాలికమే. ఇటువంటి ప్రజాస్వామ్య ప్రతిపక్షాల ఐక్యతా ప్రతిపాదన వచ్చినపుడు అందరికంటేముందు గంతులేసింది స్వతంత్రపార్టీ. పాతకు స్వస్తిచెప్పి, కప్పుమాసుకొని ఇందులో చేరుటకు నిర్ణయించింది స్వతంత్రపార్టీ. ప్రజాస్వామ్యపరిరక్షణకు, నియంతృత్వ ధోరణుల నిరోధానికి ఇటువంటి ఐక్యత అవసరమని ఇతర పార్టీలకు విజ్ఞప్తి చేసింది స్వతంత్రపార్టీ. ఈ ధ్యేయంతోనే రాజాజీ కామరాజ్‌ను సన్నిహితం చేసికున్నారు. తమిళనాడులో ప్రజాస్వామ్య పక్షాలతో చేరడానికి స్వతంత్రపార్టీ డి. ఎం. కె. తో తెగతెంపులు చేసుకొన్నది. ప్రజాస్వామ్యపక్షాల సమైక్యతపట్ల స్వతంత్రపార్టీ చిత్తశుద్ధికి ఇవి నిదర్శనాలు. అటువంటి స్వతంత్రపార్టీ ఇప్పుడు వెనక్కు పోతుందనుకోము. బహుశా పాఠకులు ఈ సంపాదకీయం చదివేలోగానే, ప్రజాస్వామ్య పక్షాల కూటమిలో చేరినట్లు స్వతంత్రపార్టీ ప్రకటన వెలువడవచ్చు.

స్వతంత్రపార్టీ ప్రజాస్వామ్య పక్షాల సమైక్యతను కోరింది. కనీస కార్యక్రమంతో ఈ పక్షాలు వీకంకావాలని అభిలషించింది. మొదట ప్రతిపక్షకాంగ్రెస్, జనసంఘాలుకూడా ఈ విధంగానే అభిప్రాయపడినాయి, దీనికి సంసిద్ధమయినాయి. కాని సంయుక్తసోషలిస్టుపార్టీ ఈ విషయంలో పేచీపెట్టినట్లుంది. సమైక్యతకాకుండా, సర్దుబాటుకు అది సుముఖంగా వున్నట్లుంది. అంటే కనీస కార్యక్రమ ప్రస్తావనలేకుండా, కేవలం సీట్ల సర్దుబాటు వరకే అది సిద్ధమైంది. స్వతంత్రపార్టీ ఈ పరిణామాన్ని వూహించలేదు; దీన్ని గూర్చి ముందు చర్చించలేదు. అకస్మికంగా ఈ మార్పు వచ్చేవరకు మసాసి దానిని అంగీకరించలేకపోయాడు. ప్రతిపక్షకాంగ్రెస్, జనసంఘాల ధ్రువం అవతరణను వాయిదా వేయడం వాంఛనీయం కాదనుకున్నారు. అందువల్లే స్వతంత్రపార్టీ లేకుండానే ప్రజాస్వామ్యపక్షాల సమైక్యతావతరణ జరిగిపోయింది. ఈ సంఘటనావతరణ ఈ నిరుత్సాహ వాతావరణానికికూడా అవకాశమివ్వకుండా బాగుండేది.

నిజం చెలిచెప్తే, కనీస కార్యక్రమం లేకుండా పార్టీల సమైక్యత అనేది అర్థం పరమార్థం లేని సంగతి. ఎదురుగా అధికారకాంగ్రెస్ అనేకానేక తియ్యటియ్యని వాగ్దానాలను చేయబోతున్నది; సామాన్యుడికి స్వర్గాన్ని చేతిలో పెట్టబోతున్నది. అటువంటప్పుడు, ఈ ప్రజాస్వామ్యపక్షాల కూటమికూడా తన అదర్శాలేమిటో, తన కార్యక్రమాలేమిటో ప్రజల ముందుపెట్టడం అవసరం. అనలది సంప్రదాయంకూడా. కాని ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని విశ్వాసంచేయగల బలం కలిగినపుడు, తక్షణ కర్తవ్యాల బారినుండి కాపాడగలిగిన ప్రభుత్వాన్ని, దేశంలో శాంతి భద్రతలు వ్యాప్తిపించగల ప్రభుత్వాన్ని ఈ కూటమి ఇవ్వగలదనే విశ్వాసాన్ని ప్రజల్లో కల్గించాలి. నూతనోత్సాహాన్ని, నూతనాధ్యాయాన్ని ప్రారంభించగలగాలి. వివిధ రాష్ట్రాల్లో గతంలో వీర్పడిన ప్రభుత్వాల పట్ల కూటమిలవట్ల ప్రజల అభిప్రాయాన్ని కల్గించివున్నాయి. ఈ కూటమి అటువంటిదికాదనే నమ్మకం కల్గించడం సులభంకాదు. అది ఏ విధంగా కల్గించగలుగుతారో అనేదానిమీదనే ఈ కూటమికి లభించగల ప్రజాదరణ అధారపడి వుంటుంది. ఇందిరాగాంధీ ప్రభుత్వం విపరీతమైన ఆశలు రేకెత్తించివుంది. వాటిని ఏ విధంగా ఎదుర్కోగలుగుతారా అనే దానిమీదకూడా వీరి భవిష్యత్తు అధారపడి వుంటుంది. ప్రజాస్వామ్యపక్షాల కూటమి విజ్ఞతతో, వివేకంతో, విశాలదృక్పథంతో, దూరదృష్టితో వ్యవహరించగలిగితే వీరు వీకమైన ఆశయం నెరవేరే అవకాశముంటుంది.

ఈవారం విశేషాలు

కలకత్తా దారులు

ఈవారంలో కలకత్తా హత్యల్లో 20 మంది మరీమన్నారు. వర్ధమాన క్రీడారంగమైవున్న బెంగాల్‌లో జరుగుతున్న హత్యాకాండకు అంతు, అంతం అనేది లేకుండా పోతున్నది.

1969 జనవరి నుండి మొన్న జనవరి 1 తేదిదాకా మొత్తం 159 మంది ఈ హత్యల్లో మరణించారట. అంటే నగటున నెలకు 13 మంది అన్నమాట. అ మధ్యన వారోత్సవాల 8 మంది చనిపోయిన సంఘటనపై దర్యాప్తుకు నియమించబడిన మాజీ జడ్జి ముఖర్జీగారు కత్తిపోట్లకు గురై ఆస్పత్రిలో కోలుకొంటున్నారు- నాటిదర్యాప్తు వద్దు మహాప్రభో అని బెంగాల్ ప్రభుత్వానికి ప్రాసుకున్నాడట. జాదవ్‌పూర్ వైస్ ఛాన్సలర్ హత్యకు సంబంధించి ముగ్గురు నూనూగు మీసాల నక్సలైట్ విద్యార్థుల్ని అరెస్టు చేసారట.

విలక్షణ కమిట్లు

● అగ్నిగుండంగావున్న బెంగాల్‌లో ఇందిరప్ప పార్లమెంటుఎన్నికలకువిర్వాట్లు ఎట్లా చేపిస్తుందో చూడాలి. అట్లనే పార్లమెంటు ఎలక్షన్లతోబాటు అసెంబ్లీ ఎన్నికల్నుకూడా అతజెర్చే విషయంలో ఇంకా ఆమె తుది నిర్ణయం తీసుకోలేదంటున్నారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలమాత్రం- మొదట పార్లమెంట్ ఎలక్షన్లైపోయిన తర్వాత వేరేగా ఫిబ్రవరి-మేనెల్లో జరగొచ్చునంటున్నారు. ఎలక్షన్లంటూ జరిగితే నక్సలైట్లు ఏ పాత్ర నిర్వహిస్తారో చూడవల్సివుంది.

● ముందు ఫిబ్రవరి 26 తేది నుండి మార్చి 4 తేదిలోగా పార్లమెంటు ఎలక్షన్లన్నారు; మళ్ళీ వునఃపరిశీలన తర్వాత మార్చి 1 తేదినుండి 7 తేదిదాకా నంటు

—కొరవ 12 వ పేజీలో

త్వరపడుడు ఉచితము త్వరపడుడు

ఆలసించిన ఆశాభంగము

విజె ఎంటర్‌ప్రైజెస్

VIJEY ENTERPRISES

సంక్రాంతి కానుకగా సమర్పించు

★ త్రివేణి లాకింగు పద్ధతితో భద్రత మన్నిక గలిగి
★ ఇంటికి శోభ, కంటికి ఇంపైన రంగులు
★ సరిక్రొత్త డిజైనులలో

(ఎ) సేఫ్ లాకరు
(బి) కవరు లాకరు
(సి) రెండు డ్రాయర్లు
(డి) హాంగర్ ప్రై-బారు
(ఇ) మిర్రరు
(ఎఫ్) ఐరన్ సేఫ్ మొదలుగాగల ఫిట్టింగులతో

Vijey

బ్రాండు స్టీలు బీరువాలు మావద్ద సరసమైన ధరలకు అమ్మబడును.

మా అభిమాన ఖాతాదారులకు సంక్రాంతి సందర్భమున ఉచిత కానుకగా

లెటరు ట్రే లేక వేస్ట్ పేపర బాస్కెట్

ప్రతి ఒక్క బీరువా కొన్నపుడు యివ్వబడును.

ప్రతివొక్కరి అందుబాటులో వుండుటకుగా సులభ వాయిదాల పద్ధతిపయి 1971 జనవరినుండి ప్రవేశపెట్టుచున్నామని తెలుపుటకు మేమెంతయో సంతసించుచున్నాము అవశ్యమీద ఎట్టి డిజైనులోనైనను సకాలములో చేసి యివ్వగలము.

విజె ఎంటర్‌ప్రైజెస్

(క్రైమ్‌బ్రాంచి పోలీసు స్టేషన్ ప్రక్కన)

ట్రంక్ రోడ్డు Tel: 1058 నెల్లూరు.

ఎలక్షన్ పొత్తులు- పార్టీల ఎత్తులు

1971 లోనే ఎన్నికలు స్థిరమైనవి. ఎలెక్షన్ ఫీవర్ అంటారే, అది అరంభమైనది. ప్రధానమంత్రి వల్కింది: 'ఇంకా పద్నాలుగునూపాలం పాలించగలం అనా, ముందుగానే ప్రజాబద్ధులవచ్చి వారిముందు మా కార్యక్రమాన్నివుంచి, దానికి వారి ఆమోదముద్రను వేయించుకోవలెననే సంకల్పంతో అధికారాన్ని వదలిపెట్టినాము' అదా సంగతి!-నిజం చేర మెరగదా?-ఇక వదవిలో వుండడం కష్టతరమని తెలుసు కొని పాలకులు దిగివచ్చినారు-ఈ మాత్రం తెలియదా మాకు?-అని పార్లమెంట్‌లో ప్రతిపక్షనాయకుడు ప్రధాని గాంభీర్యాన్ని అపహాస్యం చేశాడు.

సంయుక్త సోషలిస్టపార్టీ తానే నిజమైన సోషలిస్టపార్టీ అని, ప్రధాని పార్టీ సోషలిజం బూటకమని, తక్షణం ప్రధాని పదవిని ఎన్నికలలో ఓడించడమే కర్తవ్యమని ప్రకటించింది. ఇంతకూ దాని అశయాలలోని అంతరార్థమేమిటి?

ఒకటి: ఆదాయం మిగలని వ్యవసాయపు కమతాలపై సర్కార్ పన్ను తొలగించడం. రెండు: భూస్వామ్య గరిష్ఠపరిమితిని తగ్గించడం. మూడు: భూమిహీనులకు సేవ్యయోగమైన సర్కార్ భూములను పంచడం. నాలుగు: విద్యాబోధన ప్రాంతీయ మాతృభాషలో సాగించడం. అయిదు: పొత్తులతో విర్పడిన ప్రభుత్వాలు మూడునెలలలోగా విశ్వవిద్యాలయాలలో విద్యార్థిసంఘాలను తప్పక స్థాపనజేయడానికి తోడ్పడవలెను; వాటి అవరణలలో నుండి రక్షక దళాలను పంపివేయవలెను. అరు: యుద్ధం వద్దనే ఒప్పందానికై మళ్ళీ పాక్‌సీమను పిల్వండి. అంతేగాక, ఉమ్మడి రక్షణకై ఒకప్పుడు పాటిస్తాం జేసిన ప్రతిపాదనను గుర్తుకుతెచ్చి, అందుకు సిద్ధమేనని చెప్పండి భారత-పాక్ సీమలలోని సోషలిస్టపార్టీలు తెదుపాంతాల

వారం వారం

ప్రజలు విరజుండానికి ఔందినవారని, ఒక నాటికి పీకమై పోవలెనని ప్రబోధించవలెను.

పై అంశాలన్నీ ఇండికేట్‌కైనా, సిండికేట్‌కైనా సమ్మతమే. ఐనా, ఆ పార్టీలను రెంటినిసంయుక్తసోషలిస్టపార్టీఖండించింది. ఆ పిమ్మట తాను ఏ ఆధారంపై సిండికేట్ పొత్తులబృందంలో చేరిందో, ఆ విధంగానే ఇండికేట్ పొత్తులబృందంతో చేరిన కమ్యూనిస్టుపార్టీని తీవ్రంగా ఆక్షేపించింది.

ఇండికేట్‌తో పీ పార్టీకూడా చిరకాలం పొత్తుల్లో వుండజాలదని సం సో. పార్టీ పల్కింది; కమ్యూనిస్టుపార్టీకి అప్పుడే తల మొత్తిందని నుడివింది; ఆ పార్టీలో కొందరు నాయకులు ఇండికేట్‌తో పొత్తుపై తిరుగుబాటు చేస్తున్నారని తెలిసొట్టు చెప్పింది.

తాను తా ఆక్రమణ ఉద్యమం సాగింది నపుడు సిండికేట్ పార్టీ జననాయక-స్వతంత్ర పక్షాలతో కలిసి దానిని ఖండించినందుకు సంసో పార్టీ ఆక్షేపణను తెల్పింది సోషలిస్టులైనవారు ప్రభుత్వాలను స్థిరపరిచడం, పడగొట్టడం అనే కార్యక్రమంలో నిమగ్నులంకాక, సమస్యలపై ప్రజలను సమీకరించవలెనని సం. సో పార్టీ హెచ్చరించింది ఇపు ఆత్మవిమర్శగా ఆ పార్టీ సభ్యులు భావిస్తారా?

దేశంలోని రెండుకూటాలను సం. సో. పార్టీ సరిగానే గమనించింది కాని రెండూ బూటకాలేనని ప్రకటించింది. దాని దృష్టిలో ఇండికేట్‌మార్గం హుళక్కి సోషలిజం. సిండికేట్‌బృందం అంతే. ముఖ్యమైన సమస్యలను మరచి, వుత్త నినాదాలను చేసే ఈ పొత్తులబృందాలు వ్యగతిపూర్వకమైన వ్యవస్థాస్వాదిక ప్రభుత్వాలను వీర్ప రచలేవు. సామాన్యప్రజలకు సంబంధించిన ఆర్థిక రాజకీయలక్ష్యాలు లేనివారు దేశాన్ని కమ్యూనిజంనుంచీ, నియంతృత్వంనుంచీ కాపాడుతామని అంటే అర్థం వుండదు-నిజమైన మార్పులేకుండా మతసంకుచిత వాదులనీ, అభివృద్ధి నిరోధకులనీ, స్థగిత వాదులనీ ఇతరులను నిందించడం ఇప్పటి వ్యవస్థను కొనసాగించడానికి సాయంచేసి

—కొరవ 10వ పేజీలో

రష్యా, స్పెయిన్‌లు తల వొగ్గాయి!

ఈ ప్రపంచాన రెండు బద్ధ విరుద్ధమైన పోరాటాలున్నవి. ఆ రెంటి మధ్య ఊగిసలాడుతూ మిగిలిన పోరాటాలున్నవి. ఆ రెంటికీ చిహ్నములు స్పెయిన్, సోవియట్ యూనియన్.

స్పెయిన్ నియంత ఫ్రాంకో. సోవియట్ యూనియన్ సర్వాధికారి కోసిగిన్. సాధారణంగా వీరికి తిక్కి ఎదురులేదు. తమ దేశాలలో పిరు ఎవర్ని వీం చేసినా ప్రపంచం దానిని అడ్డుకోలేదు, సాధారణంగా. కాని లోకం నేడొక అసాధారణస్థితిలోకి వచ్చి పడి, ఆ ఇద్దరు రమారమి వికాలంలో



ప్రపంచ ప్రజాభిప్రాయానికి తలవొగ్గినారు.

కార్మిక-కర్షక శ్రేయంకోసం కొందరు కంకణబద్ధులు సర్వాధికారం తమ పార్టీ సమ్మతితో చలాయించేరాజ్యం సో-యూనియన్ (రష్యా). అటువంటి శ్రేయోభిలాషుల వలన మహోపద్రవం సంభవిస్తుందిగనక వారిని అణచి, వారి పోరాటములగల ఎటువంటి దూరపు శక్తులనైనాసరే తలయెత్తనియక చేసే వద్ధతిని అవలంబించేది స్పెయిన్.

స్పెయిన్ ప్రజాస్వామిక రాజ్యాన్ని రక్షించడంకోసం లోకంలోని అభ్యుదయ శక్తులన్నీ (మన రాష్ట్రపతితోసహా-అనాడీయన దేశంలోని కార్మిక నాయకుడుగా, భారత ప్రజాస్వామిక ఉద్యమంలో ముఖ్యుడుగా వుండెను) పోరాడి, ఓడిపోయినవి. అదిలనాయకు ఆ సీమలో ఏమి జరుగుతూవుండెనో లోకమెరుగదు. ఇటీవల రాష్ట్ర స్వయం నిర్ణయాధికారం కోసమని బాస్క్ అనే ప్రాంతీయులు ఫ్రాంకో రాజ్యంపై తిరుగుబాటు చేసేసరికి, లోకంలోని ప్రజాతంత్ర శక్తులన్నీ ఆ తిరుగుబాటుదార్లకు సానుభూతిని ప్రకటించినవి. తిరుగుబాటు నాయకులకు వేసిన మరణదండనను ఖండించినవి. ఈ ఖండన మండనలను స్పెయిన్ నియంత లెక్కచేస్తాడని ఎవ్వరనుకోలేదు. కాని, చివరకు ఆ శిక్షలను అమలుజరపవద్దని ఉత్తర్వులు జారీ అయినవి.

రష్యా ఎటువంటి రాజ్యమో, అంతరంగికంగా ఎదురుతిరిగితే ఎంత క్రూరంగా శిక్షిస్తారో వేరుగా చెప్పనక్కరలేదు. అక్కడ ఇటీవల కొందరు ఎదురుతిరిగి, విమానాలను మరలించి, పట్టుబడినారు. వారు యూదులు. ఇంకేముంది? రష్యాకు విరోధులైన ప్రపంచ యూదీయనాయకులు కుట్రపన్ని ఈపని చేయించారని సోవియట్ అభిమానులన్నారు. దుర్భరమైన పరిస్థితులను కొన్నింటిని సహించలేక తిరుగుబాటుచేసిన చక్కని సోవియట్ పౌరులనే, వారు యూదులుగనక వారిపై అపవాదులు వేస్తున్నారని రష్యా విరోధులన్నారు. దాల తర్జభర్జన జరిగిన తర్వాత ఆ నేరస్తుల మరణదండన రద్దు చేయబడినది.

ఆ దేశంలో రచయిత లనేకమంది, కార్యంతోసహా, స్వేచ్ఛగా వ్రాసినందుకు క్రూరంగా శిక్షింపబడుతున్నారని తెలుస్తున్నది. వారికికూడా కారాగారంలోనైనా, ప్రవాసంలోనైనా సహింపదగిన పరిస్థితులు కల్పిస్తే ప్రపంచం ఆనందిస్తుంది. ఇటీవల ఒక రచయిత ను విచారించి, అతడు 'దారికి' రాకపోతే, అతణ్ణి శిక్షించారు. కోర్టుకు సుప్రసిద్ధ సైంటిస్ట్ సాఖారోవ్ న్యాయాధిపతి నైనాడు. తన అసమ్మతిని సూత్రప్రాయంగా తెల్పడానికి అయన వచ్చాడు. (ఈయన ఉద్యమాన్నిగూర్చి చదువరులెరుగుదురు).

దేశంలో అభిప్రాయ ప్రకటనకు స్వేచ్ఛను కోరడానికి కొత్తగా విర్పడిన

—కొరవ 8వ పేజీలో



"కాలేజీకి కృషిచేసినా సహాయపడతాను"

వాణిశ్రీ వాగ్దానం: వాణిశ్రీ పద్మశ్రీ కావాలని ఆర్. ఎల్. రెడ్డి ఆశీర్వాదం

సినినటి వాణిశ్రీ 'న్యూఇయర్‌గిఫ్ట్'గా నెల్లూరుజిల్లా సౌత్ మోపూరు జి. ప. హైస్కూలుకు భవన నిర్మాణానికి విరాళం ప్రకటించింది. దాంతో స్కూలు కమిటీవారు సౌత్ మోపూరు స్కూలుకు వాణిశ్రీ హైస్కూలు-అని నామకరణంచేసి తమ కృతజ్ఞతను తెల్లడించుకున్నారు. ఈ స్కూలు భవనానికి శంకుస్థాపనోత్సవం మొన్న 31 తేది సాయంత్రం జరిగింది. అరోజు సభా కార్యక్రమానికి వాణిశ్రీ స్వయంగావచ్చి పాల్గొన్నది. మంత్రి పెరుమాట్లుగారు తిరిక చేసుకునొచ్చి శంకుస్థాపన చేసారు.

మంత్రులు ఎక్కడా దేనికీ సొంతడబ్బు దమ్మిడీ దానం ఇచ్చినట్లు దాఖలాలేదుకానీ, ప్రభుత్వం ఖర్చుమీదమాత్రం వచ్చి శంకుస్థాపనలుచేసి పోగలరు, సభావేదికలమీద నుండి ధారాళమైన వూకదంపుడు వుపన్యాసాలిచ్చి 'వాగ్దానాలు' చేసి పోగలరు. మంత్రి పెరుమాట్లుగారు అంతా వూకదంపుడు వుపన్యాసంచేసి ఆఖర్లో-సౌత్ మోపూరుకు హైస్కూలు భవనమైతే వచ్చిందవ్వమాపే ఇక హాస్టల్ విషయంలో ఎంతవరకు నేను మీకు సాయపడగలనో అంతవరకూ ప్రయత్నిస్తాను-అని వాగ్దానం చేసిపోయారు.

శంకుస్థాపనానంతరం ఎమ్మెల్యే శ్రీ స్వర్ణ వేమయ్య అధ్యక్షతన జరిగిన సభలో వాణిశ్రీగారి నుండి మంత్రి శ్రీ అనం సంజీవరెడ్డిగారు 10 వేల రూపాయలు చెక్కును లాంఛనంగా అందుకున్నారు. వాణిశ్రీ మొత్తం లొంబైవేలయ్యే ఈవిద్దింగుకు సగం మొత్తం ఇస్తానని విరాళం ప్రకటించిందట. మిగతా మొత్తాన్ని క్రమంగా ఇస్తుందనుకుంటాము. వాణిశ్రీ మాట్లాడుతూ-ఈ రోజు ఈ గ్రామ చరిత్రలోనూ, నా జీవిత చరిత్రలోనూ చాలా మంచిరోజు. నేను

—కొరవ 8వ పేజీలో

అభ్యుదయ ఆంధ్ర కర్షకాళికి

మా సంక్రాంతి శుభాకాంక్షలు

మీ ఎరువుల అవసరాలను, తెగుళ్ల మందుల సరఫరాలను తీర్చుటకు సర్వదా సంసిద్ధమని మనవిచేయుచున్నాము.

ఆంధ్ర బోకమిల్ ఫెర్టిలైజర్ కంపెనీ

ఫ్యాక్టరీ: కొడవలూరు 24-ఫోన్-67 ఆఫీసు: నెల్లూరు-2.

సీ ఐ లెండ్ కాట్ట-

సాగు వివరాలు: [శమాదాయాలు

[ప్రత్తి సేద్యంలో అనుభవజ్ఞుడైన ఆదోని జిల్లా వ్యవసాయ కాఖాధికారి శ్రీ బాలసు బ్రహ్మణ్యం అగ్గ్లంలో వ్రాసిన వ్యాసానికి, తెలుగు కుదింపు రూపం ఇది. —సం.]

'సీ ఐలెండ్ కాటన్'కు ఇసుక రేగడి కలసిన భూమికాని, లేక రేగడిభూమికాని అనుకూలం. పదును నిలిచే నేలగావుండాలి. నీళ్ళు నిలవడం, ఎక్కువతేమ దీనికి పనికి రావు. పి. హెచ్. 6.5 మొదలు 8.5 వరకు వుండే భూములు అనుకూలం. పి. హెచ్. ఇంతా ఎక్కువగావున్న నిలాంబూర్ (కేరళ), తుంగభద్ర ప్రాజెక్టు భూములలో కూడా సీ ఐలెండ్ కాటన్ విజయవంత మైంది. మంచి ఫలితానికి మన మామూలు ఎరువు తోలవలసి వుంటుంది. తేలికనేల లైతే రసాయనిక ఎరువులను తగుపాళ్లలో వేయవలసి వుంటుంది. దీనికి వెచ్చని వాతావరణం అవసరం. కనీస ఉష్ణోగ్రత 60° ఫారన్‌హీటు వుండాలి; ప్రైరున్నకాలంలో 20 వద్దున్న వర్షముండాలి; పత్తికాయలు ముదిరేటప్పుడు మంచిఎండ వుండాలి. రూదిని నుంచి ఎండ వుండేటప్పుడులిస్తే నాణ్యత వస్తుంది.

అదను

సీ ఐలెండ్‌కాటన్‌కు ఖరై అఖరునుండి సెప్టంబరు ఆఖరులోపల పూత ఎక్కువని సింధు, పంజాబు అనుభవాలు తెల్సాయి. అంటే బాగా పూర్వార్ధంలో విత్తనం వేయవలసి వుంటుందన్నమాట. మైసూరు, కేరళలో వర్షాధారంగా ఇంకొంచెం ముందుగా విత్తుకోవచ్చు.

శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం
జిల్లా వ్యవసాయశాఖాధికారి, ఆదోని

విత్తనము

విత్తనాన్ని వేయడానికి ఒకరోజుముందు అగ్రసోన్ జి.ఎన్.తో శుద్ధిచేయాలి.లో విత్తనికి మూడుగ్రాముల మందు సరిపోతుంది. ఎకరాకు 5 కిలోల విత్తనం పడుతుంది. 9 అంగుళాల మొదలు 12 అంగుళాల ఎడంలో బోదెకు ప్రక్కగా విత్తనం గుద్దాలి. సాధారణంగా కిలోకు 7500 విత్తనాలుంటాయి. సీటి పారుదల క్రింద సాగుకు ఎకరాకు 30 వేల మొక్కలు వుండాలి. మొక్కల సాంద్రతను బట్టే కాయలు పక్వానికిరావడము, దిగుబడి అధారపడి వుంటాయి. ఐదవరోజుకు విత్తనం మొలకెత్తడంప్రారంభమవుతుంది; పదిరోజులకు మొలవడం పూర్తిఅవుతుంది. మూడువారాల తర్వాత యేవుగావున్న మొక్కలను రెండువుంది, ఎక్కువగావున్న వాటిని పెరికివేయాలి.

—కొరవ 8 వ పేజీలో



మెట్టలో జొన్నపంట

లాభదాయకమైన మెట్ట సేద్యం

ఇటీవలికాలంలో మన దేశంలో వ్యవసాయ రంగంలో విప్లవం వచ్చిందని అంటున్నారు. ఈ విప్లవమంతాకూడా సేద్య వసతిగల పల్లపు భూముల్లోనే సాధింపబడింది. ఇట్టి పల్లపుభూములు మనదేశపు మొత్తము సాగు భూమిలో 20 శాతం మాత్రమే!

మరయితే ఈ 80 శాతం మెట్టభూముల సంగతేమిటి? ఇవి ఎప్పటివలెనే కొద్ది దిగుబడులనిస్తూ వుండవలసిందేనా? లేక వీటి నుండికూడా అధిక దిగుబడులను పొందడానికి వీలుంటుందా?

ఈ ప్రశ్నలకు, ఇటీవల ఢిల్లీలో జరిగిన ఒకగోష్ఠిలో కృషిశాస్త్రవేత్తలు సమాధానాలిచ్చారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ డైరెక్టరు డా॥ ఎం. ఎస్. స్వామినాథన్‌గారు ఇటీవల కనుగొన్న, మెట్ట సేద్యానికి లాభం చేకూర్చే విధానాలను వివరించారు.

మెట్టసేద్యానికి లాభదాయకమయిన మొట్టమొదటిపరిణామం– ఫలానాబుతువులోనే పైరుచేయాలి అనికాకుండా ఏదాదిలో ఎపుడయినా పెంచదగిన పైరురకాలను రూపొందించడం. ఐన్యశాస్త్రజ్ఞుల కృషి ఫలితంగా సృష్టించిన ఈ క్రొత్తరకాలు మెట్టసాగులోకి ఇంచక్కా ఇమిడిపోతాయి. ఇటువంటివాటిలో– "సి. ఎన్. హెచ్-1", "సి. ఎన్. హెచ్-3" అన్న రకాలను, "అరుణ" అనే అముదంరకాన్ని, "పూసా అగతీ" కందిరకాన్ని, పూసా "వైశాఖి" పెసరరకాన్ని, "సువల"అవాలురకాన్ని, "రత్న"బార్లీరకాన్ని, "కల్యాణ్ సోనా" గోధుమరకాన్ని, "పూసా 2-21" వరి రకాన్ని, "పి. ఆర్. ఎస్ 72", "పి. ఆర్. ఎస్." ప్రత్తిరకాలనూ పేర్కొనవచ్చును.

మెట్టసేద్యంలో ప్రతి నిబంధనూ జాగ్రత్తగా, పొదుపుగా వాడవలసి వుంటుంది. పొలాన్ని, దానిలోని తేమ వృథాకానీకుండా, దున్నడానికి అవసరమయిన సాధనాలను భారత వ్యవసాయ పరిశోధనా సంస్థవారు రూపొందించారు. శాస్త్రజ్ఞులు ఇంకొకవిషయంకూడా కనుగొన్నారు. ఖరీఫ్‌లోగనుక పైరును గట్టి మీద పెంచితే, అప్పుడు బాళ్ళలోకి ఇంకినసీరు, రబీలో పెంచేపైరుకు దోహదం ఇస్తుంది. వెట్టప్రాంతాలలో వర్షపు నీటిని నిల్వచేయగల "బాంక్" లను తక్కువ ఖర్చుతో నిర్మించవచ్చును. ఇట్టా నిల్వ చేసిన నీటిని వర్షం తర్వాత రెండుమూడు సార్లు పొలాన్ని తడపడానికి వాడవచ్చును.

మెట్ట పైరు భూమిలోవుండి సులువుగా తీసుకునేందుకు వీలుగా రసాయనిక ఎరువులను లోతుగావేయగల సాధనాలను భారత వ్యవసాయ పరిశోధనాసంస్థవారు రూపొందించారు. ధాన్యం నిల్వచేయడానికి వీలుగా రసాయనిక ఎరువులను తేమలేకుండా పొడిగా వుంచగల "పూసాగాదె" ను కూడా వీరు రూపొందించారు.

యస్. సి. యు.

మెట్టప్రాంతాలలో పైరుమీద దాడిచేసే పురుగులను తెగుళ్ళను అరికట్టే విధానాలను కనుగొన్నారు. ధాన్యం నిల్వచేయడానికి వీలుగా రసాయనిక ఎరువులను తేమలేకుండా పొడిగా వుంచగల "పూసాగాదె" ను కూడా వీరు రూపొందించ



హైదరాబాదు సభావేదికమీద, ఎడమనుండి వరుసగా—మంత్రులు తోట రామస్వామి, సాగి సూర్యనారాయణరాజు, విజయభాస్కరరెడ్డి, జె. వి. నరసింగరావు, బ్రహ్మానందరెడ్డి, సిద్దారెడ్డి, ఆనం సంజీవరెడ్డి, తిమ్మారెడ్డి, మాజీమంత్రి కె. వి. నారాయణరెడ్డి, చెంచురామానాయుడు. వారిముందు నల్లటి కోటుతోవున్నవారు మేగో రె.

రైలుస్పీడు ఎంతతక్కువంటే ఢిల్లీ కలకు చేరడానికి మర్నాడు మధ్యాహ్నం 12½ అయింది. సాయంత్రం 6½కు హైద్రాబాదుకుచేరింది. ... కాస్త బలువైన ఇంజను తగిలించినట్లున్నారు.

ఎట్లయితేనేం కిసాన్లు రాత్రి 7 గంటల మీదట జూబ్లీహాలు చేరుకున్నారు. వరుసగా నిలబడి జైజైనినాదాలతో స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి జిందాబాద్, నెల్లూరుజిల్లాకు సోమశిల కావాలి– అనేవి మచ్చుకు కొన్ని నినాదాలు. జూబ్లీ హా లు వరండాలోనే కిసాన్ రాయబార వర్గంవారికి టీపార్టీ జరిగింది.

అవనాయిన ముఖ్యమంత్రి వగైరా తొమ్మిదిమంది మంత్రిపుంగవులతోపాటు మాజీమంత్రి కె. వి. నారాయణరెడ్డిగారు కూడా వేదికనలంకరించారు. జి.వ. చేర్మెన్, గునపాటి రామచంద్రారెడ్డి గారలు పూలమాలలు వేసారు. కె. వి. నారాయణరెడ్డికి మంత్రి కాదనికాబోలు పూలమాల వేయలేదు పాపం., ఈ రోజుల్లో మంత్రులమధ్య మంత్రేతరుడికి గుర్తింపే వుండదుమరి.



సోమశిల నివేదికను చేతపట్టుకొని వున్న ప్రధాని ఇందిరాగాంధీ

సోమశిల స్పెషల్ దేశాటనడైరీ

హైదరాబాదు మజిలీ విశేషాలు, వుపన్యాసాలు

గతనెల 22 తేది సాయంత్రం 4-35 గంటలకు నెల్లూరు ప్లాట్‌ఫారం వదిలిన సోమశిల కిసాన్ స్పెషల్ కిటకిటమంటూ రాత్రి 9 గంటలకుగానీ ఉలవపాడుకు చేరుకోలేక పోయింది. పట్టుమని 50 మైళ్ళున్న ఉలవపాడు చేరుకునేదానికి 4½ గంటలు పట్టిందంటే ఎక్కడా ఆగకుండా స్పెషల్‌గా వెళ్ళే ఈ స్పెషల్ రైలు ఇంజన్ ఎంత డొక్కుదో మీరే వూహించుకోవచ్చు. భోజనం వుంది ఇక్కడ స్టాప్–అన్నారు. ఉలవపాడు ప్లాట్‌ఫారమే సోమశిల కిసానులకు డైనింగ్ టేబులైంది. ఇక్కడ భోజనం కొంతమందికి పెట్టడం, అందని రైతులు కొందరు భోజనపు గంపల్ని పెరుక్కోవడం-నానా గలభా జరిగి రభసైపోయింది. మిగిలినవారికి భోజనం ఒంగోలులో అన్నారు. రాత్రి 12 గంటలమీదట కానీ ఒంగోలు చేరుకోలేదు. ఇక్కడా అందరికీ భోజనం అందలేదు. మొత్తానికి హైద్రాబాదు వరకూ ప్లేట్లు ఎత్తుకుని పరుగెత్తిన వారికిమాత్రం భోజనం అందింది. పెట్టెల నుండి దిగకుండా దౌర్జన్యం చేయనోళ్లని సంస్కారవంతులకు కడకు నమయతే శరణ్యం అయింది.

మొత్తంమీద సీట్లయేర్పాట్లు మొదలు భోజన-కాఫీ సప్లయిలవరకు అంతాగందరగోళంగా అబందరగా జరిగింది. నిర్వాహకదగుల్బాజీ భోగీల్లో ఢిల్లీ ఎట్లాచేరడం ఎట్లా మహాప్రభో అని గుండెబేజారైనవారుకూడా లేకపోలేదు. కానీ ఎట్లయితేనేం సోమశిల 'కల–వ ల'లో ఈ బాధోపశమనమైపోయిందనుకోండి.



ప్రధానికి పరిచయంచేయగా నమ్రంగా పెద్ద నమస్కారం చేస్తున్న గునుపాటి రామచంద్రారెడ్డి. కె. వి. రఘునాథరెడ్డి, ఆనం సంజీవరెడ్డి, మేగోరె, అంజనప్ప (చేతిలో కాగితాలుపట్టుకొని, రెండుకండ్లూ మూసుకొనవున్న వ్యక్తి) గారలుకూడా వున్నారు.

మహాశయులు తమ అసహాయతను బహిరంగంగానే వొప్పేసుకుని చెంపలేసుకోవల్సి వచ్చింది. జనం అనుకున్నదానికన్నా ఎక్కువమంది ఎగబడిరావడం; బుచ్చి కోవూరు వగైరా సమితులనుండి వ్యాన్లు గీన్లు వగైరా పేర్లతో ఫ్రీ ప్యాసింజర్లు యెక్కువ రావడం రైలు రద్దీగా రావన్దాడిగా వుండడం మొదటి వైశేషమైన విశేషం.

నెల్లూరు రైల్వేస్టేషనులో శ్రీ మేగోరెను బహుధా ప్రశంసించిన మన సింహపురి కిసాన్లు వులవపాడునుండి నిందావచనాలు వల్లించడం ప్రారంభించారు, కొందరు బాహాటంగానే దూషించారు. ఈ యాత్రా నిర్వాహకులు- బుచ్చి, కోవూరు, గూడూరు సమితి ఇలాగావార్ని ప్రత్యేకంగాచూస్తూ మిగతావార్ని అలక్ష్యం చేస్తున్నారనే అపోహ అనేకుల్లో కల్గిందిమరి. ఎవరో గూడూరువాళ్లట, మేగోరెను బయటకు లాగమన్నారట; స్వారీనంలో వుంది కాదనుకోండి!

ఇక మిగిలిన ఏర్పాట్లుకూడా అంతంతమాత్రంగానే వున్నాయని చాలామంది బాధపడ్తూ గొణుక్కుంటుండినారు. రెండు కంపార్టుమెంట్లకు కిటికీచెక్కలే లేవు. ఈ

జి. వ. చేర్మెన్ వుపన్యసిస్తూ–1968 లో సోమశిల కాన్ఫరెన్సు పెట్టుకుని సి. ఎం. కు మనవిచేసుకున్నాం. బెటర్‌మెంట్ లెవీ యిచ్చేదానికి సిద్ధపడ్డాము. ముఖ్యమంత్రిగారు కేంద్రంలో కీలకమైనపాత్ర నిర్వహిస్తున్నారు కాబట్టి సోమశిలపని సులభమవుతుంది–అని చెప్పారు. తర్వాత జిల్లాలోని కాటక పరిస్థితుల్నికూడా సమీక్షించారు.

ముఖ్యమంత్రిగారు ప్రాజెక్టుల మంత్రి శీలం సిద్దారెడ్డిగార్ని లేవమన్నారు. ఆయన మాట్లాడుతూ-ఆశతో, పట్టుదలతో చలికాలంలో యింతమంది రైతులు వచ్చినందుకు అభినందించారు. మీ పట్టుదల చూస్తే సోమశిల వచ్చేటట్లే వున్నదన్నారు. దాన్ని ప్రారంభించే అవకాశం ముఖ్యమంత్రిగారికీ, పొందేభాగ్యం మీకూ వున్నదన్నారు. ఆంధ్రదేశంలో కొరవవున్న (అసంపూర్తిగా వున్న) ప్రాజక్టులు పూర్తయ్యేదానికి 130 కోట్లు కావల్సివుందని లెక్కవక్కలు చెప్పారు. "సోమశిల చాలా పెద్దప్రాజక్టు. అంచనాల ప్రకారం 36 కోట్లు అవుతుంది. మొదటిదశ 30 కోట్లు అవుతుంది. సోమశిల భూములకు నష్టపరిహారం క్రిందనే దాదాపు 10 కోట్లు అవుతుంది. ప్రత్యేక డివిజనువేసి ఇన్వెస్టిగేషన్ చేయిస్తున్నాము. కట్టాలంటే డీటెయిల్డ్ ఎస్టిమేషన్ కావాలిగదా. ఎస్టిమేషన్ ఫైనల్ కాలేదు. బెటర్‌మెంట్ లెవీ నోటిఫికేషన్ జరగాలి. మొదటి ఇన్‌స్టాల్‌మెంటుక్రింద 2/5 వంతు వసూలుచేసిన తర్వాత పని ప్రారంభించాల్సివుంటుంది. ఆ విధంగా చేయందేలీగల్ చిక్కులొస్తాయి. ఇది వరలో నాక్రపాలక్టు పనిచేసి మేము ఇరుక్కున్నాం. నాలుగోప్రణాళికలో మీ సోమశిల చేర్చాము. కేంద్రం ఎంత ఇచ్చినా సరే సోమశిల శంకుస్థాపన జరిపిస్తాము." అన్నారు ధారాళంగా.

తర్వాత ముఖ్యమంత్రిగారు వుపన్యాసం లంకించుకున్నారు: "చాలా సంతోషం. పట్టుదలతో, ఆవేశంతో, సోమశిల సాధించాలనే ఏకైక దృష్టితో వచ్చారు. మీయాత్ర క్షేత్రయాత్ర కావాలని కోరుతున్నాను. 1968 లో నెల్లూరు సమావేశానికి వచ్చినపుడు నిష్కర్షగా చర్చించుకున్నాం. అప్పుడు షుమారు 20 కోట్లు అవుతుందనుకొన్నది ఇప్పుడు 40 కోట్లు అవుతుంది.

—కొరవ 11 వ పేజీలో

వీళ్లు సోమశిల అడిగారు– ఆమె సోషలిజం ఇచ్చింది!

ప్రధానిని కలసుకున్న రాయబార వర్గంవారు సోమశిలకావాలని అడిగితే; ఇందిరమ్మ సోషలిజాన్ని గూర్చి చెప్పిందట. అంటే రెండునిమిషాలు సోమశిల సంగతి ప్రస్తావించి, తర్వాత అరగంటసేపు సోషలిజాన్నిగూర్చి ఏకరువు పెట్టిందట. ఆంధ్రప్రదేశ్,ముఖ్యంగా నెల్లూరు జిల్లా తనకు అండగా వుండాలని కోరిందట. ప్రధాని ఇందిరా గాంధీని తృప్తిగా దర్శించుకోగలిగామనే సంతృప్తి తప్ప, సోమశిల విషయంలో రాయబార వర్గీయులకు ఆశాభంగమే కల్గినట్లుంది.



ఢిల్లీలో ప్రధానితోటి సోమశిల రాయబార రైతాంగం—వెనుక నిల్చున్నవరుసలో మేగోరె, కేంద్రమంత్రి కె. వి. రఘునాథరెడ్డి, ప్రధాని ఇందిరాగాంధీ, గునుపాటి రామచంద్రారెడ్డి, ఇద్దరిమధ్యలో రేబాల దమయంతిదేవి.



ఆంధ్రుల అభిమాన పండుగ

సంక్రాంతికి

మేము అన్ని కొత్తరకములు తెచ్చియున్నాము.

అందరికి అందుబాటులోగల నరనమైన ధరలకు లభించును.

స్వాగత్

(రిటైల్ క్లాత్ షో రూం)

స్టోహౌసుపేట - నెల్లూరు.

వాసవి ఫైనాన్స్ కార్పొరేషన్

(రిజిష్టర్డు నెం. 1800)

స్టోహవుసుపేట : : నెల్లూరు.2.

అత్యధిక లాభసాటి పొదుపు పథకము

3-1-1971 తేదినాడు జరిగిన మొదటి డ్రా ఫలితాలు

నెల్లూరు స్టోహవుస్‌పేట శ్రీ పాండురంగ అన్నదాన సమాజ కళ్యాణమండిరములో 3-1-71 తేదిన శ్రీ అనం వెంకటరెడ్డి. ఛేర్మెన్, నెల్లూరు మునిసిపాలిటి గారి అధ్యక్షతన, ఈ క్రింది నుదహరించిన న్యాయనిర్ణేతలు, మరియు హాజరైన సభ్యుల సమక్షమున జరుపబడినది.

శ్రీయుతులు అన్నదాత మాధవరావు M L A, వై. సి. రంగారెడ్డి M L C, డాక్టరు యం.వి గోపాలం L M P (retired surgeon) దుగ్గిశెట్టి వెంకటరమణయ్య B A; F C A చార్టర్డ్ అకౌంటెంటు.

1వ బహుమతి రు.25000 నెం. 325 శ్రీ కొత్తూరు వెంకటచలంచెట్టి,కందుకూరు
2వ ,, రు. 5000 నెం. 962 శ్రీ దేగపూడి కోదండరామరెడ్డి,జగదేవిపేట
3వ ,, రు. 2500 నెం. 502 శ్రీమతి వసుపులేటి దేవమ్మ (భర్త కొండయ్య-రైలర్) నెల్లూరు-2.
4వ ,, రు. 1250 నెం. 1137 శ్రీ చుండూరు రవీంద్రనాద్‌గుప్త-నెల్లూరు
5వ ,, రు. 1000 నెం. 647 శ్రీయుతులు చక్కా సుబ్రహ్మణ్యం, దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, స్టోహవుస్‌పేట. నెల్లూరు.

10 నగదు బహుమతులు ఒక్కొక్కటి రు. 300

1. నెం. 689 చలువాది కన్నయ్య, తండ్రి పోలిశెట్టి నెల్లూరు-2
2. నెం. 299 శ్రీమతి మెంటా వెంకటసుబ్బమ్మ, w/o వెంకటరమణయ్యశెట్టి
3. నెం. 465 బి. యం. బాలకృష్ణ అంబూర్, N.A. Dt. [కావలి
4. నెం. 56 అయినాల వెంకటరంగం, నవాబుపేట, నెల్లూరు-2.
5. నెం. 836 శ్రీమతి కొంజేటి అనసూయమ్మ, భర్త వెంకటరత్నం, నెల్లూరు
6. నెం. 47 శ్రీ బి. నరసింహమూర్తి, తండ్రి నిరంజనయ్యశెట్టి,కాళహస్తి.
7. నెం. 50 శ్రీ సోమిశెట్టి సుబ్రహ్మణ్యం, సుధాకర మెడికల్స్, నెల్లూరు.
8. నెం. 77 శ్రీమతి బి.ఎన్. జయకుమారి w/o సంతానంశెట్టి, కటుకుమల్లి
9. నెం. 172 శ్రీ బి. తాండవరాయుడు మొదలియార్, మెట్టుపాళెం,కాంచీపురం
10. నెం. 535 శ్రీ పాదర్తి ముక్కాలుశెట్టి తండ్రి రామయ్య నెల్లూరు-2.

10 కన్సొలేషన్ బహుమతులు H M T వాచీలు

1. నెం. 324 శ్రీ పిసా వెంచయ్య, కందుకూరు
2. నెం. 326 శ్రీ వేముల వెంకటసుబ్బయ్య, కందుకూరు.
3. నెం. 961 శ్రీ పామూరు జయాకరరెడ్డి, జగదేవిపేట
4. నెం. 963 శ్రీ రనిశెట్టి రమేష్‌బాబు, జగదేవిపేట.
5. నెం. 501 శ్రీ ఓ. పద్మనాభశెట్టి, తండ్రి గురవయ్యశెట్టి అంబూర్,NADt.
6. నెం. 503 శ్రీ వి. పి. పార్థసారధి తండ్రి పురుషోత్తంశెట్టి, అలంగాయం,
7. నెం. 1136 కుమారి దుగ్గిశెట్టి కమల తండ్రి వెంకటరమణయ్య,నెల్లూరు-2.
8. నెం. 1138 పోతల రాధాకృష్ణారెడ్డి, తండ్రి పెంచలరెడ్డి- కలివెలపాళెం.
9. నెం. 646 నాపా రామమూర్తి & బోడనవు చలపతి, బ్రహ్మదేవం.
10. నెం. 648 శ్రీ కళ్ళె కుమారస్వామి తండ్రి వెంగల్వరాయశెట్టి, తిరుమల.

పైబహుమతులు 9-1-71 తేది వుదయం గెలుపొందినవారికి యివ్వబడును.

ఇట్లు,
భాగస్తులు.
వాసవి ఫైనాన్స్ కార్పొరేషన్ నెల్లూరు

పైర్లు పాయ్యాయి; ప్రజల ధైర్యమూ పోయింది!

జిల్లా నలుమూలలనుండి ప్రజల ఆర్తనాదాలు!

నెల్లూరు జిల్లా లో వర్షాభావము అని లేలికగా అనుకున్న విషయం, భయంకర మైన రూపంగా తయారైంది. మెట్టతాలూకా లన్నీ, మినహాయింపు లేకుండా, దుర్భర కాటకాన్ని ఎదుర్కోవలసిన పరిస్థితి సంప్రాప్తించింది. డిసంబరులో నయినా రెండుదినములు పడతాయేమోనని ఎదురు చూచారు. జనవరి పదిరోజులుగడుస్తున్నా ఆ సూచనలేదు. మనుషులు తిండికి అల్లాడ వలసిరావడమేకాదు, పశువుల మేతది మరీ పెద్దసమస్య అయింది. అంతకంటే పెద్దది నీటికరవు. ఇప్పటివరకు త్రాగే నీటికైనా ఇబ్బందిలేకుండా వుండినది; ఇక ముందు నీటి కొరత ప్రధానసమస్య అయ్యేట్టుంది.

కె. సి. కెనాల్ నీళ్ళురాకుండే కోవూరు, నెల్లూరు డెల్టావరిస్థితికూడా మెట్టతాలూకాల వలెనేవుండేది.ఇప్పుడు డెల్టాలో ఏదోవండు తుంది. ఇక్కడా లెగుళ్ళు, ఎలుకలు, అనావృష్టి ఈకారణాలతో పూర్తిపంట రాదేమో ననిపిస్తుంది. పాతికవంతుదాకా తగ్గిపోతుం దనిపిస్తుంది.

కలెక్టరుగారు మెట్టతాలూకా లన్నింటిని దర్శించారు జిల్లా పరిస్థితులన్నిటిని స్వయంగా చూచారు. పరిస్థితి ఘోరంగా వున్నదని అయన ప్రభుత్వానికి నివేదిక ప్రాసినట్లు తెలుస్తున్నది. పరిస్థితి తీవ్రతను గూర్చి కలెక్టరుగారు మళ్ళీ కూడా ప్రభుత్వానికి టెలిగ్రాము లిచ్చినట్లుకూడా తెలుస్తున్నది. ప్రభుత్వం ఏమి సహాయక చర్యలు తీసుకోబోతున్నదో తెలియదు. ఇప్పటికి నెల్లూరుజిల్లా అనావృష్టి పరిస్థితిని గూర్చి ప్రభుత్వం కనీసం ప్రకటనకూడా చేయలేదు. ఈ పరిస్థితిని గురించిన సూచనలుకూడా కనపడదు. మన మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా పరిషత్తు ఛేర్మెను వగైరాలు మెట్టతాలూకాలలో పర్యటించి, అందోళన చేయనిదే ప్రయోజనం లేదు. ప్రభుత్వం ఎన్నికలలో నిమగ్నం కాబోతున్నది. ప్రతిపక్షాలుకూడా అందులోనే ఇరుక్కుని, పరిస్థితి తీవ్రతను విస్మరిస్తే హాహాకారాలు తప్పవు. అందువల్ల తక్షణం ఈ పని కి పూనుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

జిల్లాలోని జిమపరిస్థితులకు సంబంధించిన వార్తలుకొన్ని దిగువ ఇస్తున్నాము–

కావలి సమితి

పైర్లన్ని ఎండిపొయ్యాయని, కొన్నిచోట్ల మేపివేయడంకూడా జరిగిందని, ప్రభుత్వం వెంటనే తాలూకాను జిమప్రాంతంగా ప్రకటించి, సహాయ కార్యక్రమాలు ప్రారంభించకుంటే ప్రజలు పల్లెల్లోనివసించే పరిస్థితి లేదని, కావలి సమితి అధ్యక్షుడు శ్రీ కలికి యానాదిరెడ్డి ప్రాస్తున్నారు.

గూడూరు సమితి

గూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ సి. సి. అర్. గోపాలరెడ్డి ఇలా ప్రాస్తున్నాడు–

సమితి ప్రాంతంలో వ్యవసంవత్సరం 31 వేల ఎకరాల్లో వరినాటేవారు; ఈ సంవత్సరట 24,200ఎకరాలలోమాత్రమే వేశారు. అది చెన్నుతీస్తున్నది. నిట్టలేవు. అంతా వెళ్ళిన్ను వస్తుందని భయాందోళనలు చెందిపోతున్నారు పైగా తెల్లతెగుల్తో 21,350 ఎకరాలు ముందే దెబ్బతిన్నది. 2200 ఎకరాల్లో మిరపవెట్లు వేశారు; ఎకరాకు రూ 200 లు ఖర్చుపెట్టారు; పాపుల్లో నీళ్ళు అడుగంటాయి. ఇదొక అందోళన. కొన్న, ఆరుగ, పెసర, ఉలవ వగైరా మెట్టపైర్లు పూర్తిగా పొయ్యాయి. అందువల్ల ఈ ప్రాంతాన్ని అనావృష్టి ప్రాంతంగా ప్రకటించాలి. పాపులలోతుచేనుకొనుటకు; మిరపతోటలకు ఎరువులు, సస్యరక్షణకు అయ్యేఖర్చులో 50 శాతం సబ్సిడీగాను, బిగతాసగం అప్పుగాను ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను

గునుపాటి నివేదిక

శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి ఎం. ఎల్. సి. గా సమర్పించిన మొట్ట మొదటి నివేదికనుకుంటాము; ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారికి జిల్లా జిమ పరిస్థితులనుగూర్చి, సహాయక కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరాన్ని గూర్చి ఆ నివేదికలో వివరించారు.

కావలి, ఉదయగిరి, ఆత్మకూరు లను వెనుకబడిన తాలూకాలుగా ప్రకటించబడినాయి. జిమప్రాంతాలకు వుద్దేశింపబడిన ప్రోగ్రాం జిల్లా లోని ఈ ప్రాంతంలో చేపట్టబడలేదు. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాల్లో అమలుజరుపుతున్న దిన్నరైతుల, పెద్దరైతుల స్కీములుకూడా ఇక్కడ తీసికోలేదు. జిల్లాలోని జిమ ప్రాంతాలు; ముఖ్యంగా ఈ మూడు తాలూకాలు ఈ స్పెషల్ ప్రోగ్రాం ప్రయోజనాలకు నోచుకోలేదు. ఆంధ్ర ప్రాంతంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి 2 కోట్ల రూపాయలు వెచ్చించబడుతుందని ఉప ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఈ 2 కోట్ల నుండి పై మూడు జిమప్రాంతాలలో అమలు జరుపవలసిన స్కీములనుగూర్చి కలెక్టరు గారు ప్రాసినా, ఒక్కస్కీముకూడా శాంక్షన్ చేయబడకపోవడం దురదృష్టకరం ఈ ప్రాంతాల ప్రజల నిరాశానిస్పృహలకు గురికాకుండా, కొన్నిస్కీములైనా మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రెండుకోట్లు ఇతరస్కీములకు తాపాచేతో చేయించబడివుంటే, మా జిల్లాలోని జిమప్రాంతాల సహాయ కార్యక్రమాలకు ప్రధాన్య మివ్వ వల సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను–

—అన్నారు తన నివేదికలో శ్రీ రామచంద్రారెడ్డి. ఆంధ్రప్రభుత్వం నెల్లూరును ఏ విధంగా నిరాదరిస్తున్నదో చూడండి!

వెంకటగిరి సమితి

వెంకటగిరి సమితి అధ్యక్షుడు శ్రీ పెట్లూరు రాఘవరెడ్డి ఆతాలూకా వరిస్థితులు ప్రాస్తున్నారు–

57 పి. డబ్ల్యు. డి., 262 మైనర్ ఇరిగేషన్ చెరువుక్రింద 31 వేల ఎకరాల మాగాణిలో సకాలంలో వర్షాలులేనందువల్ల 16651 ఎకరాలు మాత్రం సాగుచేయబడింది. వీటా 1063 మి. మి. వర్షం వుండేది, ఈవిడు 238 మి. మి. మాత్రం కురిసింది. చెరువులకు వచ్చిన నీరు నాట్లకు మాత్రం సరిపొయ్యాయి. తర్వాత వర్షం లేని కారణంగా 11 వేల ఎకరాలలో వరి ఎండిపోయింది. 1956 ఎకరాలలోని ఆరుక కూడా పోయింది. వరి తర్వాత జీవనాధారం నిమ్మతోటలు. పాపుల్లో నీరులేనందున పూత పిందెతోవున్న నిమ్మచెట్లు చెల్లిన్నాయి.

ఈ పరిస్థితుల్లో పాపుల త్రవ్వకము, వున్న పాపులను లోతుచేయడం, ఆహార ధాన్యాలు పశుగ్రాసం సరఫరా జరక్కుంటే పరిస్థితి విషమిస్తుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

పెళ్ళకూరు, ధనెంకుల

స్వతంత్రపార్టీ శాసనసభ్యులు శ్రీయుతులు పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, ధనెంకుల నరసింహంగారలు ఉదయగిరి, కావలి, ఆత్మకూరు తాలూకాల కాటక పరిస్థితులనుగూర్చి ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు. పైర్లు పోవడం కాక, త్రాగునీటికే కొన్ని గ్రామాల్లో కటకటగా వున్నదని వీరు అందోళన వెలి

—కొరవ 7 వ పేజీలో

హైదరాబాదు లేఖ

(మొదటిపేజి కొరవ)

నూకల రామచంద్రారెడ్డిగారికి రాష్ట్ర రాజకీయాలతో దినుగుదలకలిగి లోకసభా వ్యవహారం చేయాలన్న కోరిక కలిగిందట. ఐతే అయనిప్పుడు వ్యవసాయసమితిలో చేరి వ్యవసాయసమితి బిరెట్టుపై దరఖాస్తు పెట్టుకోవలసి వుంటుంది. అలాగే రాజా రామేశ్వర రావుగారు. ఈయన వ్యతిరిక్త కాంగ్రెస్‌లో చేరాడు. ఇప్పుడాయనకూడా వ్యవసాయసమితిలో చేరవలసి వుంటుంది లేదా వ్యవసాయసమితితో ఎన్నికల ఒప్పందం చేసుకోవలసి వుంటుంది. ఇది సాధ్యం కాకపోవచ్చును. సాధ్యమైనా ఇందిరాగాంధీ గారికి ఇష్టంగా వుండదుకనుక డా॥ చెన్నారెడ్డి గారికికూడా అమోదకరంకాదు.

★ ★ ★

నీలం సంజీవరెడ్డిగారుకూడా తాము ఈ సారి ఎన్నికల్లో పోటీచేయ దలచుకోలేదని, తమ శక్తి సామర్థ్యాలను పూర్తిగా వ్యతిరిక్త కాంగ్రెస్ విజయానికి వుపయోగించ దలచుకున్నామని ప్రకటించారు. పోటీ చేయకుండా వుండడానికి వేరే కారణమేమైనా వుంటుందా అని వూహాగానం జరుగుతున్న మాట నిజమే. కాని వ్యతిరిక్త కాంగ్రెస్‌కు అంధ్రలో పేరుప్రతిష్టవున్న మరో నాయకుడు లేడు. అఖిలభారతస్థాయిని స్వతంత్ర పార్టీ కలిసివచ్చినా రాకపోయినా,అంధ్రలో మాత్రం వ్యతిరిక్త కాంగ్రెస్, స్వతంత్ర, జనసంఘం కలిసి పనిచేస్తామని వ్యతిరిక్త కాంగ్రెస్ కార్యదర్శి జి. సి. కొండయ్య ప్రకటించారు. ఆచార్య రంగా, నీలం సంజీవరెడ్డి సంయుక్తంగా ఎన్నికల ప్రచారోద్యమాన్ని కొనసాగిస్తారని, తమ విజయం తథ్యమని వ్యతిరిక్త కాంగ్రెస్ వర్గాలు నమ్మకంగా మాట్లాడుతున్నారు.

అధికార కాంగ్రెసంటే అన్నివర్గాలైన వర్గాలలో భయం పీర్పడినమాట నిజం. పైగా కమ్యూనిస్టులతో శ్రీమతి గాంధీ దిలాశిత్ ఈ భయాలను ఇంకా ప్రగాఢం చేస్తున్నాయి. ఆచార్య రంగా, నీలం సంజీవరెడ్డి గారలు ఈ విషయాన్నే తమ ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా పేర్కొంటారనడంలో సందేహంలేదు.

అధికార కాంగ్రెస్‌లో అంధ్ర ప్రాంతానికి సంబంధించి నంతవరకు సందేహాలేమీ కనిపించడంలేదు. అధికారం, వ్యక్తిత్వ, శ్రీమతి ఇందిరాగాంధీగారి అశేషమైన వ్యక్తానురంజకత్వం, యువకులపై ఆమెకుకల ప్రభావం, తమ పార్టీ విజయానికి తోడ్పడితీరుతాయని వారి భావన. ఇప్పటి సూచనల ప్రకారం తెలంగాణా మినహా, రాష్ట్ర రాజకీయాల్లో లోకసభ ఎన్నిక తరువాత ఎలాంటిమార్పు రాకపోవచ్చునని చెప్పవచ్చును.

ఎలక్షన్ విశేషాలు

- కావలి అధికార కాంగ్రెస్ అభ్యర్థి పులి వెంకటరెడ్డి
- సిండికేట్ అభ్యర్థిగా ఆర్. డి. యార్. గారే వుండవచ్చు
- రిజర్వుడు స్థానం 'మాదిగ' కులస్తుని కిస్తారట!
- స్వర్ణ వేమయ్యనూ ఇండికేట్ బలపరచవచ్చునట!

"కావలి స్థానంలో నెల్లూరీయుడా? ఒంగోలీయుడా?" అని గతవారం మేము ఒక ప్రశ్నవేసి వదలిపెట్టాము. ఇండికేటుకు సంబంధించినంతవరకు ఒంగోలీయుడే అని సమాధానం వచ్చింది. కనిగిరి శాసనసభ్యుడు శ్రీ పులి వెంకటరెడ్డిని అధికార కాంగ్రెస్ తన అభ్యర్థిగా నిర్ణయించింది. ఆ పార్టీకి సంబంధించినంతవరకు చిక్కు తీరిపోయింది.

పొదిలి శాసన సభ్యుడు శ్రీ దాసరి నారాయణస్వామికూడా టికెట్ కోరాడట. 1972 ఎన్నికల్లో నారపరెడ్డిదేవ ఇంటికి తరుమబడేబదులు, ఇప్పుడే ఇంకో దారి చూచుకుందామని నారాయణస్వామిగారు పార్లమెంటుకు పోదలచుకున్నట్లున్నది. ఒంగోలు జిల్లాకు సంబంధించినంతవరకు ఈనాడు నారపరెడ్డిగారు సర్వాధికారి. ఆయనమాట సుగ్రీవాజ్ఞగా చెల్లిపోతున్నదంటున్నారు. అటువంటప్పుడు నారాయణస్వామిగారి అభ్యర్థిత్వం ప్రస్తావనకు మాత్రం ఎట్లావస్తుంది? నారపరెడ్డే కాకుండ, సంజీవరెడ్డికూడా వెంకటరెడ్డి అభ్యర్థిత్వానికి అనుకూలుడు వీళ్ళిద్దరికంటే సీనియర్ మంత్రి చెంచురామానాయుడు. హోదావరకే వున్నట్లుంది వారి మంత్రిత్వం ఇప్పుడు. అందువల్లనే నారాయణస్వామి సంగతి అనుకునేవాడు లేకుండాపోయాడు. కాని వీళ్ళిద్దరిలో పార్లమెంబరు శ్రీ వెంకటరెడ్డి అట్లాడు; సందేహంలేదు.

* * *

సిండికేట్ అభ్యర్థిత్వ నిర్ణయం ఇంకా జరగలేదు. సిండికేట్ జిల్లాకాంగ్రెస్ కార్యవర్గంకూడా తమపార్టీ అభ్యర్థిని పెట్టాలని తీర్మానించిందే కాని, పేరు వుచ్చరించలేదు. రేపాల దశరథరామరెడ్డిగారే వుంటారని వార్త. ఈ నియోజకవర్గానికి సంబంధించి సిండికేట్‌కు చాలసమస్యలున్నాయి. కావలి, ఉదయగిరి మినహా తక్కిన ఐదు శాసనసభ నియోజకవర్గాలు ఒంగోలు



పులి వెంకటరెడ్డి

జిల్లాలోవున్నాయి. ముగ్గురు మంత్రులు, ఇద్దరు జిల్లాపరిషత్తు అధ్యక్షులను ఎదుర్కోవాలి. పైగా అధికారము, డబ్బుతో తట్టుకోవాలి. పిటిలో ఏదీ చిన్న ప్రతిబంధకం కాదు. బ్రహ్మరాక్షసులతో ఢీకొన్నంతపని అవుతుంది. సిండికేట్‌కు మిగిలివున్న అనుకూలాంశాలంతా – దశరథరామరెడ్డిగారి వ్యక్తిత్వం; దానికిమించి స్వతంత్ర, జనసంఘాల సహకారం; వాటికిమించి ఇందిరాగాంధీ పట్ల ప్రజల్లోవున్న భయసందేహాలు. ఒక్కమాటలో చెప్పాలంటే కేవలం ప్రజలమీద ఆధారపడి పోటీకి దిగవలసి వుంటుంది. ఈ పరిస్థితులన్నిటిని దశరథరామరెడ్డిగారు, జిల్లా సిండికేట్ నాయకులు పరిశీలిస్తున్నట్లుంది. జి. సి. కొండయ్య ప్రభృతులు నిన్న నేడు ఆ తాలూకాల్లో తిరుగుతూ, ముఖ్యులను కలసుకుంటూ, అభిప్రాయాలు సేకరిస్తున్నట్లుంది. బహుశా అతనుకు దశరథరామరెడ్డిగారి అభ్యర్థిత్వం భాయం కావచ్చు.

ఆ తాలూకాల్లో కమ్మ అభ్యర్థి ఎవరైనా వుంటే బాగుణ్ణనే అభిప్రాయం వున్నదట. జి. సి. కొండయ్యను వుండమనికూడా కొందరు కోరుతున్నారట. కొండయ్యకు ఆ వుద్దేశ్యంలేదు; సిండికేట్ అభ్యర్థినంటూ పెడితే దశరథరామరెడ్డిగారినే పెడుతుంది. అన్నివిధాల అయనే తగినవాడని బయట వారి అభిప్రాయం. ఒంగోలు జిల్లాలో ప్రస్తుతం కులతత్వపుగాలులు జోరుగా వీస్తున్నట్లున్నాయి. రాజకీయాలంతా పిచ్చి చుట్టూ పరిభ్రమిస్తున్నట్లే వున్నాయి. 1972 వచ్చేవరకు ఆ జిల్లాలో రెండే రెండు పార్టీలు మిగలబోయేట్లున్నాయి; **రాజకీయ పార్టీలుకాదు, కులతత్వ పార్టీలు!**

దశరథరామరెడ్డిగారు సిండికేట్ అభ్యర్థి అయితే ఆ తాలూకాల్లో ఎట్లా వుంటుంది? అయన అభ్యర్థిత్వం ప్రకటింపబడినతర్వాత ఆ విషయం చర్చించుకుందాం.

* * *

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారి ఇజారాదార్ ప్రెసిడెంటు జిల్లాకాంగ్రెస్ కార్యవర్గం (ఇండికేట్) కావలి స్థానానికి బెజవాడ పాపిరెడ్డిగారిని లేకుంటే శ్రీనివాసులురెడ్డిగారిని సెలక్టుచేయమని సిపారసు చేసింది. ఈ కార్యవర్గ సమావేశాన్ని పరిపూర్ణమైనదిగా భావించడానికి వీల్లేకపోయినా, అసలు జిల్లాకాంగ్రెస్ అభిప్రాయాన్ని తీసుకోవాలనే సంకల్పమైనా రాష్ట్రనాయకులకు వుండేగదా! అన్ని నిర్ణయాలు హైదరాబాదులోనే జరిగిపోతున్నాయి. అన్ని నిర్ణయాలు మంత్రులే చేసేస్తున్నారు. ఇదీ మన సోషలిస్టు ప్రజాస్వామ్యం, ఏం చేస్తాం!

అయినా పాపిరెడ్డిగారి అభ్యర్థిత్వం ఇంత తుస్సుమని పోతుందని మేమనుకోలేదు–నిజంగా!

ఇండికేట్ అభ్యర్థిగా పులి వెంకటరెడ్డి నిర్ణయం, అనం సంజీవరెడ్డికి అందరికంటే ఎక్కువ సంతోషాన్ని కల్గించివుంటుంది. వెంకటరెడ్డి విశ్వాసపాత్రుడైన మిత్రుడు కావడంవల్లకాదు; ఇక్కడ తనకు తలనొప్పి తప్పిపోయినందుకు! అభ్యర్థుల నిర్ణయంలో మాత్రం సంజీవి అసాధారణ ప్రజ్ఞను కనుపరుస్తుంటాడు. ఒక్కదెబ్బకు రెండు పిట్టలను కొడుతుంటాడు.

* * *

ఆర్. ఎల్. రెడ్డిగారి అభ్యర్థిత్వ ప్రవక్తి వచ్చింది పొయినవారం. అయన తాను పోటీచేస్తానని కూడా అడగలేదు. ముఖ్యమంత్రిని కలసుకోమని ప్రోత్సహించిన మిత్రులున్నారుకాని, అయన అది కూడా చేయదలచుకోలేదు. ఇందుకు అయన చెప్పిన కారణం మహోదాత్తమైంది, సంస్తవనీయమైంది. ఎన్నికకు రెండులక్షల రూపాయలు పెట్టాలి, రాత్రింబగళ్ళు తిరగాలి, చేతులుకట్టుకొని నిలబడాలి, ప్రతి ఒక్కరి నిష్ఠూరానికి గురికావాలి, గెల్చిన తర్వాత అంతరాత్మకు విరుద్ధంగా చేమ చెయ్యాలి. ఎందుకొచ్చినగొడవ ఇదంతా? ఎవరికోసం, ఎందుకోసం ఈ శ్రమ, ఈ ఖర్చు? ఆ రెండులక్షల రూపాయలుంవుంటే లక్షణంగా దాన్ని ధర్మకార్యాలకు వినియోగించవచ్చు. దానివల్ల ఆత్మానందం వుంటుంది, ఆత్మసంతృప్తి వుంటుంది, ఇహపర సాధకంగాకూడా వుంటుంది– ఈ విధమైన తలంపులు కలిగాయి ఆర్. ఎల్. రెడ్డిగారికి. ఆ తలంపులే అయన్ను ఈ ఎన్నికకు విముఖుణ్ణి చేశాయి. ఇంతమంది నిర్ణయానికి వచ్చినందుకు ఆర్. ఎల్. రెడ్డిగారిని అభినందిస్తున్నాము; రెండులక్షల రూపాయలు ధర్మకార్యాలకు మిగిలినందుకు సంతోషిస్తున్నాము.

* * *

నెల్లూరు రిజర్వుడు స్థానానికి ఇంకా అభ్యర్థి శేలలేదు. సిండికేట్ అభ్యర్థిని పెట్టడంలేదు; స్వతంత్ర పార్టీ, జనసంఘాల్లో ఏ అభ్యర్థి బాయమైతే ఆ అభ్యర్థిని బలపరుస్తారట జిల్లా స్వతంత్ర పార్టీ మాత్రం మెరిగ రామకృష్ణయ్య ఎం. ఎ.ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. జనసంఘం వాళ్లు అభ్యర్థిని వెతుకుతున్నారట; బయటనుండి దిగుమతిచేయాలని చూస్తున్నారట. ఈ పార్టీల అభ్యర్థిత్వం ఇక్కడ నిర్ణయమయ్యేదికాదు; రాష్ట్రస్థాయిలో జరగవలసి వుంటుంది. ఈ మూటిలో ఏ పార్టీ అభ్యర్థి అయినా ఒక్కరే వుంటారు.

ఇండిపెండ్ అభ్యర్థే శేలలేదు. దానం, వెంకటయ్య, అల్లం కృష్ణయ్య, నావాదాస్ వగైరా వగైరాలంతా కాచుకొని వున్నారు. అనం సంజీవరెడ్డిగారి దృష్టి దానంమీద వున్నదంటారు. సంజీవరెడ్డి – దానం సంబంధం ఈనాటిదికాదు, విద్యార్థి కాంగ్రెస్ నాటిది; అంటే పాతికేళ్ళ నాటిది. పైగా సంజీవరెడ్డి మంత్రి అయినతర్వాత 'ఫ్లోర్ క్రాస్' చేసినవాడు దానం. అందువల్ల సంజీవరెడ్డి దానం అభ్యర్థిత్వాన్ని కృషిచేయడంసహజమే, న్యాయమే. అల్లం కృష్ణయ్యకూడా అగచాట్లు పడుతున్నాడట. వెంకటయ్య, నావాదాస్‌ల సంగతి అనుకునేవారు లేరు.

—కాలమ 6 (బి) చూడండి



'సత్యకర్మ'

తిక్కవరపు వెంకటరామరెడ్డి అరవిందాశ్రమంలో కాలధర్మం

అలనాడు గౌతమబుద్ధుడు రాజవిలాసాల్ని వీడి మహాభినిష్క్రమణం చేసినట్లుగా— తిక్కవరపు వెంకటరామరెడ్డిగారు నడివయసులో అధ్యాత్మిక గవేషణతో 1932–33 లో తన బంధు మిత్రులను వీడి, స్వగ్రామం పొట్టేపాళెం వదిలేసి పాండుచ్చేరి అరవిందాశ్రమానికి వెళ్లిపోయాడు. ఒక్కసారైనా మళ్ళీ ఇటు తిరిగి రాకుండానే అక్కడే తపస్విగా తనువు చాలించాడు, సిద్ధిపొందాడు. దాదాపు 4, 5 లక్షలు విలువచేసే తన యావదాస్తిని ఆశ్రమానికే అర్పించి, ఆ అరవిందుల జీవితవభాన్నే అభరుదాకా అర్పించాడు.

అక్కడి ముఖ్యుల్లో ఒకరుగా, అందరికీ తలలో నాల్కగావుంటూ ఆశ్రమ కోశాధికారిగా 'సత్యకర్మ'గా జీవించాడు. చనిపోయేముందు తెక్కవక్కలన్ని వ్రాసిపెట్టి బయటబాధ్యతలన్ని అప్పగించి మొన్న 30 తేది అశ్చార్యకర గాడించాడు. ఆశ్రమ సంప్రదాయానుసారంగా కర్మక్రతువులు జరిగాయి. ఆశ్రమ మదర్ సత్యకర్మ వెంకటరామరెడ్డిగారి ధర్మపత్నిని బోధయస్తూ వ్రాసిన్న పత్రంలో— 'I trusted him, Satyakarma' అని వుంది. మదర్ దగ్గరనుండి ఇంతటి నమ్మకాన్ని చూరగొని పొలిమేరలుదాటి ఆ అనంతమైన అరవిందుని అధ్యాత్మికాకాశంలో ఐక్యమైపోయి ధన్యులయ్యారు.

—(inserted by his nephew J. V. Reddy)

సంక్రాంతి పండుగకు తాజాగా

రూబీ ఏజన్సీస్‌వారి

రెడీ ఫుడ్

62/27 లజ్ చర్చిరోడ్డు,

మైలాపూరు – మద్రాసు-4.

గులాబ్ జామ్ మిక్సు, జిలేబి, జాంగిర్రి, ఖీర్ మిక్సు, వెజిటబుల్ ఆమ్‌లెట్సు, వడా, బోండా, యిడ్లి, దోస, మిక్సు. సాంబారుపొడి రసంపొడి, కర్రి మసాలా, గరం మసాలా, దాల్ మసాలా, వెజిటబుల్ మసాలా, యిడ్లి మిర్చిపొడి, పసుపుపొడి, మిరపపొడి యివి నెల్లూరులో అన్ని షాపులలో దొరకును, మరియు కావలి లక్ష్మిస్టోర్సు (కోర్టుయెదుట) దొరకును.

నెల్లారుజిల్లా స్టాకిస్టులు:

వాసవీ ప్రొవిజన్ అండ్ జనరల్ స్టోర్సు

పప్పులవీధి, స్టోహాన్‌పేట - నెల్లూరు.

PHONE: 917.

జీపు అమ్మకము

కండిషనులో వున్న బిల్డింగ్ తీపు (మిలిటరీ) మాడలు అమ్మబడును. ధర రూ. 3500 లు. నేరుగా వచ్చి చూడవచ్చును.

ప్రెసిడెంటు,
ది ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటి.
వెంకటగిరిటవున్.

కొడవలూరు గ్రామపంచాయతీ

టెండరు నోటీసు

★ ★ ★

కొడవలూరు గ్రామపంచాయతీ యేరియాలో ఈ క్రిందవనులు చేయుటకు, ఎగ్జిక్యూటివ్ అఫీసరువారిచే సీల్డు టెండర్లు 20-1-71 తేది సాయంకాలము 4 గంటల వరకు కొడవలూరు పంచాయతీఆఫీసులో తీసికోబడును. ఆదినమే సాయంత్రం4-30 గంటలకు. హాజరులోవున్న టెండరుదారుల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. సదరు టెండర్లకు ఎస్టిమేటు మొత్తమునకు రూ. 100 కి 5% లు చొప్పున టెండరుతో డిపాజిట్టుచేసిన రశీదును జతపర్చవలెను. డిపాజిట్టులేని టెండర్లు అంగీకరించబడవు. మిగతా వివరములు ఆ ఫీసు పనిచేయు కాలంలో తెలుసుకోవచ్చును.

1. పనిపేరు: పంచాయతీ ఆఫీసునుండి మహలక్ష్మమ్మ గుడివరకు డ్రయిన్ కట్టుట: ఎస్టిమేటు మొత్తం రూ. 1900-00 డిపాజిట్టు రు. 95-00.

2. పనిపేరు: పోలీసుస్టేషనునుండి శ్రీ నాగేశ్వరస్వామి గుడివరకు రోడ్డువేయుట. ఎస్టిమేటు మొత్తం రు 800-00 డిపాజిట్టు రు. 40-00.

3. పనిపేరు: అక్కిశెట్టివారికావిరిపేరు. ఎస్టిమేటు రు. 650-00 డిపాజిట్టు 32-50

4. పనిపేరు: పంచాయితిఆఫీసు ప్రక్క బస్టాండుకొరకు రేకులషెడ్డు వేయుట ఎస్టిమేటు రు 1900-00 డిపాజిట్టు 95-00

5. పనిపేరు: ఆసీసందులో డ్రయిను కట్టుట ఎస్టిమేటు రు 660-00 డిపాజిట్టు రు. 33-00.

జె. చెంచురామయ్య,
సర్‌పంచ్, మరియు యిఓదార్టి ఎగ్జిక్యూటివ్ అఫీసరు. కొడవలూరు గ్రామ పంచాయతి, నెల్లూరుజిల్లా.

నార్తుమోపూరు గ్రామపంచాయతీ
నెల్లూరుజిల్లా.

టెండరు నోటీసు

★ ★ ★

నార్తు మోపూరు గ్రామపంచాయతీలో యిా మిగుపె కనపరచిన పనికి పంచాయతీ రిజిష్టరు కాంట్రాక్టరులనుండి సీలు వేసిన టెండర్లు 21-1-71 తేది మధ్యాహ్నం 3 గం. లోపల యిా దిగువ సంతకం దారునిచే తీసుకొనబడును. సదలు సీలు టెండర్లు అదేరోజు సాయంకాలం 4 గం.కు కాంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును. ఇతరవిషయములకు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. పనిపేరు: మహలక్ష్మమ్మ గుడిపిదిలో మట్టితోలి రోడ్డుచేయుటకు, ఎస్టిమేటుదిలువ రూ. 2500 లు, దరావత్తు: రూ 125 లు పనిముగింపు: 3 నెలలు.

పై తెలిపిన ధరావత్తు సొమ్ము ముందుగా పంచాయతీలో చెల్లింది రశీదును సీలుటెండరునందు జతపరుపవలెను.

రేబాల వెంకటరెడ్డి,
సర్పంచ్,
నార్తు మోపూరు.

నెల్లూరు వలుబ్బలట్లు
విమర్శకుడు

సోమశిల స్పెషల్ చేరింది!

సోమశిల స్పెషల్ నిన్న మధ్యాహ్నం నెల్లూరు చేరింది. అందరూ సుఖంగా, సంతోషంగా వచ్చారు. హింది సౌకర్యం సరిగా లేదన్నారుకాని, ఆ అరువందల మందిలో ఎవ్వరూ పెట్టగాకూడాలేరు. ఈ రాయబారంవల్ల వుపయోగ ముంటుందనే మా అభిప్రాయం. ఇంతటి బృహత్ కార్యక్రమాన్ని నిర్వహించిన మేగోరెమిక్కిలిగా అభినందనీయుడు.

సోమశిల సంగతి చెప్పుకోవలసింది కొంతవుంది. మరువారం.

ముక్కోటి దొంగతనాలు

పాయిసొత్తు పెద్దది కాదుకాని, అది బరిగిన ప్రదేశాలనుబట్టి గుండెలుతీసిన బంట్లు చేసిన దొంగతనాలుగా కావించవలసివుంది.

7 తేది రాత్రి, అంటే ముక్కోటి ఏకాదశీరాత్రి, టవుటహాలు సమీపం ట్రంకు రోడ్డుమీదవున్న రెడ్డి అండ్ రెడ్డిలో 4ట్రాన్సిస్టర్లు (రిపోర్టుజవ్వనిది ఇంకొకటట), ఒక క్యాష్‌బాక్సు,తివ్వరాజునత్రందగ్గర ట్రంకు రోడ్డుమీద నిర్మల వర్క్‌పాడి అంగడిలో షుమారు రూ. 700 లు డబ్బు; సుబేదారు పేటరోడ్డులోని వూర్డా బిస్కెట్ ఫ్యాక్టరీలో షుమారు రూ 500 లు రొక్కము దోచుకోబడింది. వేసిన తాళాలు వేసినట్టున్నాయి, దొంగతనాలేమో జరిగిపోయాయి. అంటే తాళాలుతీసి, పని పూర్తిచేసుకొని, ఇతర దొంగలెవరూ మళ్లీ పడి దోచుకోకుండ తిరుగా తాళాలువేసి పోయారన్నమాట. ఈ మూడు ప్రదేశాలు జనం రావందాడిగా తిరిగే ముఖ్యమైన రోడ్డమీద వుండడం గమనార్హం. ఇంత బహిరంగ ప్రదేశంలోనే దొంగతనాలు పోతే సందులు గొందులు, వద్దెలు గిల్లెల్లో దిక్కా మొక్కా!

ఈరోజు వుదయం 8 గంటల ప్రాంతంలో, టవుటహాలు ఎదురుగా చంద్ర భవన్ లాడ్జింగ్ (యమునా బిల్డింగ్స్)లో బసచేసివుండిన సర్వేసర్కిల్ ఆఫీసరు గారిది రూ 630 లు కాళ్లు చోరగ్రస్తమైంది. స్టోన్‌హవుస్‌పేటలో ఇంకొకటి కూడానట.

ఈ దొంగతనాలు పోలీస్ ప్రతిష్ఠకు సవాల్ వంటివి. వించేస్తారో చూద్దాం!

మరణం

అల్లీపురం కరణం శ్రీ పెగబ్బాజు కృష్ణరావుగారు, తన 81 వీటు, 7 తేది కాలధర్మం చెందారు. కృష్ణరావుగారు బహుశా అర్ధ శతాబ్దానికైనా కరణంగా వున్నవారు. ఎందరో ఐ. సి. ఎస్., ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చిన గౌరవ ప్రఖ్యాతులు కలవారు. వీరికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. రాజమండ్రి సబార్డినేట్ జడ్జి శ్రీ బుచ్చిరాజు వీరి కుమారుడే.

కమ్యూనిస్టు చావు

డేగా గురవయ్య (35) అనే నాగిరెడ్డి పార్టీ కమ్యూనిస్టు తీవ్రమైన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండి 5 తేది మరణించాడు. 26 తేది మార్క్సిస్టు పార్టీకి చెందిన ముగ్గురు సైకిల్‌లో వస్తుండిన ఈ గురవయ్యకు పెన్న బ్రిడ్డిమీద డాష్ కొట్టి, బలంగా తన్నారని, ఆ దెబ్బలతో అతను మరణించాడని తెలుస్తున్నది. పోలీస్ కేసు రిజిస్టరుచేసి దర్యాప్తు జరుపుతున్నదట.

మార్కెటింగ్ సొసైటి

జిల్లా మార్కెటింగ సొసైటి 9 డైరెక్టర్ల స్థానాలకు 9 నామినేషన్లే దాఖలైనవి. అంటే పోటీలేదన్నమాట. నామినేషన్లు వేసినవారు: అనం భక్తవత్సలురెడ్డి, కాకాణి రమణారెడ్డి, (పొదలకూరు), పూనూరు రామచంద్రారెడ్డి, వి. వి. కొండయ్య (కనిగిరి), వినుగ వట్టాతిరామారెడ్డి, నన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, వల్లవ రెడ్డి సుబ్బరామరెడ్డి, రమణయ్య (దిన్నె).

నెల్లూరు బజారు

మొలగొలుకులు	వుట్టి	700-00
దొంగనంబ్రు	,,	560-00
జి. ఇ. పి.	,,	540-00
జేసర్లు	,,	520-00
అక్కుళ్లు	,,	500-00

ఎలక్షన్ విశేషాలు

[6 (ఎ) కొరవ]

ఇదిట్లావుంటే ఢిల్లీలోని 'మహా మాతంగుని' కి ప్రీతికరంగా, ఇక్కడా ఒక మాదిగకులస్థుణ్ణి పెట్టాలనేది ముఖ్యమంత్రి అభిప్రాయమట. ఇందిరమ్మ సెకులర్ అదర్శానికి అనుగుణమైన ఆలోచన ఇది! మాదిగ అనేట్టుంటే నేనున్నానన్నాడట అంజనప్ప. అంజనప్పగారు ఇటీవల భజన మార్చారు. సిండికేట్ గుడారంనుండి ఇండికేట్ గుడారంలోకి దూకాడట. నేను పొయ్యి జగజీవన్‌రాంగారి ముద్రపొంది వస్తాను వుండమన్నాడట. పదిహేనేళ్ళ తెగతెరక తరణం పొందినతాను నాలుగో సారికూడావస్తే నెల్లూరు ప్రజలు తరుము కుంటారనే విషయం ఈయనకు తెలిసి

---

15 తేది పత్రిక రాదు

సంక్రాంతి సెలవుల కారణంగా 15 తేది పత్రిక రాదు. పాఠకులు గమనించ గోరుతాము.

—మేనేజరు ఐ. పై

నట్టులేదు. ముఖ్యమంత్రికూడా అంత సులభంగా అంజనప్పగారి అభ్యర్థిత్వాన్ని అంగీకరించేట్టులేదట. మాజీమంత్రి శ్రీ కాసేటి వీరరాఘవులను వుండమన్నారట. అయన నమ్మశించలేదట. పాదలహరి విద్యావిస్తరణాధికారిగావున్న అర్జునయ్య పరిశీలిస్తే ఒకటి తయారుగా పెట్టివున్నారట. అర్జునయ్య మాదిగకులప్రతినిధి. ముఖ్యమంత్రి ఢిల్లీకి పోయివచ్చేవరకు ఇది తేలదట.

ఇవన్నీ ఒక ఎత్తయితే, స్వర్ణ వేమయ్య గారిది ఇంకో ఎత్తుగావుంది. జిల్లా కమ్యూనిస్టుపార్టీ కావలి స్థానానికి గుబ్బల యల్లమందారెడ్డిని, నెల్లూరు రిజర్వుడు స్థానానికి స్వర్ణ వేమయ్యను తన అభ్యర్థులుగా నిర్ణయించిందట. ఎటూ ఇండికేటు-కమ్యూనిస్టు పార్టీలమధ్య రహస్యంగానైనా ఎన్నికల వొప్పందం వొకటి జరగబోతుంది కాబట్టి, వీలుమాడుటకు అనుకూలంగా కమ్యూనిస్టులు ఈ రెండు స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించి పెట్టినట్టున్నారు! ఇండికేటు, కమ్యూనిస్టుపార్టీలమధ్య వొప్పందం వుండబోతుందనే అంటున్నారు. ఆ వొప్పందం వ్యవహారం రిజర్వుడు సీటును కమ్యూనిస్టులకు, అంటే స్వర్ణవేమయ్యకు, ఇప్పుటికి కాంగ్రెసువాదులు సిద్ధమై వున్నారనికూడా విశ్వసనీయమైనవార్త. అందువల్ల ఈ అభ్యర్థిత్వం వేమయ్యగారిదైనా ఆశ్చర్యంలేదు.

—మా రా. వ.

బెల్లం

మంచి రంగు, గట్టితనం, తాజా తనంగల బెల్లం అమ్మబడును. బజారుకంటే తగ్గింపు ధర వుంటుంది.

—: కావలసినవారు :—
పార్థపల్లి నారాయణరావు
(ముత్తుకూరురోడ్డు – 4వ మైలు)

నరసరావుపేట

ప్రిఐ సబ్ కోర్టులో

O S. 12 of 54 E. P. 3 of 69

రావెళ్ల వెంకటసుబ్బయ్య —డి. హో.

1. విష్ణు మొలకల రామకృష్ణయ్య 2. ఈ. రాములు 3. యిా. శివాజి 4. యిా. సత్యనారాయణ 5. యిా. ఆంజనేయులు 6. యిా. బాలెబ్బాయి 5, 6 వె. డి. లు మైఐ అఐ గాఐ తండ్రి 1 వె. డి. రామకృష్ణయ్య అనువారలకు తెలియజేయనది ఏమనగా:

ఈ నెంబరులోని డి. హో. మీమీద అమలు దరఖాస్తు దాఖలుచేసి మీకాలాకు అస్తిని వేలమునకు తెచ్చుకున్నందున సదరు అమలులో మీకు సేల్ నోటీసు నిమిత్తం 21-1-71 తేదికి వాయిదా వేసినారుగనుక మీకుగల అభ్యంతరణలను పైకోర్టువారియెదుట హాజరయి చెప్పుకోవలెను. లేనిపొడల మిమ్ములను ఎక్సుపార్టీ చేయబడును

—నల్లపాటి వెంకట్రామయ్యచౌదరి,
వాదితరపు అడ్వకేటు.



ఒంగోలు

పార్లమెంటు

ఒంగోలు పార్లమెంటుసీటుకు సంబంధించి పాములపాటి అంకిసీడు ప్రసాద్‌గారు ఖాయంగా వుంటారంటారు. వీరు గ్రాడ్యుయేట్ అట. అదేవిధంగా కావలి పార్లమెంటు సీటుకు వులి వెంకటరెడ్డి ఖాయమని మంత్రి చెంచురామానాయుడుగారుకూడా ధృవపర్చారు.

వులి వెంకటరెడ్డి ఎంపిక విషయంలో చెంచురామానాయుడుగారి అభిప్రాయాలను ఖాతర్లోకి తీసుకున్నట్లులేదు. అధికార కాంగ్రెసువారు స్టీమ్‌రోలర్ పద్ధతి అవలంబించినట్లుగా భావిస్తున్నారు. సిండికేట్ తరఫున కావలి స్థానానికి రేబాల దశరథరామిరెడ్డిగారితోబాటు జి. సి. కొండయ్యపేరు కూడా ఇక్కడి వర్గాలలో వినబడుతున్నది.

ఏమైనా కావలిస్థానం విషయంలో అధికార కాంగ్రెస్‌వారు మెజారిటీసమితి అధ్యక్షులు, ఎం. ఎల్. ఎ. లు, ఇతర ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను గణనలోకి తీసుకొనివుంటే వులి వెంకటరెడ్డి అభ్యర్థిత్వం వచ్చివుండేదానికి అస్కారంలేదనే భావం ఇక్కడివారిలో వ్యక్తమవుతున్నది. ఈ పార్లమెంటుసీటులో చెంచురామానాయుడు వర్గీయులకు చెప్పుకోతగిన బలమున్నది. వులి వెంకటరెడ్డి జి.వ. అధికార వర్గానికి చెందిన (అంబే చేన్నా దిరిశాల వెంకటరమణారెడ్డి, మంత్రి నారపరెడ్డి వర్గానికి చెందిన) అభ్యర్థిఅయినా-కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి, కావలి ప్రాంతాల్లో తీవ్రమైన వ్యతిరేకతనే ఎదుర్కొవల్సి వుంటుందని విషయజ్ఞులు భావిస్తున్నారు. మొత్తానికి పులివారి అభ్యర్థిత్వం ఏవిధి ఎదురీతగానే వుండబోతుందనే భావిందాల్సి వుంటుంది.

ఒంగోలుకు రంగాగారిని తీసుక రావాలనే ప్రయత్నం తీవ్రంగా వున్నట్లు చెప్తున్నారు. ఇప్పటివరకు రంగాగారు శ్రీకాకుళంలో పోటీచేస్తారనే అనుకొంటున్నారు. కాని శ్రీ బాగర్తమాది చంద్రమౌళిగారికి మాత్రం రంగాగారు ఇక్కడ పోటీచేయడం, కావలిలో సిండికేట్ అభ్యర్థికికూడా బలంగా వుంటుందని అభిప్రాయపడుతున్నారట. ఆఖరుకు ఏమవుతుందోమరి! అంకిసీడు ప్రసాదరావుకుమాత్రం పార్లమెంటు పోటీ అంత ఇష్టంగా లేదంటారు.

పెండేకంటి వెంకటసుబ్బయ్య గారితో మార్కాపురం నియోజకవర్గ ప్రాంతం నుండి కందుల ఓబులరెడ్డి పోటీ చేస్తారనే మాట వొకటి వినబడుతున్నది.

క్షామం

అంతా క్షామవాతావరణం అలుముకుని వుంది. స్వాతికార్తెలోపేసిన లేత పైర్లు దొన్న, వరిగ తర్వాత వర్షం లేకపోవడంతో నాశనమైపోయాయి. అసలు కొన్ని చోట్ల సరిగా పైర్లు అతకనేలేదు; మరికొన్ని చోట్ల కొన్ని పొలాల్లో పైర్లు వేయకుండానే వదిలేసివున్నారు.

ఒక్క రాళ్లపాడు రిజర్వాయరులోవున్న గ్యామాల్లో పైర్లు పడ్డాయిగానీ ఈ భూముల్లో విపరీతంగా చీడలుతగిలి పైర్లు ఏవిధంగానూ బాగాలేదు. నాలుగోవంతు పంటవస్తే మహాఎక్కువ. మిగతా దాదాపోట్ల వరిపైర్లు పండనేపండవు. ఇక మెట్టపైర్లు సంగతి చెప్పాల్సిన పనిలేదు. పశుగ్రాసానికికూడా కటకటగావుంది.

ఇక పొగాకుపైర్లకు విస్తారమైన నష్టం. ఈ సంవత్సరం పెద్దదెబ్బ.

1968-69 లో కరువు, 69-70 లో తుపాను, ఇప్పుడు మళ్ళీ క్షామపరిస్థితి. ఇక రైతు కోలుకునేదెంది? బ్యాంకులు దాదాపు 2 కోట్ల రూపాయలకుపైగా ముణాలిచ్చి వున్నారు. రైతులు చెల్లించే కాహతులేదు.

మొత్తం ఒంగోలు తాలూకాలోను, కందుకూరు డివిజన్‌లోను దాదాపు 80-90 శాతంవరకు నష్టం. సందేహంలేదు. దీని ప్రభావం రేపు ఫిబ్రవరి, మార్చి నెలల్లో గానీ బాగా కనపడదు.

క్షామం

(6వ పేజీతరువాయి)

ఇచ్చారు. వ్యవసాయకూలీల పరిస్థితి దుర్భరంగా వున్నదన్నారు. రాయలసీమకంటే అధ్వాన్నంగావుంటూ, తరచు దుర్భిక్షానికి గురియవుతున్న ఈ ప్రాంతాల అభివృద్ధికి శాశ్వతిక కార్యక్రమాలుకాకుండ శాశ్వత నివారణపనులు చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. 14 సహాయక ప్రతిపాదనలను చేశారు.

ధనెంకుల నరసింహంగారు "ప్రేమ పాత్రులగు అయ్యా!" అంటూ ప్రత్యేకంగా ముఖ్యమంత్రికి ఒక నివేదిక సమర్పించారు. అందులో ఉదయగిరి పరిస్థితులను వివరించారు.

వింజమూరు సమితి

వింజమూరు సమితి ప్రెసిడెంటు శ్రీ గొట్టిపాటి కొండవనాయుడు క్షామ పరిస్థితులవల్ల ప్రజలు భీతావహులై వున్నారని వ్యాహ్యాస్తున్నారు. వారి వివరణ—

అన్నిరకాల చెరువులక్రింద, రాళ్లపాడు, మోపాడు, నక్కలగండి ప్రాజెక్టులక్రింద 20303 ఎకరాలలో వరిసాగు చేయబడింది. వర్షాభావంవల్ల చెరువులక్రింద 13093 ఎకరాల వరి పూర్తిగా ఎండిపోయింది. వర్షం వస్తుందేమో, మళ్ళీ బిగిర్చి కొద్దిపాటి ఫలితమైనా వస్తుందనే ఆశతో ఎండిపోయిన వరిని మేపుకోనుకూడాలేదు. రైతుల అనైక్యత, అధికార్ల అలక్ష్యంవల్ల మోపాడు, నక్కలగండిక్రిందకూడా పైర్లు పూర్తిగాదెబ్బతిన్నవి. రాళ్లపాడుక్రిందమాత్రం అర్ధపంట రావచ్చు.

2106 బావులక్రింద 4350 ఎకరాల రాగి, 2200 ఎకరాల సజ్జ, 2309 ఎకరాలలో మిరపసాగు చేయబడినాయి. బావులలోని నీరు దాలక పైర్లు మలమల మాడిపోతున్నాయి.

అదునుపోయి వర్షాధారపు మెట్టపైర్లు దాల తక్కువగా సాగుచేశారు. 17500 ఎకరాలలో ఆరుక, 6101 ఎకరాలలో వులవ వేశారు; ఇవన్నీ ఎందుకూ పనికిరాకుండా పొయ్యాయి. 1090 ఎకరాలలో వేరుశనగ సరే పెరకవలసిన అవసరమే లేకుండా పోయింది. 2425 ఎకరాలలో పొగాకు వేశారు. అనావృష్టి కారణంగా ముందు వచ్చిన ఆకురంగు రాకుండాపోయింది. అలస్యంగా వచ్చేఆకు బ్యారన్లవరకు పోబోదు. ఈ విధంగా గత సంవత్సరం అతివృష్టితో, ఈ సంవత్సరం అనావృష్టితో పొగాకు రైతులు దివాలాతీశారు.

వెనుకబడిన ప్రాంతాలలో కావలి, ఉదయగిరి, ఆత్మకూరు చేర్చారని; బ్యాక్‌వర్డ్ ఏరియా పథకంక్రింద 75 లక్షలు వస్తుందని, అభివృద్ధికార్యాలు అమలు జరుగుతాయనివుద్ఘోషిస్తారాము. అంతరాదు, 15 లక్షలైనావస్తారన్నారు. ఇప్పుడుఅదీ లేదంటున్నారు. మహాశూలం కాకతప్పలేదు. తెలంగాణా, రాయలసీమలలో ప్రభుత్వనిధులు ఖర్చుచేయలేక అధికార్లు సతమతమవుతుంటే; ఇక్కడ చేసిన పనులకు బిల్లులు, వుద్యోగులకు జీతాలు ఇవ్వలేక వుక్కిరిబిక్కిరవుతున్నాము.

ఎప్పుడూ ఒకవూళ్లో పండకపోయినా, ఇంకోవూళ్ళో పండేది. ఒకరైతుకు పండకపోయినా, ఇంకో రైతు కైనా పండేది. మాగాణిపైర్లుపోయినా, మెట్టపైర్లయినా వచ్చేవి. ఈ సంవత్సరం అంతా పూజ్యం, అందరూ దిక్కుతోచనిస్థితిలో పడినారు.

నెల్లూరు మునిసిపాలిటీవారి ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 83వ సెక్షనును అనుసరించి శే 8-1-1970 ది నెంబరు 400 గల తీర్మానములో నెల్లూరు మునిసిపాలిటీవారు మున్సిపల్ సరిహద్దులలోని ఇండ్లు మరియు స్థళములపై శేక రెండింటిమీదను మరియు వాణిజ్యస్థలములమీదను అనగా వ్యవసాయమునకు వుపయోగింపబడని స్థళములపైనను, సదరు చట్టములోని సెక్షను 81; మరియు 85 ననుసరించి ఆస్తివన్ను విధింపుటకు వుద్దేశించి సదరు వుద్దేశమును 81, (2) సెక్షను అనుసరించి పట్టణములోను, మరియు 22-1-1970 తేది ఆంధ్రపత్రికలోను ప్రకటించిన తేదిలగాయితు 30 రోజులలోపల పైవిధముగా విధింపబోవు ఆస్తివన్నులపై అక్షేపణలుగాని, మరియు సలహాలుగాని నెల్లూరు మున్సిపల్ రవుణాసిల్‌వారి విచారణకొరకు మున్సిపల్ సెక్రిటరీవారికి దాఖలుచేసికొనవచ్చునని ప్రకటించడమైనది.

పై నిర్ణయించిన గడువుకాలములోవల అందిన అక్షేపణలను, సలహాలను కౌన్సిలువారు విపులముగా పరిశీలించి 11-9-1970 తేది గల 213 వనెంబరు తీర్మానములో 1-10-70 లగాయితు, ఆస్తివన్ను విధింపు రేట్లను, ఆర్థసంవత్సరపు ప్రాతిపదికపై అమలులోకివచ్చునని నిశ్చయించివున్నారు. మరల గవర్నమెంటువారి నెంబరు 748 ఎం. ఎ. శే 19-9-1970 ది గల వుత్తర్వుమేరకు నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్‌వారు నెంబరు 329 శే 23-12-1970 ది లో సదరు వన్ను రేట్లను 1-4-1971 తేది నుండి అమలుజరుపునట్లు తీర్మానించినారు. కావున నెల్లూరు మున్సిపల్ ఏరియాలో ఆస్తివన్ను విధింపు ఆర్థసంవత్సరపు ప్రాతిపదికపై శే 1-4-1971 ది నుండి ఈ క్రింద చూపిన షెడ్యూలు ప్రకారము అమలులోకి వచ్చునని ఇందుమూలముగా తెలియజేయడమయినది.

I ★ కొంతభాగముగాని, పూర్తిభాగముగాని సొంతదారులచే స్వాధీనములోనున్న ఇండ్లపై విధించు గ్రేడువారి రేట్లవివరము:—

వరుస నెం.	ఇండ్లు వాటిననుసరించియుండు స్థలములమీద మరియు అ రెంటి మీద నికర మూలధనపు విలువ	ఆర్థసంవత్సరమునకు ప్రస్తుతమున్న మూల ధనపు విలువమీద వన్నురేటు	1-4-1971 తేది నుండి ఆర్థ సంవత్సర మునకు మూలధనపువిలువమీద విధించు వన్నురేటు శాతము
1.	రూ 5000/- వరకు	లేదు	నూటికి 0-35 పైసలు
2.	రూ 5000/- లకు మించి రూ 10000/- లోపు వరకు	లేదు	నూటికి 0-38 పైసలు
3.	రూ 10,000-/ లకు మించి రూ 30,000/- లోపు వరకు	లేదు	నూటికి 0-40 పైసలు
4.	రూ 30,000/- లకు మించి రూ 55,000/- లోపు వరకు	లేదు	నూటికి 0-45 పైసలు
5.	రూ 55,000/- లకు మించి రూ 1,00,000/- లకు పైన	లేదు	నూటికి 0-55 పైసలు
6.	రూ 1,00,000/- లకు పైన	లేదు	నూటికి 0-60 పైసలు

II కొంతభాగముగాని, పూర్తిభాగముగాని బాడుగకుయివ్వబడిన ఇండ్లు మరియు స్థలములపై విధించు గ్రేడువారి వన్నువివరం:

వరుస నెం	ఇండ్లు వాటిననుసరించియుండు స్థలములమీద లేక రెంటిపైననికర అద్దె విలుపైవిధించు వన్ను రేట్లు	ఆర్థసంవత్సరమునకు ప్రస్తుతమువున్న అద్దె విలుపై రేటు	1-4-1971 తేది నుండి ఆర్థసంవత్సరమునకు అద్దె విలువపై విధించు వన్నుశాతం
1	రు. 600/- లవరకు	14 ¼ శాతం	14-25 శాతం
2	రు. 600/- లకు మించి రు. 1200/- లోపువరకు	డిట్టో	14-5 శాతం
3	రు.1200/- లకు మించి రు.2400/- లోపువరకు	డిట్టో	15 శాతం
4	రు. 2400/- లకు పైన	డిట్టో	15-5 శాతం

III మూలధనపు విలువమీద మరియు అద్దెవిలువమీద 1-4-1971 నుండి విధింపబడు వన్నురేట్లయొక్క తరగతులవారి వివరం:

1	సాధారణ వసులకు విధింపబడు వన్ను	—	మొత్తమువన్నుమీద 26 శాతం
2	మంచినీటి సరఫరా మరియు మురుగునీటి కాల్వల వసులకు విధించు వన్ను	—	,, 25 శాతం
3	పాయిఖానా వగైరా పారిశుధ్య వసులకు విధించు వన్ను	—	,, 12 శాతం
4	విద్యుచ్ఛక్తి వసులకు విధించు వన్ను	—	,, 22 శాతం

IV విద్యా నిర్వహణకొరకు విధింపబడు వన్ను — మొత్తము వన్నుమీద 15 శాతం

V మురుగునీటి వన్ను, మరియు మంచినీటివన్ను 5 : 4 నిష్పత్తిలో కేటాయించబడును.

VI కట్టడములు లేక ఖాళీస్థలముల మూలధనము విలువ రూ. 400/- లవరకు మరియు సంవత్సర అద్దెవిలువ రూ 36/-వరకు వున్నవాటిపైన మున్సిపల్ కౌన్సిలువారిచే ఆస్తివన్నును మినహాయించబడును.

VII ఖాళీస్థలములు అనగా వ్యవసాయమునకు వుపయోగింపబడనివియు, ఇండ్ల ఆవరణములో వుండనట్టియు అగువాటిపై వాటి మూలధనపు విలువమీద ఆర్థసంవత్సరమునకు నూటికి 0-75 పైసలు ప్రకారము వన్ను విధించబడును.

పై వన్ను యీక్రింది తరగతుల రేట్లు ప్రకారం వుండును.

వరుస నెం.	ప్రస్తుతమున్నవన్ను మూలధనమువిలువపై ప్రతి ఆర్థసంవత్సరమునకు		1-4-1971 తేది నుండి ఆర్థసంవత్సరమువకుమూలధనము విలువపైవిధించబడువన్ను
1.	సాధారణ వసులకు విధింపబడు వన్ను	1/4%	1/4 %
2.	మంచినీటిసరఫరా మరియు మురుగునీటి కాల్వల వసులకు విధించు వన్ను	1/4%	1/4 %
3.	పాయిఖానా వగైరా పారిశుధ్యవసులకు విధించువన్ను	1/16%	1/16 %
4.	విద్యావసులకు విధించు వన్ను	1/8%	1/8 %
5.	విద్యుచ్ఛక్తి వసులకు విధించువన్ను	1/16%	1/16 %
	మొత్తము—	0-75%	0-75 %

VIII లోకల్ లైబ్రరీ చట్టము 1960 ప్రకారము, ఆస్తివన్నుపై ప్రతిరూపాయకు రూ 0-04 పైసలుచొప్పున గ్రంథాలయివన్ను విధించబడును.

IX ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియా సర్‌చార్జి చట్టము 1958 ప్రకారము భవనములపై విధించిన ఆస్తివన్నుపై సర్‌చార్జి విధించబడును.

మునిసిపల్ ఆఫీసు,
నెల్లూరు.
తే 30—12—1970

యస్. రామశాస్త్రులు నాయుడు,
కమిషనరు
నెల్లూరు మునిసిపాలిటి.

సి ఐలెండ్ కౌట్ల (4వ పేజీకొరవ)

ఎరువులు, వాటి వాడకము

పేడఎరువు తోలడం చాల అవసరం. సాధారణంగా 10 టన్నులు (20 బండ్లు) ఎరువు తోలించారు గొర్రెలను కట్టివేయడం కూడా జరగుతుంది. కనీసం ఎకరాకు ఐదుటన్నుల రైనా ఎరువు దుక్కిలో తోలాలి. దీనికితోడు అమ్మోనియం సల్ఫేటు, యూరియా రూపాల్లో 20 పౌన్డ నత్రజని; 30 పౌన్డ ఫాస్పేటు; 50 పౌన్డ పొటాషు వేయాలి. ఎమ్మిగనూరు ప్రాంతంలో కొందరు రైతులు 50 కిలోల డై అమ్మోనియంఫాస్పేటు, 25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ దుక్కిలో వేశారు. నాలుగైదువారాల పైరైనతర్వాత 20 పౌన్డ నత్రజని వేయాలి. ఈ నత్రజనిని మొక్కలకు దూరంగా, వేరుకు అందేటట్టు చేయాలి. రెండుమూడాకుల పైరప్పుడు, అంతే పూతకు వచ్చినప్పుడు 40 పౌన్డ నత్రజని, 25 పౌన్డ పొటాషు వేయాలి. కొందరురైతులు మరోనెలతర్వాత ఇంకో 20 పౌన్డు నత్రజని వేయడంకద్దు. తెగుళ్ల నివారణ మందులతోపాటు, 200 లీటర్ల నీటిలో 2 కిలోల యూరియా కలిపి స్ప్రే చేయించడం మంచిది. అంతే ఈ స్ప్రేయింగు కాయలు తొడిగే ఒప్పుడు చేయించాలన్నమాట. సాధారణంగా మొత్తం 80 పౌన్డ నత్రజని (అంతే 200 కె. జి. ల సల్ఫేటుకాని, 100 కె. జి. ల యూరియాకాని) వేస్తారు; ఎమ్మిగనూరు రైతులు 120 పౌన్డవరకు వేయడంజరిగింది. పొటాష్ వేసినందువల్ల, మొక్క నత్రజనిని పూర్తిగా స్వీకరించుటకు దోహదకారి అవుతుంది; చీడలు, తెగుళ్లకు నిరోధకంగా కూడా వుంటుంది.

అంతర్‌కృషి

విత్తిన మూడువారాలతర్వాత త్రవ్వి కలుపు తీసివేయాలి. త్రవ్వినతర్వాత ఒక వారంరోజులు ఆరనిచ్చి, పోదెలువేయాలి. ఏడవవారంలో మరోసారి త్రవ్వకం జరగాలి. అప్పటికి మొక్కలు పోదెమధ్యకు వచ్చేయాలి. తొమ్మిది పదివారాలతర్వాత మొక్క బలంగావుంటే, పోదెలు బాగ ఎక్కత్రోయాలి. తర్వాత అంతర్‌కృషి అంటూ ఇంకేమీ అవసరంలేదు.

సాధారణంగా 100, 110 రోజుల తర్వాత మొక్క ఎదగడం నిల్చిపోతుంది. అట్లా నిల్చిపోకుండ యేవుగావస్తూ, నాలుగు అడుగుల ఎత్తుకు చెరుకున్న తర్వాత తలలు కోసివేయాలి. దానివల్ల కాయలు పెద్దవికావడం, త్వరగా పక్వానికి రావడం జరుగుతుంది.

సీతితడులు

వివిధ దశలలో తగినంత పదును వుండడంమీదనే దిగుబడి ఆధారపడి వుంటుంది. ఎంతనీరుకావాలి, ఎన్నితడులు ఎప్పుడెప్పుడు కావాలి అనేది నేల స్వభావాన్నిబట్టి నిర్ణయించుకోవలసివుంటుంది. ఎమ్మిగనూరు అనుభవాన్నిబట్టి ఒక్క క్యూసెక్కునీరు నూరు ఎకరాలకు సరిపోతుంది. విత్తనం వేసేరోజు, తర్వాతిరోజు పోదెలు మునిగేటట్లు నీరుపెట్టాలి. నాలుగోరోజో, ఐదోరోజో ఇంకోతడి అవసరం. తర్వాత మూడు వారాలవరకు నీరు అవసరం వుండకపోవచ్చు. రసాయనిక ఎరువులు వేసినప్పుడు, పూత పిందె కాయ దశల్లో నేల ఆరకుండా జాగ్రత్తపడాలి. సాయంత్రంకూడా మొక్క వాడుముఖంలో వుంటే నీరు అవసరమనేది గుర్తించాలి. నీరు నిల్వ లేకుండామాత్రం పోయేమార్గం చూడాలి. అవసరాన్ని గమనించి తడులు పెట్టుకుంటే చెట్టు బాగ ఎదుగుతుంది, కాయలూ ఎక్కువగాకాస్తాయి.

సస్యరక్షణ

సి ఐలెండ్ కాటన్ సేద్యంలో సస్యరక్షణకు మించిన ప్రధానాంశంలేదు. ఎవరైతే సకాలంలో సక్రమంగా సస్యరక్షణ చర్యలు తీసుకుంటారో, ఆ రైతులు ఎక్కువ ఫలితం పొందగలుగుతున్నారు. చెట్టు శైశవంగా వున్నప్పటినుండి కాయదశ వరకు అనేకమైన తెగుళ్ళు, చీడలు ఆశిస్తాయి; పైరును ధ్వంసంచేస్తాయి. అందువల్ల ఎప్పటికప్పుడు స్ప్రేయింగులుయిప్పించాలి. సస్యరక్షణకు ఎప్పటెప్పుడు వీపీమందులు ఎంతెంత కొట్టవలసింది దిగువ పట్టికలో వివరిస్తున్నాము–

పైరుదశ	మందులు	మందు పరిమాణం	ఎకరాలో స్ప్రేచేయవలసినద్రవం
1. 20 వ రోజుతర్వాత	రోగార్ శైక మెటసి స్టాక్‌ఫ్లేకడిమిక్రాన్, లేక ఎకాటిన్	75 మి. గ్రా.	100 లీటర్లు
2. 40 వ రోజుతర్వాత	ఎండ్రిన్, స్టెప్టో సైక్లిన్	200 మి గ్రా + 3 గ్రాములు	,,
3. 55 వ రోజుతర్వాత	సెవిన్ 10%	12 కె. జి. లు	—
4. 70 వ రోజుతర్వాత	మెటాసిడ్ బ్లయిటాక్స్	800 మి. గ్రా + 500 గ్రాములు	150 లీటర్లు
5. 80 వ రోజుతర్వాత	ఎండ్రిన్ ప్లానోఫిక్స్	500 మి. గ్రా + 50 మి. గ్రాములు	200 లీటర్లు
6. 90 వ రోజుతర్వాత	రోగార్ + గెయ్‌గీ	250 మి. గ్రా.	,,
7. 100వ రోజుతర్వాత	సెవిడస్ట్	15 కె. జి. లు	—
8. 115వ రోజుతర్వాత	పెరాథియాన్ + హెక్సాథియాన్ + ప్లానోఫిక్స్	200 మి. గ్రా + 5 గ్రా + 50 మి గ్రా.	200 లీటర్లు
9. 125వ రోజుతర్వాత	ఎండ్రిన్ + డిడిటి 50%	500 మి. గ్రా. + 1000 గ్రాములు	,,
10. 140వ రోజుతర్వాత	ఫొల్టి డెర్టిన్	20 కె. జి. లు	—
11. 150వ రోజుతర్వాత	ఫొల్టి డెర్టిన్	1600 మి. గ్రా.	250 లీటర్లు
12. 165వ రోజుతర్వాత	ఎండ్రిన్	500 మి. గ్రా.	,,

సి ఐలెండ్ కాటన్ మొలిచిన 35, 45 రోజులనుండి మొగ్గతొడగడం ప్రారంభమవుతుంది. ఈ మొగ్గలకాలం 19రోజులు; తర్వాత పిందెలకాలం 55 రోజులు. మొదట వచ్చిన మొగ్గలు పిందెలుతొడిగి కాయలై 110 రోజులకు పగిలి నూదివస్తుంది. తర్వాత 60 రోజులు కోతకు దూది వుంటుంది. జూలైలో నాటినపైరు అక్టోబరులో దూదితీయడం ప్రారంభమై డిసెంబరువరకు వుంటుంది. మంచిపైరైతే కాయలుండే కొమ్మలు పదిపన్నెండువుంటాయి; ఒక్కో కొమ్మ వీడుమొదలు తొమ్మిది కాయల వరకు తొడుగుతుంది. ఒక్కో దూదికాయ బరువు మూడుగ్రాములుంటుంది. అడుగువాటిలో దూది నాణ్యమైన నూలునిస్తుంది. సారవంతమైన భూములలోఅయితే, ఒక్కో కాయలో 21గింజలుంటాయి. మామూలుగా 15 గింజలే వుండాయి. ప్రతి మొక్క 20 మంది కాయలనుకాని ఇవ్వగలిగితే, 30 వేల మొక్కలుగల ఎకరాలో దిగుబడి 1000 కిలోలు వుంటుంది. దీన్ని రెండు పళ్లే పైరు అంటారు. సాధారణంగా దూది కోతకు ఆరేడుసార్లు వస్తుంది. మొదటి కోతలో అంతగావుండదు; రెండు మూడు కోతల్లో ఎక్కువగావస్తుంది.

విచ్చిన పత్తి కాయలను (కాపాస్) చల్లగా వుండేటప్పుడు కోయడం మంచిది. కాయలను శుభ్రంగా కోయాలి; మరకలు, దుమ్ము ధూళి కలిస్తే ధర తగ్గిపోతుంది. కోసిన కాయలను ఎండలో పెట్టకూడదు; పొడిగావుండే నీడలోవుంచి, కప్పిపెట్టాలి. మంచి నాణ్యత కలిగిన ఒక ఘనపుటడుగు కాయలు సాధారణంగా 6 కె. జి. లు వుంటాయి.

మార్కెట్

అమ్మడానికిముందు కాపాలను గ్రేడింగ్ చేయాలి. మరకలు గిరకలు వుండేవాటిని గట్టివాటిని వేరుచేయాలి. కాపాలను 150–175 కిలోలకు మించకుండా బోరాలుగా కట్టాలి. బోరాలను అణచకూడదు; అణిస్తే నాణ్యతపోతుంది. అదోని దగ్గర వున్నది కాబట్టి, ఎమ్మిగనూరు సీఐలెండ్‌కాటన్ పత్తి రైతులకు మార్కెట్ ఇబ్బందిలేదు. మైసూరులో అట్లాకాదు; అంతా చేర్చి, జిన్నింగ్ గిన్నింగ్ జరిగి, దూది వేలం వేయబడుతుంది. ఎమ్మిగనూరుకు కొంతమంది మిల్లులవారు వస్తారు; కాపాలనే కొంటారు; వారు వాటిని మళ్ళీ గ్రేడింగ్‌చేస్తారు. ఈ విధంగా తన క్వాలిటీనింబ్టి రైతు తన పత్తికి ధర పొందకుంటాడు.

దీనికి మార్కెట్ సౌకర్యం చాల అవసరం. సాగును విస్తరింపజేసినా, వున్నది పోయేట్టుచేసినా మార్కెటే. అందులో సీ ఐలెండు కాటన్ వంటి సున్నితమైన, కష్టసాధ్యమైన పైరువిషయంలో ప్రత్యేక శ్రద్ధ వ్యవర్తికంకావాలి. కేరళ,మైసూరుల లోను; ఆంధ్ర మధ్య ఆంధ్రలోను ఈ పత్తి సాగు ముందుకు పోలేకపోయిందంటే, మార్కెట్‌సౌకర్యం లేకపోవడమేకారణం. దేశంలో ఈ పత్తి వుత్పత్తి చాలతక్కువ. అదీకాక మిల్లువాళ్లు నాణ్యమైన విదేశపత్తిని ప్రభుత్వంద్వారా దిగుమతి చేసుకుంటున్నారు. అందువల్ల ఇక్కడ వుత్పత్తిఅయ్యే పత్తిని కొనడంలో పోటీలేకుండాపోయింది. తగినంత వుత్పత్తి జరిగేవరకు, సాగు విస్తరణకు దోహదకరంగా, రైతుకు ఆకర్షణీయమైన సౌకర్యాలు కల్గించడం అవసరం. ప్రస్తుతంవున్న 2 కోట్ల ఎకరాల పత్తిసాగులో, 2–2½ లక్షల ఎకరాలలో ఈ పత్తినిగాని పండించగలిగితే, ప్రస్తుతవు కొరత తీరడమేకాక, 90 కోట్ల మేరకు విదేశీ మారకద్రవ్యంమిగులుతుంది. రైతుకు ఆకర్షణలుకల్గిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో ఈ పత్తి విస్తరణకు ఎంతో అవకాశం వుంది.

భర్చు, ఆదాయం

గ్రేడింగు చేయబడిన కాపాలధర గత ఆరేళ్ళలో ఎమ్మిగనూరులో ఈ విధంగా వుణ్ణింది :

1963 – 64	క్వింటాల్	రూ 220
1964 – 65	,,	రూ 230
1965 – 66	,,	రూ 235
1966 – 67	,,	రూ 310
1967 – 68	,,	రూ 375
1968 – 69	,,	రూ 330

వ్యవసాయ ఖర్చులు అయా ప్రాంతాలనుబట్టి మారుతుంది. మైసూరులో వర్షాధారపు సాగుకు ఎకరాకు రూ 400 లు అయింది. ఎమ్మిగనూరువంటి సాంద్ర పద్ధతుల్లో సాగుచేయబడిన ప్రదేశాల్లో ఎకరాకు వెయ్యిరూపాయలైంది. సాధారణంగా ఎరువులకు రూ 350, సస్యరక్షణకు రూ 350, దూది కోత గ్రేడింగుకు రూ 200 అవుతుంది. ఇవిగాక అడపనంగా సేద్యపు ఖర్చులుంటాయి. ఎకరాకు 6 క్వింటాలుల ఫలితంవచ్చి, క్వింటాల్ రూ 350 లు అమ్మితే, మొత్తం రాబడి రూ 2000 లకు పైగా వుంటుంది.

——

లోకవృత్తం

(3వ పేజీకొరవ)

మేకాపుల బృందంలో ఈయన ముఖ్యుడు. ఈబృందం కృషిఫలితంగా రష్యాలో రాజ్యాధికార్ధ పోకడలను ప్రశ్నించేవారిని (కార్మిక-కర్షక శ్రేయం అనే పరిధిలోనే) కారుణ్యంలోమాచే పరిస్థితి వస్తుందేమో మాడవలసివున్నది.

* * *

ఈ రష్యా తన సైబీరియా అభివృద్ధిలో జపాన్‌సాయాన్ని కోరిన సంగతి పాఠకులకు పరిచయమేగదా! జపాన్, జపాన్‌లో తలయెత్తే మిలిటరీకత్వాన్ని రష్యా గమనించకపోలేదు.

అందువలన చైనాకు కొత్తగా రష్యా ఒక విజ్ఞప్తిని పంపింది. దాని సారాంశం: 'మనం వైరివుంచే, మన రాజ్యాలకంటె ఎంతోదిన్నదైన ఒకరాజ్యం, మనకంటె భిన్నమైన పంథాలో నడిచే ఒక రాజ్యం మిలిటరీ ప్రాభవం సంపాదించి ఆసియాలో మన ప్రాభవాన్ని సవాల్ చేస్తుంచే, మనకు తలవంపులుకాదా? బాగాఆలోచించుకోండి. ఇంతటనైనా మనం కాస్త సర్దుకుని నడుచుకుందాం.'

* * *

పై విజ్ఞప్తికి సమాధానం రావడానికి కొంతసమయం పడుతుంది. ఈలోగా ఇది గమనించండి. చైనా మనకందించిన నూత్న సంవత్సర కానుకలివిగో: 1) రష్యా-అమెరికాలనే పెద్దరాజ్యాలను ఎదిరిస్తాం 2) జపాన్ మిలిటరీతత్వాన్ని విరోధిస్తాం 3) కొరియా, లావోస్, వీత్‌నాం కమ్యూనిస్టుపార్టీలను బలపరుస్తాం 4) పరిశ్రమలను వృద్ధిచేస్తాం. టెక్నాలజీని, బాగా వినియోగించి నాల్గవ పంచవర్షప్రణాళికను అమలుపరుస్తాం 5) అవకాశ వాదులను నిర్మూలించి కమ్యూనిస్టుపార్టీ– ప్రజలమధ్య గాఢమైనప్రేమను పెంచుతాం 6) మావో అభిప్రాయాలను మరింత బలపరుస్తాం, కార్మిక నియంతృత్వాన్ని స్థిరపరుస్తాం, ఆర్మీ పరిశీలనక్రింద ప్రజలను వీకోన్ముఖంగా నడిపిస్తాం. 7) ఇప్పటికే చైనా పెద్దరాజ్యమైనా, అది ఇంకా పెద్దరాజ్యమైనా 'పెద్దరికం' చూపదు. ఎప్పటికీ చూపదు.

——

వాణిశ్రీ వాగ్దానం

(3 వ పేజీ కొరవ)

హైస్కూలు స్టడీస్ పూర్తిగాకుండానే సినిమాల్లో చేరాను. తెలుగు, తమిళ, మలయాళచిత్రాల్లో అనేక పాత్రల్లో నటించే అవకాశం లభించింది. ఆర్థిక పరిస్థితులే నా చదువుని విరమింపజేసాయి. అప్పుడప్పుడూ నా చదువులేని పరిస్థితి బాధాకరం వచ్చేది. మోపూరువాళ్ళు అడిగినప్పుడు నా జీవితచరిత్ర గుర్తుకువచ్చింది. ఆర్థికంగా కొంత సాయపడేందుకు నరేనన్నాను. హైస్కూలు భవనాన్ని నిర్మించి తర్వాత కాలేజికి కృషిచేసినా నేను నా చేతనైనసాయం చేస్తాను. పైగా నేను ఈ జిల్లాకు చెందినదాన్ని: ఇలాంటి సహాయం చేయడం నా విధి, ధర్మంకూడా. మీకు నా ధన్యవాదాలు- అంటూ ముగించింది.

ఆర్. ఎల్. రెడ్డిగారు మాట్లాడుతూ– కుమారి వాణిశ్రీని దిరంతివి వాణిశ్రీ అని నేను అప్యాయంగా పిలుస్తా. వాణిశ్రీ అభ్యర్థనమీద వచ్చాను–(అంతే వాణిశ్రీ తనను ప్రత్యేకంగా అభ్యర్థించిందనే అత్మసంతృప్తితోపాటు, ఈ సభకు సంబంధించిన ఇతరెవరూ అభ్యర్థించలేదనేకొరతను ధ్వనిస్తున్నారా ఏమి? ఇలాంటి విషయాల్లో ఆర్. ఎల్. రెడ్డిగారు బాలా పట్టింపులుంటే మనిషి) వాణిశ్రీ వదృశ్రీ కావాలని ఆశీర్వదిస్తున్నాను–అంటూ ముగించారు.

మంత్రి సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ– గ్రామందూతకుండా, గ్రామగూర్చి తెల్సుకోకుండా ఇంత పెద్దసహాయం చేసిందుకు వాణిశ్రీ అభినందనీయురాలు. అమె కష్టపడి సంపాదించింది. సినిరంగంలో కష్టపడి పైకివచ్చింది. అమెది కష్టార్జితం. ఇలాంటి మంచికార్యాలకు కొంతభాగాన్ని వుపయోగించడం చాలా ప్రశంసనీయం. నెల్లూరుజిల్లాలో ఎంతో మంది దాతలున్నారు గ్రామస్థులు కొంతశ్రమదానం చేస్తారు. ఇవి అందనా మొత్తంలో కొంతవస్తుంది. అందువల్ల మీకు హైస్కూలు భవనంతో పాటు పరిశుభ్రమైన పరిసరాలుకూడా ఏర్పడుతాయి. కనుపూరు కాల్వకూడా త్వరలో పూర్తి కావచ్చు. నెల్లూరుతాలూకాలో ముల్లపూడి పిన్నా 'బిగ్గెస్ట్' విరియా ఉత్సాహంతో దానంచేయడం చాలామంది. కుమారి వాణిశ్రీ యింకా పైపైవచ్చి ఎక్కువగా సంపాదించి యింకా ఇలాంటి సత్కార్యాలు ఎన్నో చేయాలి–అని ముగించారు.

ఏ. వి. మాజీ చేర్మెన్ వల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ–ఈ హైస్కూలు నిర్మాణానికి నేనేమి చేయగలిగినవాణ్ణికాను. సంజీవరెడ్డిలాగా నేనేమి మాటలు ఇవ్వలేను. అధికారం వుండాలిగా అందుకైనా మరి? అందరూ కలిసి నన్ను దించేశారు కాబట్టి నేనేమి చేయలేని పరిస్థితిలో వున్నాను. జరుగుతుంటే చూది అనందించాల్సిందే–అంటూ ఎన్.సి. నర్మ గర్భమైన చమత్కారాలు విసిరారు.

శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి వగైరాలుకూడా మాట్లాడారు. త్వరలో భవన నిర్మాణం పూర్తవుతుందని ఆశిస్తున్నాము.

—మా. వి.

——

పంచాంగం

మకరసంక్రాంతి ప్రవేశం

1971 జనవరి 14 తేది పుష్య అసిత తదియ గురువార ఉత్తరాభాద్రా నక్షత్రయుక్త వ్యతీపాత పుణ్యకాలం గం. 3–8 ని. లకు రవి మకరప్రవేశం. ప్రవేశాది మొదలు ఉత్తరాయణ పుణ్యకాలము స్నానదాన తర్పణాదులు అవరించువరకును.

వర్షసూచితం

జనవరి 9 తేది మొదలు 26 తేదిలోగా అకస్మాత్వర్షసూచన.

జనవరి తిథులు

9. శని త్రయోదశి సా. 5–38 గం. వ.
10. ఆది చతుర్దశి సా. 5–46 గం. వ.
11. సోమ పూర్ణిమ రా. 6–24 గం. వ.
12. మంగళ బహుళపాడ్యమి రా. 7–27 గం. వ.
13. బుధ విదియ రా. 8–58 గం. వ. భోగి
14. గురు తదియ రా. 10–35 గం. వ. సంక్రాంతి
15. శుక్ర చవితి రా. 12–30 గం. వ. కనుమ

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

——

భీమవరం డి॥ ము॥ కోర్టులో

O. S. No. 96 of 70

మొలుగు రమణాధాచార్యులు —వాది.
1. చిదంబాడ లక్ష్మీనాథరావు, 2 కదం వాడ సత్యవతిదేవి —ప్రతివాదులు.

పై నెంబరు వాదిపేరను ప్రతివాదులు వ్రాయించి యిచ్చిన ప్రామిసరీనోటునుబట్టి రూ. 949–00 లకు దావా చేసినా దిన దావాలో ప్రతివాదులకు సమన్లు నిమిత్తం 25–1–71 తేదికి వాయిదావేసినారు. ఆ తేదీని పగలు 11 గంటలకు హైకోర్టువారి యెదుట హాజరై మీ పక్షమున అక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీపరోక్షములో తీర్మానింపబడును.

—కె. సుబ్రహ్మణ్యం, అడ్వకేటు.

చిత్ర జగత్

కొలను బ్రహ్మానందరావు

★ బి. ఎ. సుబ్బారావు పార్టీ
★ యావద్భారతదేశానికి ప్రాకుతున్న 'శ్రీదేవి' పద్మనాభరావు
★ మనిషి మంచితనం, నాలుక తియ్యదనం తో ఎం. ఎస్. రెడ్డి సాధన
★ శోభన్ బాబు కు ఫారిన్ కారు
★ రద్దు లో కూడా ఆంధ్రే ముందటిది!

బి. ఎ. సుబ్బారావు పార్టీ

1970 సంవత్సరం యింకో రెండు రోజులకు అంతమవుతుందనగా డైరెక్టర్ బి. ఎ. సుబ్బారావు, ఆయన దర్శకత్వం వహిస్తున్న లక్ష్మీకళాచిత్రవారి ఆఫీసులో పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేసి బ్రహ్మాండమైన 'పార్టీ' యిచ్చారు. విందులో వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ రెండూ వున్నాయ్. పత్రికలవారికి లక్ష్మీకళాచిత్ర నిర్మాత కొట్ల వెంకట్రామయ్యను పరిచయం చేశారు బి. ఎ. ఎస్. ఈ నిర్మాత పశ్చిమగోదావరిజిల్లా పెనుగొండ వాస్తవ్యులు. అక్కడ చాలా వ్యాపారాలున్నాయి–సంపన్నులు. ఏవో పరిస్థితుల ప్రాబల్యంవల్లనే ఈ సినిమా రంగంలోకి వచ్చారని, సినిమాను గురించి వారికేమీ తెలియదనీ, నిర్మాణ బాధ్యతలన్నీ తనపైనే వేసుకున్నాననీ, దీని విజయానికికూడా పూర్తి బాధ్యత తనదే నని బి. ఎ. సుబ్బారావు అన్నారు.

తాను ఈ పరిశ్రమలోకి వచ్చిన దగ్గర్నుంచీ పత్రికలవారు బాగా సహకరించారనీ, వారందరినీ ఒక పార్టీకి ఆహ్వానించి తన ప్రేమను వెల్లడించుకోవాలనే చిరకాల వాంఛ యీనాడు వెంకట్రామయ్యగారివల్ల నెరవేరిందని సుబ్బారావుగారన్నారు. ఇంతటి మంచినిర్మాత దొరకటంకూడా తన అదృష్టమేనన్నారు. రామారావు, వాణిశ్రీలు హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం పన్నెండు రీళ్ళకు పైగానే అయింది.

హిందీలో 'శ్రీదేవి'

'బావమరదళ్లు' చిత్రానికి దర్శకుడు, నిర్మాత అయిన కావలి వాస్తవ్యులు వి. ఎ. పద్మనాభరావు బి. ఎస్. నారాయణ దర్శకత్వం వహించిన 'శ్రీదేవి' చిత్రానికి కథను రాశారు. అసలు యీ కథను ఆయనే తెరకెక్కించాలనుకున్నారుగాని, ఆ రోజుల్లో వీలుకాక బి. ఎస్. నారాయణకిచ్చేశారు. ఈమధ్య ఈ చిత్రం విడుదలై బాగా డబ్బు తెచ్చిపెట్టింది. కొత్త డిస్ట్రిబ్యూటర్లుకూడా ఈ చిత్రంతో నిలబడ్డారు. ఇప్పుడాకథను తమిళంలోను, హిందీలోను కూడా చిత్రించబోతున్నారు. ఈ విధంగా నైనా పద్మనాభరావు యావద్భారత దేశానికి ప్రాకుతున్నందుకు అభినందించాలి.

ఎం. ఎస్. రెడ్డి సాధన

నిర్మాత ఎం. ఎస్. రెడ్డి నిర్మించిన 'శ్రీకృష్ణవిజయము' చిత్రం ఈ నెల 11 వ తేదీన విడుదలకాబోతోంది. ఈ 5 వ తేదీ సాయంకాలం ఆయన పత్రికాప్రతినిధులను న్యూ వుడ్‌లాండ్స్ హోటల్‌లో సమావేశపరచి విందుభోజనాలు పెట్టి, రాత్రికి తన చిత్రాన్ని చూపించబోతున్నారు. చిత్రాన్ని చూచిన తర్వాత అభిప్రాయాన్ని తెలియచేస్తారు.

అయితే– 'ఇదేమంత పెద్దవిషయమని ముందుగా రాస్తున్నావు?' అంటారేమో! ఎం. ఎస్. రెడ్డి ఈ చిత్ర నిర్మాణాన్ని తల పెట్టటంలోనే పెద్దబరువును మోయాల్సి వచ్చింది. 'పాండవవనవాసం' చిత్రం కన్నా పెద్ద తారాగణం యీ చిత్రంలో వుంది. ఇంతమంది పెద్దతారలను ఒక చిత్రంలో పెట్టుకుని, వారందరి కాల్‌షీట్లను పొంది చిత్రాన్ని పూర్తిచేయటం గొప్ప విశేషం. అందులోనూ తొమ్మిదినెలలలో ఇంతటి భారీ నిర్మాణాన్ని రెడ్డిగారు పూర్తి చేయగలిగారంటే – అది కేవలం డబ్బు మాత్రమే చేయగలిగే పనికాదు. మనిషికి మంచితనం, నాలుక తియ్యదనంకూడా సమపాళ్లల్లో వుంటేనే వీలవుతుంది. ఈ రెండూ ఆయనకున్నాయి గాబట్టే ఈ చిత్రం యింత త్వరగా పూర్తికాగలిగింది.

ఆయన నిర్మాణ కార్యక్రమాలను మొదటినుంచీ చూస్తున్నానేను. చిత్రానికి అయ్యే ఖర్చు విషయంలో ఎక్కడా వెనుకంజ వేయలేదనిపించింది. కళాదర్శకుడు గోఖలే, రచయిత పింగళి నాగేంద్రరావు, దర్శకుడు కమలాకర కామేశ్వరరావుల 'యూనిట్' ఈ చిత్రానికి వన్నె తెస్తుందనే నా నమ్మకం!

ఇంతకూ–తినబోతూ రుచిచూట్టం దేనికి?

శోభన్‌బాబూ కొత్తకారు!

శోభన్‌బాబు కేవలం అదృష్టవంతుడేం కాదు. స్వయంశక్తితో ఒక్కొక్క మెట్టే ఎక్కి నేటికి యీ స్థితికి వచ్చాడు. అయితే యిందులోనూ 'అదృష్టదేవత' వరించిందనేది ఒక సెంటిమెంట్–నమ్మకం.

ఇంతకన్నా అదృష్టమేమంటే – అతను మొన్నీమధ్య ఒక ఫారిన్‌కారు కొన్నాడు. అయితే సినిమాతారలు ఫారిన్ కారు కొనటం గొప్పవిశేషమేంకాదు. ఇక్కడ చాలామందికి ఉన్నాయి. శోభన్‌బాబు అదృష్టం ఎక్కడుందంటే–ఆ ఫారిన్‌కారు చౌకగా దొరకటం!

ఇకమీదట సబ్సిడీలేదు!

సినిమా పరిశ్రమాభివృద్ధికి ఆంధ్ర ప్రభుత్వమే మొట్టమొదటిసారిగా కొన్ని సౌకర్యాలను కలిగించింది. ఈ పథకాన్ని చాలారాష్ట్రాలు అమల్లో పెట్టాయికూడా. కాని పెట్టిన తర్వాత తీసేసే రాష్ట్రాల్లో మొట్టమొదటిదికూడా ఆంధ్రప్రభుత్వమే. ఈమధ్య మైసూరు రాష్ట్రం యూనైవేల సబ్సిడీ తీసేస్తానంది కాని మళ్ళీ ఒక సంవత్సరం పొడిగించింది. ఆంధ్రప్రభుత్వం మాత్రం ఈ సంవత్సరంనుంచే యూనైవేల సబ్సిడీ పథకాన్ని నిలిపివేయటానికి మంత్రివర్గం తీర్మానించింది.

—కొరవ 10 వ పేజీలో

విజయవాడ ఎ.1 సబ్‌కోర్టులో
O.S. 208 of 69 E.P 290 of 70

గోగినేని చిత్తరంజన్‌రావు —వాది.
1. కంభంపాటి లక్ష్మీనరసమ్మ, 2. కంభంపాటి విశ్వేశ్వరరావు—ప్రతివాదులు.

ఈ నెంబరు ప్రతివాదుల తాలూకు ఈ దిగువ షెడ్యూలుదాఖలా హామీ స్థిరాస్తి 1-2-1971 తేదిన ఉ. 10 గం. లగాయతు పైకోర్టువారియెదుట వేలం వేయబడును.

కృష్ణా డి॥ విజయవాడ సబ్‌రిజిష్ట్రారు యిలాకా విజయవాడ సూర్యారావుపేటలో ప్రతివాదుల తాలూకు వేలంకావలసిన హామీ ఆస్తి వివరము: విజయవాడ మునిసిపల్ నెం. 22, రివిన్యూ వార్డు నెం. 9, బ్లాకు 18, NTS నెం. 9/777, డోర్ నెం. 26ఎ/518 గల స్థలం దానామేరకు హద్దులు: [తూ] యార్లగడ్డ వరప్రసాదరావు స్థలము [ద] మునిసిపల్‌రోడ్డు [ప] మునిసిపల్‌రోడ్డు [ఉ] వ్యాబ్రగడ్డ మాధవరావు వగైరా స్థలం ఈ హద్దులమధ్య 1331 చ॥ గ॥ స్థలమున్ను, ఇందుకు సరియైన 1112-461 చ॥ మీ॥ గల స్థలమున్ను, ఇందులో కట్టబడిన దాబామేడ ఇందుకు సంబంధించిన తలుపులు, దర్వాజాలు, కిటికీలు అలమరలు, పంపులు, లైటింగులు, అనగా కరెంటు ఫిటింగ్సు వగైరా యావద్విశిష్టమైన సామాను, వాది వేసిన కిమ్మత్తు రూ. 20000 లు, అమీనా వేసిన కిమ్మత్తు రూ. 50000 లు.

—ఎ. యస్. రామారావు, అడ్వకేటు

అమలాపురం డి॥ము॥ కోర్టులో
E. P. 2 of 70 O. S. 131 of 69

పెన్మెత్స గోపాలరాజుగారు సాకిన్ అమలాపురం —వాది
నల్లారెడ్డి నాయుడుగారు సా॥ అమలాపురం —ప్రతివాది

పై డిక్రీబాకీకి ప్రతివాది తాలూకు యీ దిగువ షెడ్యూలు ఆస్తి 18-1-71 తేది ఉదయం 11 గంటలు లగాయతు పై కోర్టువారియెదుట వేలం వేయబడును గనుక పాటదారులు పాడుకోవచ్చును.

షెడ్యూలు: తూర్పుగోదావరి డి. అమలాపురం సబ్ డి. అమలాపురం గ్రామం తాలూకు 1. జిరాయితీ పల్లం రివిజను సర్వే నెం. 181/1, పూరా యు 0-97 ట్లు 3925-45 చ. మీ. (2) డిటో డిటో సర్వే నెం. 181/3 పూరా యు 0-61 ట్లు 2468-58 చ. మీ. (3) డిటో మెరక సర్వే నెం 182/2 రు. పూరా యు 7-69 ట్లు, హె. 3 11+20-56 చ. మీ. యిందుల పెంకుటి బంగళా (4) డిటో పల్లం సర్వే నెం. 196/14, పూరా యు 0-31 ట్లు 1254-53 చ. మీ. (5) డిటో డిటో సర్వే నెం 376/3 రు. పూరా యు 0-93 ట్లు 3763-58 చ. మీ. సదరు ఆయకు ప్రహరీలున్ను, అందలి నానాఫలవృక్షములుసహా.

—జయంతి సత్యనారాయణమూర్తి, వాది అడ్వకేటు.

విజయవాడ
2-వ అ॥ సబ్ కోర్టులో
O S. No 165 of 1970

శృంగవరపు రామబ్రహ్మం —వాది.
7. దుగ్గిరాల కమలమ్మ w/o శివరామకృష్ణయ్య 8. దుగ్గిరాల గౌరీరాణి D.o డిటో 9. దుగ్గిరాల వెంకటరత్న కిషోర్ 10. దుగ్గిరాల రవికుమార్ 9, 10 మైనర్లు గా॥ తల్లి దుగ్గిరాల కమలమ్మ సా॥ రామకోటి, గుడివాడ తాలూకా.

—7 నుంచి 10 ప్రతివాదులు.

ప్రాంశరినోటునుబట్టి వాది దాఖలు చేసిన పై నెంబరులో దావా 7 నుంచి 10 ప్రతివాదులకు దావా నోటీసు నిమిత్తం 28-1-71 తేదికి వాయిదావేసినారు. గాన పిమయినవారలు వాయిదాకు ఉ. 11 గం. పైకోర్టువారియెదుట హాజరై తెలుపుకొనవలెను పరోక్షమందు కోర్టువారు దావా తీర్మానించెదరు.

—సర్వా చిదంబరశాస్త్రి, అడ్వకేటు.

ప్రశ్నోత్తరావళి

సుబ్బారావు — గుంపర్లపాడు
ప్ర: ఇటీవల సినిమాల్లో రాజనాల రావడం లేదు. కారణం?
జ: రాజనాల చిత్రాల్లో నటిస్తూనేవున్నాడు. అయితే– అవి యింకా విడుదలకాలేదు.

ఖాదర్ హుస్సేన్ — కావలి
ప్ర: చలం తన మట్టిలో మాణిక్యంలో జమునను బుక్‌చేసుకున్నాడు. శారదతో పూర్తిగా తెగతెంపులు చేసుకున్నట్లేనా?
జ: తెగతెంపులు కాలేదు.

బి. వి. రావు
ప్ర: ఎన్టీఆర్ కృష్ణుడుగా వేషం వెయ్యనని అన్నాడు. ఇప్పుడు మళ్ళీ ఎందుకు నటిస్తున్నట్లు?
జ: అలా అని ఆయన బహిరంగ ప్రకటన ఏమీ యివ్వలేదే!

కె. గోపి — చీరమన
ప్ర: చలం శారద కల్సి ఏ చిత్రంలోనైనా నటిస్తున్నారా? ఆ జంట విడిపోయినట్లేనా?
జ: జంట విడిపోలేదు. కాని ఇప్పుడు కలసి ఏ చిత్రంలోనూ నటించడంలేదు.

కె. వెంకటేశ్వర్లు — నెల్లూరు
ప్ర: నాగేశ్వరరావు తాను ప్రజలు వద్దు అనేంతదాకా హీరోగానే నటించి హీరోగానే రిటైర్ అవుతానని వ్రాసారు. రామారావుగారుకూడా అట్లనే చేస్తారా లేక తండ్రి తాతల పాత్రలు కూడా ధరిస్తారా?
జ: ఆయన ఆ మాట అంటే– ఈయన మాత్రం తక్కువతిన్నాడా?

ఎస్. వి. శేషయ్య — నెల్లూరు
ప్ర: అర్థ శతదినోత్సవమని డిసెంబరు 11 తేదినవిజయవాడలోజరిగిందికదా? శతదినోత్సవానికి ముందుగానే ఈ మజిలీలేల?
జ: పిక్చర్‌ను బూస్టప్ చేసేందుకు అదొకపద్ధతి.

వై. సుబ్బారావు — నెల్లూరు
ప్ర: రామారావుపై ఏలూర్లో చెప్పులు విసిరారని విన్నాం. నిజమేనా?
జ: ఏలూరులో పొదుపు వుద్యమం సభ జరుగుతుండగా అల్లరిజరిగిందనీ, అందుచే మిగతా కార్యక్రమాన్నంతా రామారావు రద్దుచేసుకుని విజయవాడ చేరాడని ఏలూరువారు నాకుచెప్పారు.

సుబ్బానాయుడు — పగడాలపల్లె
ప్ర: కోడలుదిద్దిన కాపురంలో వాణిశ్రీ ఫైటింగ్ చేస్తుంది. అది నిజంగా వాణిశ్రీ చేసిందేనా?
జ: నిజంగా వాణిశ్రీ అయితే యింకేమైనా వుందా?

ఎస్. ఎం. ఆర్. — కందుకూరు
ప్ర: ఆస్తిపరుల్లో సోగ్గాడే చిన్నినాయన అనే పాటలో యాక్టుచేసింది వాణిశ్రీయా? జయలలితా?
జ: వాణిశ్రీ

ఎస్. ఎం. బాషా — కావలి
ప్ర: సాక్షిలో ఔట్‌డోర్ షూటింగ్ ఎక్కువగా వుండడంవల్ల రష్యాలో స్వర్ణోత్సవం చేసుకుందట. నిజమా? దసరాబుల్లోడుకూడా విదేశాలకు పోవాలనే వుబలాటంలో వున్నట్లు చెప్తున్నారు. అవునా?
జ: అలాంటిదేంకాదు 'సాక్షి' కథాంశం బాగుందని ఉత్సవానికి పంపబడింది. ఔట్‌డోర్‌లో తీసినంతమాత్రాన విదేశాలకు పంపరు.

యం. భీమశంకరం — గుంటూరు
ప్ర: నాలుగ్గంటలాట ఇబ్బందికరంగా వుందంటూ రెండు ఇంటర్వెల్స్‌తో నాలుగ్గంటలసేపు ప్రదర్శింపబడుతున్న సంగమ్‌ను రీసెన్సారింగ్ పేరుతో మామూలు మూడు గంటలాటగా కుదించారు. ఇప్పుడు మళ్ళీ మేరా నామ్ జోకర్‌కు ఎట్లా వప్పుకున్నారు?
జ: చిత్రం పొడవుకు, సెన్సారుకు సంబంధం లేదు. 'సంగం' చిత్రాన్ని కుదించారంటే– ఆ మాత్రంచాల్లే అనుకుని వుంటాడు నిర్మాత.

ఎ. నరసింగరావు — నెల్లూరు
ప్ర: బాబుమూవీస్‌వారు తెలుగుచిత్ర నిర్మాణం మానుకున్నట్లేనా?
జ: అదుర్తి హిందీరంగంలోకి వెళ్లినతర్వాత బాబూమూవీస్ రెండైంది.

సుప్రభాతదేవి — గూడూరు
ప్ర: శ్రీకృష్ణ విజయం చిత్రం గూడూర్లో స్ట్రెయిట్ రిలీజ్ చేస్తారంటారా?
జ: చేయరు.

టి. యాదవరెడ్డి — హైద్రాబాద్
ప్ర: గతసంవత్సరంలో ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందిన తెలుగు చిత్రమేది?
జ: నాగేశ్వరరావు నటించిన ధర్మదాత, ఇద్దరమ్మాయిలు; రామారావు నటించిన తల్లా? పెళ్ళామా?, కోడలు దిద్దిన కాపురం బాగా డబ్బుచేసుకున్నాయి. అంటే- ప్రేక్షకులు ఆదరించారన్నమాటే!

ఎం. రాధయ్య — అన్నారెడ్డిపాలెం
ప్ర: రేలంగి ఇప్పుడు ఏ చిత్రాల్లో కనపడ్డం లేదు. ఎందువలన?
జ: ఆయన ఆరోగ్యం బాగుండటంలేదు.

బి. రామారావు — జాగిపేట
ప్ర: సంగీతలక్ష్మి చిత్రంలో రామారావు కూతురుగా నటించిన లత మిడిశం బొట్టులో నటిస్తున్న లత వొకరేనా?
జ: అవును. అయితే ఇంతకూ?

ఏ.ఆర్. మోహనరాజు — పాదిలి
ప్ర: దసరాబుల్లోడు విజయావకాశాలపై మీ జోస్యమేమిటి?
జ: నేను విమర్శకుడ్నేకాని జోతిష్కుడ్నికాను.

కృష్ణయ్య — కాటూరివారిపాలెం
ప్ర: మీ రజతోత్సవ సభకు నాగేశ్వరరావు అధ్యక్షత వహించినప్పటినుంచీ మీ నిష్పక్షపాతవైఖరికి తిలోదకాలిచ్చారు. కాదనగలరా?
జ: ఈ సందేహం చాలామందికి కలుగుతోంది. ఎందుకో నాకుమాత్రం అర్థం కావటంలేదు. నా సమాధానాల్లో పక్షపాతం ఎక్కడైనా వుందేమోనని మళ్ళీ ఒకసారి తిరగేసి చూచినా, నాకు

—కొరవ 10 వ పేజీలో

ప్రశ్నోత్తరాలు

పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి

కొలను బ్రహ్మానందరావు,
7-నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాసు-17.

వారం...వారం... (3వ పేజీకొరవ)

వస్తే అవుతుంది-అనికూడా సం. సో. పార్టీ పల్కింది.

ఇందిరాగాంధి ప్రభుత్వంలో పెద్ద ఉద్యోగి కార్లు, కాపిటలిస్టులు, భూస్వాములు బల పడినారని సం. సో. పార్టీ ఆరోపించింది. ఆ విధంగా లాభం పొందిన వారిసంగతి గ్రహించినట్లు కానము. కారణం?

సం. సో. పార్టీ దృష్టిలో ఇండికేట్ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక భేదాలను తొలగించ డానికి పాటుపడ లేదు; గ్రామాలలో భూస్వామ్య పరిమితులను తగ్గించ లేదు; హరిజనులకు, వెనకబడిన తరగతులకు ఏమీ ఉపకారం చేయలేదు. ఇండికేట్ చేయలేదంటే సిండికేట్ చేస్తుందని ఈ పార్టీ అభిప్రాయంకాదు. ముఖ్యమైన ఆర్థిక మార్పులు సామాన్య ప్రజలకు లాభించేవి తమ కార్యక్రమంలో లేకుండా రైటిస్టుపార్టీ లతో కలిసి ఏర్పరచే ప్రభుత్వాలద్వారా సిండికేట్ అభ్యుదయ కరమైనకృషి చేయ లేదని ఈ పార్టీ విశ్వాసం. అందుకని ఆ రైటిస్టులను ఈ సిండికేటును బెదిరించి, వారిచేత ప్రగతిశీల కార్యక్రమాన్ని బల వంతంగా ఒప్పించి, వారి వెంబడిబడి ఈ పార్టీ పోతుంది. కమ్యూనిస్టుపార్టీ అప రాధంకూడా ఇట్టిదేగదా, దానిని దుంప తెంచి గంపకెత్తడమెందుకు-ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని లేక పక్షాన్ని తాత్కాలికంగా బలపరుస్తున్నందుకు?

సం. సో. పార్టీ వైఖరి కొంతవరకు మార్క్సిస్టు వైఖరివలె వున్నది. పరిశీలన సక్రమంగావున్నా, ఆచరణలో వంకర టింకరలు వస్తున్నవి.

లోగానే మేమన్నాము- సరియైనపొత్తు ఇండికేట్-ప్రజాసోషలిస్టుపార్టీ- సంయుక్త సోషలిస్టుపార్టీ. (ప్రజా సోషలిస్టుపార్టీ - తానూ ఏకంగావడానికి మళ్ళీ చర్చింతాం రమ్మని సం. సో. పార్టీ పిల్చింది. ఇండి కేట్ - సిండికేట్ల పట్ల వైఖరి సరిపోతే ఈ పార్టీలు రెండు కలియగలవు. ఇప్పుడివి రెండూ కమ్యూనిస్టులపట్ల రమారమి ఒక వైఖరినే ప్రదర్శిస్తున్నవి. కమ్యూనలిస్టులపట్ల గూడా వీరివైఖరి ఏకంగావలసియున్నది) ఇది బలంగావుంటే కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలు దీనివెంట వస్తవి; రాకుంటే ప్రజ లకు దూరమైపోతవి. రష్యా, చైనాలను సమయం వచ్చినపుడు ఖచ్చితంగా విమ ర్శించే శక్తిని ఆ పార్టీలు సంపాదించే వరకు వాటితో పొత్తు సవ్యమైనదికాదు. కాని, ఇండికేట్ కమ్యూనిస్టుపార్టీని, సిండి కేట్ మార్క్సిస్టుపార్టీని అభిమానించాయి. ఇది తప్పే, తప్పన్నరకూడా మళ్ళీ మాట్లా డితే. ఏనప్పటికీ ఇందువల్ల ఒక మేలు జరుగుతున్నది. కమ్యూనిస్టులకు ఇండికేట్ వర్గాలు, మార్క్సిస్టులకు సిండికేట్ వర్గాలు పడుతున్నందువల్ల, పరిస్థితి కొంతవరకు కుదటపడుతుంది.

జనసంఘ్, ముస్లింలీగుల స్థితి అంతే ననుకోండి. స్వతంత్రపార్టీ స్థితే బోధ పడడంలేదు అన్ని పార్టీలకంటే విశిష్ట మైనది, స్వచ్ఛమైనది, తెలిసినట్లుండే స్వేచ్ఛాపూర్వకమైన ఉత్పత్తి-పారిశ్రామిక- వాణిజ్య విధానాన్ని కోరేది. దీనిలో మతో న్మాదం లేదు. ఆర్థిక సమస్యకు ఇందులో ప్రాధాన్యం. తనకు సరిపడని మతోన్మా దులతో, ఆర్థికోన్మాదులతో తాను కలిసి ఏం సాధిస్తుంది? తాను ప్రత్యేకంగావుండి, అంశాలు చర్చకు వచ్చినపుడు తన దృష్టితో పరిశీలనచేసే పద్ధతి ఈ పార్టీకి ఉత్తమం. కాని, కమ్యూనిస్టు శక్తికి ఏమాత్రం ప్రోత్సాహం వచ్చినా సహించలేని ఒక బలవత్తరమైనపోకడ ఈ పార్టీకి వచ్చి పడింది. అందువలన ప్రజాస్వామ్యరక్షణ అని సిండికేట్ అనగానే ఈపార్టీ సంతో షంతో గంతులువేసింది.

ఈ పార్టీలో విద్యాధికులు, విజ్ఞులు, ప్రాజ్ఞులు, సర్వసమర్థులు కోకొల్లలుగా వున్నారు. అనుచరబృందం మధ్యతరగ తిలో, సామాన్య జనంలేని లోపాన్ని ఇది కొంతవరకు సవరిస్తుంది. కాని ఇంతప్రజ్ఞ గలిగినవారు దృక్పథంలో తమకు కేవలం భిన్నమైనవారితో పొత్తులుగల్పి, కాలక్షేపం చేయడానికి తత్కాలంగా అంగీకరించినా రంటే, ప్రస్తుతం మన రాజకీయాలలో వుండే వైపరీత్యం ద్యోతకమవుతున్నది.

ఇక జనసంఘం సంగతి గమనించండి. అందరికీపని కల్పించవలసిందని ఆర్భాటం చేసి వీరు దేశాన్ని కదిలించినసంగతి చదు వరులెరుగుదురు, ఇప్పుడేమంటున్నారో వినండి. వాజపాయ్ ఉవాచ: "కమ్యూ నిస్టులకు అనుకూలమైనపార్టీ సం.సో. పార్టీ కాదు. అది వెల్లడిచేసిన వేదిక ప్రకారం అది ప్రజాస్వామికపక్షం. మైసూర్-మహా రాష్ట్ర సరిహద్దు తగాదాలో అయా జన సంఘశాఖలు స్వేచ్ఛగా తమ అభిప్రాయా లను తెలియజేయవచ్చును కాని ఆందోళన లలో తీక్షణంగా పాల్గొని రెండు రాష్ట్రాల ప్రజలమధ్య ద్వేషాన్ని పెంచరాదు." ఇది విశేషం సం. సో. పార్టీ లోగడ, అంటీ కమ్యూనిస్టు కూటాన్ని తయారుచేస్తాం, వస్తారా అని సిండికేట్ నాయకులు దానిని పిల్చినపుడు, అటువంటి కూటంలోకి రావ డానికి అపార్టీ అంగీకరించలేదు. ఆ ప్రస్తా వన చేయకుండా రాష్ట్రాలలో పొత్తులు కుదిరినపుడు, వాటిలో సం. సో. పార్టీ ప్రవేశించింది. అటువంటి పార్టీని కమ్యూ నిస్టు సహచరిగా భ్రమించక, అది కమ్యూ నిస్టులకు అనుకూలంకాదని అనడంలో జన సంఘ్ నాయకుని వివేకం-విచక్షణాజ్ఞానం ద్యోతకమవుతున్నవి. సరిహద్దు తగాదా లలో మునుపు ప్రజాసోషలిస్టుపార్టీ మైసూ రులో మహారాష్ట్రలో అవలంబించిన ఉదాత్తమైన వైఖరినే జనసంఘ నాయకు డిప్పుడు ప్రశస్తమని అంటున్నాడు. సంపూర్ణ మహారాష్ట్ర సమితిలో ప్రజా సోషలిస్టుపార్టీ చేరలేదు.

ఇక ముస్లిముల విషయంలోకూడా జన సంఘ నాయకుని ప్రకటన ప్రశస్తంగా వున్నది. ముస్లింసంఘంలో ప్రగతిశీలురైన వారికి సాయంచేసి ముస్లిం సమాజంలో మార్పుకు తోడ్పడతాం - హిందూమతం వలెనే ఇస్లాంకూడా ఆధునిక విధానంలో రాటికి రావలెను-చదువుకున్న ముస్లిములు కూడా భారతదేశంలో సమాజంలో మార్పు లను విరోధిస్తున్నారు, ఇది శోచనీయం- అని ఆ నాయకుడన్నాడు. దీని భావమేమి తిరుమలేశా? ఈ అంశంలో మునుపు అవ లంబించిన, నేడు అవలంబిస్తూవుండే ప్రజా సోషలిస్టుపార్టీ వైఖరి సరిగా ఇటువంటిదే గదా? కాగా, ఆధునిక విధానంతో రాటీ అనే అభిప్రాయాన్నికూడా ప్రజాసోషలిస్టు పార్టీ లోగడ వెలిబుచ్చింది. ఇండియనైజే షణ గొడవను చర్చిస్తూ, ఆ పార్టీ పత్రిక 'జనత'లో అందరం ఆధునిక విధానంతో సమాధానపడితే సరిపోతుంది-అందులో ఇండియనైజేషణ అనగా సంపూర్ణ భార తీయ ప్రక్రియలోగల అంతరార్థం ఎట్ల యినా సిద్ధిస్తుంది-అని వ్యాఖ్యానించారు. ఈ శీర్షికలో విపులంగా దానిని చర్చించడ మైనది-చదువరులకు జ్ఞాపకం వుంటుంది.

రాజభరణాల విషయంలో జనసంఘ నాయకుడు చెప్పిందికూడా అతి నవీనంగా, సమంజసంగా, ఉభయ తారకంగా వున్నది. గా-దీకి ప్రతిపాదించిన ట్రస్టీషిప్ ధోరణికిది సమీపంగావున్నది. వాజపాయ్: "తమ భరణాలను, ప్రత్యేక హక్కులను స్వయంగా తామే మాజీ సంస్థానాధిపతులు విడిచిపెట్టుకుంటే మంచిది. అందువలన ప్రజలకు వారు సమీపం అవుతారు. ఇంకొక మార్గంకూడా వున్నది. తమకు అందగల భరణాలసొమ్ములో కొంతభాగాన్ని ధర్మ నిధిగాచేసి, ప్రజాహిత కార్యాలకు దానిని వినియోగించవచ్చును. కాలగతిని వారు గమనిస్తున్నారు గదా! అందుకనుగుణంగా వారు ప్రవర్తించెదరుగాక!" ఇది కాంగ్రెస్ ధోరణి.

ఇదంతా పొత్తుల ప్రభావం. ఒక పొత్తులో చేరడానికని ఉద్యమించిన ఒక పార్టీ ఈ విధంగా అందుకు భిన్నమైన పొత్తులోవున్న పక్షాల వైఖరికి సమానంగా తనవైఖరి వుండేట్లుగా ఆ పార్టీ పరిణా మాన్ని పొందినది!

అందువలననే, ఈ పొత్తులనేవి ఒక విధంగా సిద్ధాంత రాహిత్యాన్ని ప్రదర్శి స్తున్నా, అధికారంకోసం పెనుగులాడే గొడవలో ఈ పొత్తులు ఏర్పడినప్పటికీ, వాటి ఫలితాలను పరిశీలిస్తూవుంటే, పొత్తులు కొంత మంచిపని చేస్తున్నవని మేము హెచ్చరిస్తూ వుంటున్నాము.

ఇక ప్రజాసోషలిస్టుపార్టీ రాజకీయా లను పరిశీలింతాం. ఇండికేట్‌తో ఇది అన్ని విధాలా సమానం. దానికంటె దీనిలో స్పష్టమైన సోషలిజం ఎక్కువ. జనా దేశీయ సమస్యలనుగూర్చి చర్చించేటప్పుడు ఈ పార్టీ గొప్ప విజ్ఞతను ప్రదర్శిస్తున్నది. ఉదా:- రాజభరణాలపై వచ్చిన కోర్టు తీర్పువలన ఏర్పడిన సమస్యను పరిష్క రించవలసిన అవసరాన్ని గుర్తిస్తూ, రాష్ట్ర పతి ఉత్తర్వునుసైతం కాదనగల ధైర్యం వున్న న్యాయమూర్తులను పొందినందుకు దేశం గర్వించవలసిందని ఈ పార్టీ అధ్య క్షుడు తెలియజేశాడు. ఇంకొక ఉదా:- మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు తగాదా లను పెంచుకోకుండా ఉభయులు ఒక న్యాయమైన పరిష్కారమార్గాన్ని వెతుక్కో వలసిందని ఆయన సలహా ఇచ్చాడేగాని ఆయా రాష్ట్రాల పార్టీసభ్యులు తమ కిష్టం వచ్చినట్లు చేయవలసిందని అనలేదు.

సంయుక్త సోషలిస్టుపార్టీవారు వీరిని ప్రాదేయపడి కలయికకై పిలుస్తున్నప్పటికీ వీరిక అటు వెళ్ళరు. వీరి సాంగత్యంవలన ఇండికేట్, కమ్యూనిస్టుపార్టీలు మరికొంత సంస్కారాన్ని పొందవచ్చును. కేరళలో ముస్లింలీగును మొదట ఆదరించింది ఈ పార్టీయే.

జనసంఘ్, స్వతంత్రపార్టీలు, సిండి కేట్ కాంగ్రెసుతో కలిసి ఎన్నికలకోసం ఒక ప్రజాస్వామిక వేదికను ఏర్పరచు కున్నది. ఈ సాంగత్యంలో జనసంఘ్ సంస్కారం పొందుతుంది. సోషలిజమును విసర్జించకుండా వున్నందువల్లనూ, ఇండి కేట్ రాడికల్ అంశాలన్నిటిని ఆమోది స్తున్నందువల్లనూ సిండికేట్ అవలి ఇండి కేట్‌వలె ఈ సాంగత్యంలో వుంటుంది.

తూకం వేసిచూస్తే ఏ సాంగత్యంవల్ల మొగ్గనస్తుందో చెప్పలేము. కాని, ఇది వరకే మేము మనవిచేసినట్లుగా స్వతంత్ర పార్టీకి ఈ సాంగత్యంవల్ల వచ్చిన ప్రయో జనం కన్పించదు. ప్రజాస్వామికంకోసం తన అవసరాలను కట్టిపెట్టి ఆ పార్టీ వర్తి స్తున్నది. అభిమానులు దీనిని త్యాగశీలం అంటారు. గిట్టనివారు అవకాశవాదం అంటారు. వివాదాలు వచ్చినపుడు రేగే చర్చలలో ఇటువంటి 'మెప్పు' లకు 'తప్పు' లకు రాజకీయపార్టీలన్నీ సిద్ధంగా వుండవలసిందే.

చిత్రజగత్

(9 వ పేజీ కొరవ)

ఇన్నేళ్ళుగా హైదరాబాద్ అభివృద్ధి ఈ సబ్సిడీవల్ల జరగలేదనేది ఖాయం. పబ్లిక్ ఫండ్స్ యిక ముందట దుర్వినియోగం కావటం లేదన్నమాట-ఈ విషయంలో!

నాశుభాకాంక్షలు

ఈ నూతన సంవత్సరానికి చాలా మంది అభిమానులు గ్రీటింగ్స్ పంపారు. ఈవారంవచ్చిన ఉత్తరాల్లో ఎక్కువభాగం యివే. అందరికీ వ్యక్తిగతంగా కృతజ్ఞత తెలియచేయలేక పోతున్నందుకు మన్నిం చాలి. వీరి అభిమానాన్ని ఎప్పుడూ కాంక్షి స్తూనే ఉంటాను. కావలినుంచి ఖాదర్ హుసేన్‌గారు నాఫోటో పంపమనిరాశారు. తప్పకుండా పంపుతానుభాయి!

కృష్ణ క్రొత్తచిత్రం

'అగ్నిపరీక్ష' తర్వాత కృష్ణ కొత్త చిత్రాన్ని సమర్పించే సన్నాహాల్లోఉన్నారు. దీనికి కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు. రచయిత ఆరుద్ర. కృష్ణ, విజయనిర్మల, నాగభూషణం తదితరులు నటిస్తారు. అయితే యిదేమీ విశేషంకాదు ఇది పూర్తి రంగులచిత్రం కావటం ఒకటి - రాజస్థాన్ లోని థార్ ఎడారుల్లో షూటింగ్ జరిగే తొలి తెలుగుచిత్రం కావటం మరొకటి. ఈరెండూ విశేషాలే ప్రస్తుత పరిస్థితుల్లో. వచ్చేనెల మొదటివారంలో రాజస్థాన్ వెళ్ళేందుకు ఏర్పాట్లన్నీ పూర్తిచేసు కున్నారు. నవయుగవారే యీ చిత్రాన్ని విడుదలచేస్తారు.

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ కొరవ)

అలాంటిదేం కనిపించలేదు అయితే పాఠకులకు అలాంటి భావం స్ఫురిం చటంకూడా తప్పే. నిజానికి- నా రజ తోత్సవానికి నేనెనాడూ పెద్ద ప్రాము ఖ్యత నివ్వలేదు. అది నా అభిమాన మిత్రులు ఏర్పాటుచేసిన కార్యక్రమం. నాగేశ్వరావంటే నాకు ప్రత్యేకమైన అభిమానం వుండేందుకు, ఆరోజు నన్నుగురించి ఆయన పొగడనైనాలేదే! నేనెప్పుడూ నిష్పక్షపాతంగా వ్యవహ రించాలనే కాన్షన్స్ వున్నవాణ్ణి. దీనికి భిన్నంగా వినాడుజరగదు.

యస్. కె. నజీర్ కుడితిపాళెం

ప్ర: రాధీరంగడులో ఎస్వీ రంగారావు ద్విపాత్రాభినయమంటున్నారు. ఏయే పాత్రలవి?

జ: రంగారావు రంగడు, పోలీసు ఆఫీ సరు పాత్రల్ని ధరిస్తున్నారు.

ప్రొద్దుటూరు డి. ము. కోర్టులో

O. S. 297/68 E. P. 37/70

నగళా సుబ్బయ్య -వాది

బీజవేముల సుబ్బారెడ్డి -ప్రతివాది

పైదావాలో ప్రతివాది స్వాధీనములో వుండే క్రింద షెడ్యూలుదాఖలా జమీనను 27-1-71 తేదిన హైకోర్టులో వేలం వేయ బడును. కావలసినవారు వేలంలో పాల్గొన వచ్చును. మిగతవివరములు వాది అడ్వ కేటుగారి ఆఫీసులో తెలుసుకోవలెను.

షెడ్యూలు:

బద్వేల్ తాలూకు యొగవ వేలటూరు పొలంలో

బాబువారి	ఆ నెం.	హె.	తరం
సర్కారు పుంత	28/2	1-133	1-40

—కె. మద్దులేటి రెడ్డి, అడ్వకేటు.

సంక్రాంతి శుభాకాంక్షలతో

హోటల్ పూర్ణ

2 రాజాబాదర్ వీధి (సెంట్రల్ బ్యాంకి ప్రక్కన)

టి. నగర్, మద్రాసు-17.

కమ్మని వంటకాలతోకూడిన మాంసాహార, శాఖాహార భోజనం లభించును.


మద్రాసు వచ్చినపుడు ఒక్కసారి రుచిచూడండి!

—ఎం. ఎస్. కోటారెడ్డి,
ప్రొప్రయిటరు.

టెలిఫంకన్

బహార్

TELEFUNKEN



రూ. 175 లు

ఎక్సైజు సుంకంతో సహా

ఇతర పన్నులు అదనం

2 బ్యాండ్ల ట్రాన్సిస్టరు

నెలసరి వాయిదాలపై రేడియోలు ఇవ్వబడును.

అధికారము పొందిన డీలర్లు:

శ్రీనివాస ఎలెక్ట్రానిక్స్,

నెం. 2, చెంచురామానాయుడు బిల్డింగ్సు, నెల్లూరు.

కునిరగాలు లోకలిష్టే



★ కొనని అదృష్టవపు అంబాసిడర్ కార్లు!

★★ మనవాళ్ల సైన్స్ టాలెంట్

★★★ డిల్లీ వెళ్లివచ్చిన 'నెల్లూరు యోగులు'

నెల్లూర్లో వెలసిన రెండు సైనాన్స్ కార్పొరేషన్లవారికి బ్రహ్మాండమైన బిజియా వచ్చి బ్రహ్మాండమైన పథకం ప్రవేశపెట్టారు. దీని వివరం చాలామందికి తెల్సిందేఅయినా స్పష్టంగా వివరిస్తాను. 1500 మంది సభ్యులుగల కూటమినుండి వొక్కొక్క సభ్యుడినుండి వొక్కసారిగా 200 రూపాయలు తీసుకుంటారు. అంటే ఈ రీతిగా 6 లక్షల రూపాయలు వసూలు చేసుకున్న తర్వాత మొదటి నెలలో ఆ 1500 చీటీలనుండి లాటరీ ఎత్తుతారు. ఆ లాటరీలో మొదటి బహుమతిగా అంబాసిడర్ కారు లేదా 25 వేల రూపాయల రొఖం; రెండో బహుమతిగా మోటారు సైకిల్-స్కూటర్ సైకిల్ లేదా 5 వేల రొఖం; మూడోబహుమతిగా అల్విన్ ఫ్రిజిడెర్ లేదా రాళ్ల నెక్లెస్ లేదా 2500 రొఖం—ఈ రీతిగా మొత్తం 35 వేల రూపాయల విలువకలిగిన ఐదు బహుమతులిస్తారు. ఇవిగాక ప్రతి నెలనెలా కొన్ని చిల్లర బహుమతులుకూడా ఇస్తారు.

ఎట్టియితేనేం – 3 లక్షలు వసూలైన తర్వాత అందులో 35 వేలకు బహుమతులివ్వడం పెద్దవనేంకాదు. ఏ బహుమతులు రానివారికి ఐదేళ్ళ తర్వాత తాము కట్టిన 200 రూపాయలుగాక నామకార్థపు 4% వడ్డీ 40 రూపాయలుకూడా చెల్లించేస్తారు. ఇదీ స్కీము వివరం.

సైనాన్స్ కార్పొరేషన్లవాళ్ళు ఏకద్దమ్మున వొక్కొకరు 3 లక్షల రూపాయలు పోగు చేసుకొన్నట్లుంటుంది. తలా రెండొందల రూపాయలు కట్టేవాళ్లకూడా ఏదో అదృష్టం వుంటే అంబాసిడర్ కారో, స్కూటరో ఏదో వొకటి వస్తుంది, లేకపోతే ఐదేళ్ళ తర్వాత బ్యాంకు డిపాజిట్ మాదిరి ఏదో నామకార్థపు వడ్డీతోకూడా వస్తుందనే ఆశతో కడ్తారు.

నెల్లూర్లో ఇటీవల వెలసిన రామకృష్ణ సైనాన్స్ కార్పొరేషన్, వాసవీ సైనాన్స్ కార్పొరేషన్ (రెండూకూడా స్టోబావున్ పేట వ్యాపారస్తులు స్థాపించినవి) కల్సి ఈ రీతిగా స్కీములుపెట్టిన రెండు నెలల్లో కల్సి మొత్తం 6 లక్షల రూపాయలు పోగు చేసాయి. ఇందులో నుండి 70 వేల రూపాయల బహుమతులు పంచిపెట్టాయి. మిగతా 5 లక్షలా 30 వేల రూపాయలతో ఐదేళ్ల పాటు టోలెడంత వ్యాపారసాహాలు చేసుకుని కట్టించుకున్న కాపిటల్‌ను ఐదేళ్ల తర్వాత తిరిగి ఇచ్చేయనూవచ్చు.

ఇంతకూ లాటరీలో అంబాసిడర్ కార్లంతటి అదృష్టాన్ని పొందిన నెల్లూరు మిత్రులెవరా అనేది మనకిక్కడ కుతూహలకరమైన అంశం. ఇటీవలజరిగిన 'డ్రా'లో మొదటి సైనాన్స్ కార్పొరేషన్‌వారిదాంట్లో డాక్టర్ జె. శంకర్రావు (వ్యాకరణ రావుగారి కుమారుడు), రెండోదాంట్లో కందుకూరి రమేషు కొత్తూరు వెంకటచలం మొదటి బహుమతులు పొందారు కందుకూరి రమేషు అనే సంగతేమోకానీ డాక్టర్ జె. శంకర్రావుగారు మాత్రం బ్రాండ్ న్యూ అంబాసిడర్ కారు తీసుకోకుండా 25 వేల 116 రూపాయల రొఖం తీసుకుని బ్యాంకులో వేసుకున్నారట. ఎందుకు ఆయన అంబాసిడర్ కారు తీసుకోలేదు– అనే ప్రశ్న వుదయించింది నాలో. అందుకు నాకు తోచిన సమాధానాలు:

ఈ నెల్లూరు దగుల్బాజీరోడ్డుమీద అంబాసిడర్ కార్లో తిరగడం ఏమిసౌఖ్యం అనుకుని వుండాలి ఆయన. నిజానికి నెల్లూరు రోడ్లు ఇంత అధ్వాన్నంగా వున్నందువల్ల కొన్నిలాభాలు పరికించండి: ముఖ్యంగా ఈ గతుకుల్లో కార్లు, గీర్లు, బస్సులు తిరగలేక వూరకే రిపేర్‌కు పోవడంవల్ల మెకానిక్ షావులవారి వంట వండుతున్నదని చెప్పుకోవాలి. అందుకనే ఇటీవల నెల్లూర్లో ఏ రోడ్డుపక్కన చూచినా వొక మెకానిక్ షావు దృశ్యమానమవుతుంది. నిజంగా నెల్లూర్లో గతుకులులేని నున్ననిరోడ్లేగనుక వుంటే ఈ మెకానిక్ షావుల స్పేర్‌పార్టుల వాళ్ళ లాభాలు చాలామటుకుతగ్గిపోతాయి.

అట్టనే సైకిల్‌రిక్షాల రిపేర్ల షావులకు కూడా చేతినిండా పనివుంటున్నది. విళ్ల వ్యాపారంకూడా జోరుగానే సాగుతున్నది.

అట్టనే ఎక్కడబట్టినా గతుకులరోడ్డు కావడంతో సైకిల్‌రిక్షలవాళ్ళు పావలా అడగాల్సింది నలభై పైసలకు తక్కువ రావడంలేదు–తీరా తొక్కేటప్పుడు నానా అవస్తపడ్తూ రోడ గతుకుల్నిగూర్చి ఎంత తిట్టుకున్నా. అట్టనే ఏ రోడ్డువట్టినా కుమ్ముడుమ్ముగా వుండడంతో పౌరమహాశయులు వేసుకున్న దుస్తులు వూరకే మాసిపోవడంతో లాండ్రీలవాళ్లకుకూడా దండిగా పని తగులుతున్నది ఆ దుమ్ముతగిలి లంగులు దెబ్బతిని క్షయవ్యాధులు గియవ్యాధులు అధికమై డాక్టర్లకుకూడా నాలుగుడబ్బులు రాల్తున్నాయి, తద్వారా మెడికల్ షావుల వారికికూడా నండోఁమ్.

చూచారా! ఈ రీతిగా నెల్లూరురోడ్డు ఇంత అధ్వానంగా వున్నందువల్ల ఎన్ని వర్గాలవారికి ఎన్నివిధాల లాభాలు వుంటున్నాయో చూసారా? ఒక్కదెబ్బన నెల్లూరు రోడ్డు బాగైపోయి నున్నంగా తయారైతే పిళ్ళవ్యాపారం పీమైపోవాలి? ఇన్నిరకాల విస్తారమైన వ్యాపారవిధానం పీమై పోవాలి? అందువల్ల ఈ వర్గాలవారు రోజూ నెల్లూరు మున్సిపల్ చెయిర్మన్ మహాశయుడైన శ్రీమాన్ అనం వెంకన్నగారికి వొక పెంకాయ కొట్టుకుంటున్నారు–ఈ రోడ్డు ఇట్లనేవుండాలి, ఇంకాబిరైతే ఇంకా అధ్వాన్నంకావాలి–అనుకుంటూ! అయినా ఈ రకం లాటరీ–మిణాల స్కీమును నె. ము. తలపెట్టకూడదా?

నేషనల్ సైన్సు టాలెంట్ పరిక్షలు మొన్న అదిహారం జరిగాయి నెల్లూరుజిల్లా కాలేజీలన్నిటికల్సి మొన్న నెల్లూరు వి. ఆర్. కాలేజిలో ఈ పరిక్షలు జరిగాయి విశేషా విట్నిగూర్చి 'లోకలిష్టు' వ్రాస్తూనే వున్నాడు. మన కాలేజీలు, కాలేజీల సైన్సు లెక్చరర్ల నిర్లక్ష్య - నిర్వాహ్యతలనుగూర్చి మొత్తుకుంటూనేవున్నాడు - ఏడు మారినా ఈడు ముదిరినా ఏమిమారింది లోకంలో- అన్నట్లు ఏమిమారడంలేదు. ఏమిమారడం లేదు గనుకనే లోకలిష్టు వ్యాఖ్యలుకూడా ఏమీ మారడంలేదు.

దేశం మొత్తంమీద ఇంటర్ మీడియట్ స్థాయి విద్యార్థులకు జరిగే ఈ సైన్సుటాలెంటు పరిక్షల్లో నెగ్గిన 3-4 వందలమంది విద్యార్థులకు ఎం.ఎస్సీ. పిహెచ్‌డీ. చదివే దాకా ప్రభుత్వం వరసగా ఏడెనిమిదేళ్ళ దాకా నెలకు నూరు రూపాయల నుండి మూడొందల రూపాయలదాకా స్కాలర్‌షిప్పులిస్తారు. ఈ నగదు స్కాలర్‌షిప్పులే గాక వుస్తకాలు కొనుక్కునేందుకు వగైరాలకుకూడా కొంత మొత్తం ఇస్తారు.

ఇంతటి వుపయోగకరమైన స్కీము వుంటే దీని విషయం పట్టించుకునేనాధులే లేకుండాపోయారు.

నెల్లూరు జిల్లాలోని ఇన్ని కాలేజీలకు కల్సి ఇంతమంది సైన్సు విద్యార్థులుంటే మొన్న ఈ పరిక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్య కేవలం 21 మంది మాత్రమే. వట్టు మని 2 డజన్లయినాలేరు! ఇందులో వి. ఆర్. కాలేజి విద్యార్థులు ముగ్గురేముగ్గురు. డి. కె. డబ్లు. కాలేజి అమ్మాయిలు 12 మంది దాకా వచ్చారట. కావలి బహ్వర్ భారతినుండి ముగ్గురు నల్లూరు, విడవలూరు నుండి ఇద్దరువచ్చారట. మిగతా గూడూరు, వాకాడు, వెంకటగిరి కాలేజీ, జూనియర్ కాలేజీలవారు వొక్కరూ అంతులేదట. కేవలం పరిక్ష వ్రాయడమే కాకుండా తమ తమ కాలేజీ లెక్చరర్ల పర్యవేక్షణలో ఏదైనా వొక సైన్సుటాపిక్ తీసుకొని వొక 'ప్రాజక్టు రిపోర్టు'ను దాఖలు చేసుకోవాలి. ప్రతికాలేజినుండి కనిసం 10-15 మంది సైన్సువిద్యార్థుల్ని ఎన్నికచేసి వారికి సరియైన గైడెన్సు ఇచ్చి తర్బీదుచేస్తే ఈపరిక్షల్లో నెగ్గి నేషనల్ స్థాయిలో జిల్లానుంది వొకరిద్దరైనా ఈ గొప్ప స్కాలర్‌షిప్‌ను పొందే అవకాశం వుంటుందికదా? ఎవరు పట్టించు కొంటున్నారీ విషయాలు, ఏదో తను జీతాలు తాము తీసుకోవడంతప్ప– ఆ జీతాలుకూడా రెణ్నెల్లకు మూణ్నెల్లకుకూడా రావడం లేదనుకోండి. అది వేరేసంగతి.

ఇంతకూ ఈ పరిక్షకు హాజరైన 21 మంది విద్యార్థి విద్యార్థినుల్లో ఎక్కువ భాగం తెలుగులోనే తమ 'ప్రాజక్టు రిపోర్టులు' సబ్‌మిట్ చేసారట. ఇందులో కనిసం వొక్కరైనా నేషనల్ స్థాయిలో సెలక్టయి ఆ బృహద్స్కాలర్‌షిప్పుకు అర్హులవుతారని ఆశిస్తూ ప్రస్తుతానికింతటితో ముగిస్తూ వచ్చేవారం నెల్లూరునుండి డిల్లీలో జరిగిన ప్రపంచ సైంటిఫిక్ యోగా కాన్ఫరెన్సు కెళ్ళివచ్చిన ముగ్గురు నెల్లూరు యోగుల్నిగూర్చి తెల్సుకుందాం. సరేనా?

——

సోమశిలడైరీ

(నవ పేజీకారవ)

ఎంతవరకు నిళ్లువుంటాయో అంతవరకూ ప్రయత్నంచేయాలి. ఇది సాధించాలి. సాధించాలనే అపేదన మీ అందరికంటే నాకువుంది. కార్యం సాధిస్తే దానికి విలువ వస్తుంది.

"ముభావంగావుండే ఎస్టిమేషన్లు గాకుండా డీటెయిల్డ్ ఎస్టిమేషన్లు తయారుచేయిస్తున్నాము. నాల్గో ప్రణాళికలో చేర్చాం. వంశధార తీసుకున్నాం, పని చేస్తున్నాం. గోదావరి బ్యారేజి తీసుకున్నాం, పనిజేస్తున్నాం. సోమశిలకూడా ప్రారంభిస్తాం. కేంద్రంకూడా సహకరిస్తే తొందరగా పని జరుగుతుంది. అక్టోబరు-నవంబర్లో పునాదిరాయి వేయించాల్సింది, దురదృష్టవశాత్తు జరగలేదు. మార్చి ఆఖ్రాంతంలో పునాదిరాయి వేయడం ఖాయం. మాకున్న డబ్బుతో మేము ప్రారంభిస్తాము మిరు తొందరపడకుండా పి. ఎం. కు నచ్చజెప్పి 'ఎస్' అన్పించుకొని ఆమె ఇంటినుండి రావాలి. నేనూ డిల్లీ వస్తున్నాను. మిమ్మల్నిపంపి మీ వెనుక నేను వచ్చాననే భావం కల్గించవద్దు. ఆమె తల్చుకుంటే శేంద్రా నికి ఇదేమీ పెద్దవనికాదు... మిడ్ టర్మ్ పోల్ రానివ్వండి, కాకపోనిండి, సోమశిల సాధిస్తాం. ఎటర్‌మెంటో లెవి వేటి పెట్టకుండా మీపని పూర్తిచేస్తే నేను అన్న మాటలు తప్పకుండా పనిపూర్తిచేస్తాను.." అన్నారు. గోపాలకృష్ణారెడ్డి ఫుల్‌సూటు వేషధారణమాది (అయన ఫుల్‌సూటులో దిగాడు) చలికాలంవచ్చిందని కోట్టువేసిన పాట సరిపోదు- అని చమత్కరించారు. మంత్రులందరు ధోవతుల్లో వుంటే మన మీ.వ. చేర్మెన్ ఫుల్‌సూటులో వుండడం విశేషం– అని పూర్తిచేశారు.

తదనంతరం మేగోరెగారు ముఖ్యమంత్రి కీర్తిగానంచేస్తూ– వారి ఆశీర్వచనాలుంటే డిల్లికాదు లండన్‌కూడా పోతామంటూ పనిలోపనిగా శ్రీహరికోట రాకెట్ విషయంగా నష్టపరిహారం రిజిస్టర్ డాక్యుమెంట్ల ప్రకారం ఇస్తున్నందువల్ల అన్యాయం జరుగుతున్నదని వివరించబోతుంటే– సి.ఎమ్. గారు అన్నివిషయాలు జనవరిలో నేను నెల్లూరు వచ్చినపుడు మాట్లాడుకొంటాం– అని దాటేసారు. సభ సమాప్తమైంది. ఆరోజు రాత్రి 10 గంటలకు నాంపల్లినుండి నెల్లూరు కిసాన్‌రైలు డిల్లీ చలోమన్నది.

–ఇదీ సోమశిలరైలు హైద్రాబాదు మజిలీ కథ స్థూలంగా. తర్వాతికథ మరువారం. మర్చాను, హైద్రాబాదు స్టేషన్‌దగ్గరకు మంత్రి అనం సంజీవరెడ్డి, గునపాటి రామచంద్రారెడ్డిగారలు వచ్చి నెల్లూరు కిసాన్లకు స్వాగతం చెప్పారు.

—— –మా. వ్ర. వి.

అమలాపురం ప్రిన్సిపల్ డిll ముll కోర్టులో

E. A 446/1970 E. P. 110/1970 O. S. 249/1951

The State of Andhra Pradesh—Decree Holder

7. అడబాల గంగాచలం 8. కొర్లపాటిరాధ 11. యాళ్ళ లక్ష్మికాంతమ్మ 12. కొమ్ముల సూర్యనారాయణమ్మ 13. అకులసావిత్రమ్మ 16. రామాయణం సుబ్బాయమ్మ 17. చవటపల్లి సీతారత్నం 18. తిన్నూరి వీరవేణి 19. యెనుముల సత్యవతి.

—రెస్పాండెంట్లు.

ఈనెంబరులో 1వ ప్రతివాది యేడిది సత్యనారాయణమూర్తి చనిపోయినందున మిమ్మలను మిగతా రెస్పాండెంట్లుతోపాటు లేటు యేడిది సత్యనారాయణ మూర్తిగారికి వారసులుగా చేర్చింది ముందు గ్రంథము బర్తించుమని డిక్రిహోల్డరుగారు పై కోర్టుకు మనవిచేసుకుని యున్నందున మీకు అభ్యంతరాలు ఏమైనా వున్నయెడల 19-1-71 తేది పై కోర్టులో 11 గంటలకు హాజరై తెల్పుకోవలెను లేనియెడల మీ పరోక్షమందు తీర్మానింపబడునని మీకు ముందుమాంసముగా తెల్పుతమైనది.

—వి. కృష్ణమోహన్ అడ్వకేటు.

జిమిూళా పైత్తు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

మీ కొల్లలలో
మీ పిల్లల కొల్లలలో

సంక్రాంతి
పండుగకుగాను

ప్రత్యేక రకములు

A to Z వెరయిటీస్

సిటీడ్రెస్ హౌం
Tailoring Attached
ట్రంకురోడ్ - నెల్లూరు
444

నెల్లూరు జిల్లాకోర్టులో

E. P. 16 of 70 O. S. 10 of 66

ద్రోణాదుల వెంచలురెడ్డి –వాది(డి.హో.) 1. చిన్నారెడ్డి ముక్యాలురెడ్డి, 2. ఆ వెంకట సుబ్బమ్మ వగైరాలు –ప్రతివాదులు(కె.డి.లు)

ఈనెంబరు డిక్రీదాకీ ఈ క్రింది ఆస్తిని 18-1-71 తేదిన కోర్టులో వేలంచేయబడును.

— అయకం డిక్రీ షెడ్యూలు స్థిరాస్తి —

1) నెల్లూరు డి. రి. యిలాకా ముత్తుకూరు స. రి. లో చేరిన ముత్తుకూరులో మాగాణి సర్వి నె 128/2 రు యు 2-31 ట్టలో య 1-45 ట్టకు హద్దులు: [తూ-ద] వేమన స్వయంవర పార్వతమ్మగారి భూమి [ప] మజ్జిగ హరనాధరెడ్డిగారి భూమి [ఉ] కాలవ యీ హద్దులలోని స దరు య 1-45 ట్టుకు సరియగు 0-587 హె. డి. హో. కిమ్మతు రూ. 2900 లు, అమీనా కిమ్మత్తు రూ 3500 లు.

2) డిటో సర్వి నె 129 రు యు 3-14 ట్టలో య 1-14 ట్టకు హద్దులు: [తూ] వేమిరెడ్డి సుబ్బరామిరెడ్డి భూమి [ద] పారుదలకాల్వ [ప] పా రు చ ల కాల్వ [ఉ] బంగాల రుక్మిణమ్మ భూమి కొంతవరకు సర్వి నెం. 128 భూమి కొంతవరకు ఈ హద్దులలోని సదరు య 1-14 ట్టకు సరియగు 0-462 హె. డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 2280, అమీనా కిమ్మత్తు రూ. 2500.

3) డిటో సర్వి నెం. 131, య 6-52 ట్టు, డిటో సర్వి నె 132 రు, 0-86 ట్టు కుల్లు య 7-38 ట్టకు సరియగు 2-987 హెక్టార్లలో కాకుమాని బాలా లక్ష్మమ్మ కొనుగోలుచేసిన య 3-42 ట్టుగాక మిగత య 3-96 లకు సరియగు 1-603 హె. డి.హో. కిమ్మతు రూ. 8000 లు. అమీనా కిమ్మతు రూ. 10000 లు.

4) డిటో సర్వి నెం. 259/3, భూమిలో [తూ] దారి [ద] సొనకాల్వ [ప] వంటేటి శ్రీనివాసులు స్థలము కొంతవరకున్నూ [ఉ] పిరబొమ్మ అంజనేయులుశెట్టిగారి స్థలము అవరణము కొంతవరకూ తంగిరాల వెంకటసుబ్బయ్య స్థలము కొంత వరకు యీ హద్దులలోని 100 అంకణములకు 868 900 చ. మీ. ఖాళీస్థలము ఇందులో సుమారు 20 అంకణములు నివాసయోగ్యమైన 133-78 చ. మీ. పెంకుటిండ్లు సుమారు 6 అంకణములకు సరియైన 53 512 చ. మీ. పూరియిల్లు, రెండు ప్రక్కలగోడలున్నూ డి. హో. కిమ్మత్తు రూ 6000, అమీనాకిమ్మత్తు రూ. 10000.

—పి. వి. రమణారెడ్డి, అడ్వకేటు.



వివాహమునకు–ముందు–వెనుక
పోయిన యవ్వనమును తిరుగా పొందండి

మీవ్యాధి వీరకమైనను దిగులుపడవద్దు. పురుషత్వం తక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్కలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్కలితం, మాత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరీ కో-అపరేటివ్ బ్యాంకు ఎదుట, (నెల్లూరు పిజన్సీన ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు — నెల్లూరు.

ఈవారం విశేషాలు (2వ పేజీ కొరవ)

న్నారు. ఈ మేరకు ఎలక్షన్ కమిషన్ వారు రాష్ట్రపతికి పంపిన సిపారసును ధ్రువపరుస్తూ జనవరి 27 తేదిన రాష్ట్రపతి గారు అధికారిక ప్రకటనను జారీచేస్తారట. అప్పటికిగాని ఎలక్షన్ తేదీలు ఫలానా అని నిర్ణయమైనట్లు లెక్కగాదట. ఫిబ్రవరి 23 తేదిన శివరాత్రి కాగానే మార్చి 8 తేదిన మొహరం వుందిగనుక మార్చి 7 తేది నాటితో ఎలక్షన్లు పూర్తి చేయబోతారట. ఓట్ల లెక్కింపు మార్చి 9, 10 తేదుల్లో జరిగి గెల్చిన పార్టీలవాళ్ళు హోలిపండగ సంబరంతోకూడా కల్సుకుని ఖ్విడిగా సంబరం చేసుకోవచ్చు.

● ఈ వారంలో వార్త హఠాత్పరిణామం– డి. ఎం. కె. కరుణానిధి మద్రాసు అసెంబ్లీని రద్దుచేయించి పారేసాడు. అంతే పార్లమెంటు ఎన్నికలతోబాటుగా మద్రాసు (తమిళనాడు) అసెంబ్లీకికూడా ఎన్నికలు వొకేసారి జరగబోతాయన్నమాట. ఇందిరమ్మ సరే, సరియైన మెజారిటీలేక పార్లమెంటును రద్దుచేయించి, పార్లమెంటు సభ్యుల్నంతా ఇళ్లకు పామ్మని తానుమాత్రం ప్రధానమంత్రిగా, తన మంత్రులు మంత్రులుగా చెలామణి అవుతున్నారు. మద్రాసు అసెంబ్లీలో తనకు, తనపార్టీకి స్పష్టమైన, సలక్షణమైన మెజారిటీవున్నా కూడా కరుణానిధిగారు అసెంబ్లీని ఎందుకు రద్దుచేయించినట్లు? ప్రైమగదిచేకొద్దీతాను, తనపార్టీ అన్ పావులర్ అవుతుందను కున్నాడా? కామరాజ్ - రాజాజీల కలయికకు జంకి ఈపని చేసాడా? ఇందిరమ్మ నుండి డబ్బు-దస్కం హామీలను కుదుర్చుకొని ఈ రంగంలోకి వురికాడా? మొత్తానికి కేంద్రమంత్రి రఘురామయ్య మద్రాసు కొచ్చి రహస్యంగా కరుణానిధి చెవిలో వూదిపోవడం, ఆయన డిల్లీవెళ్ళి ఇందిరమ్మను కల్సుకోవడం - ఆతర్వాత ఈ ప్రకటన రావడంలో ఇందులో స్పష్టమైన లోపాయికారీ వ్యవహారం లేకపోలేదని పిస్తున్నది.

● ఒరిస్సా వ్యవహారం - ఇంకా స్పష్టంగా తేలలేదు. ఒరిస్సా స్వతంత్రపార్టీ సింగ్‌దేవ్ గారి మంత్రివర్గంనుండి జనకాంగ్రెస్ మహాశయులు తప్పుకున్నారు. జనకాంగ్రెస్ మంత్రులు రాజీనామాలిచ్చేసి బయటకొచ్చేసారు – పార్లమెంటుతోబాటు అసెంబ్లీకికూడా ఎన్నికలు జరిపించమని, సింగ్‌దేవ్‌గారు గద్దెదిగాలని ఆగం చేస్తున్నారు. సింగ్‌దేవ్‌గారుమాత్రం జనకాంగ్రెస్ పోస్టు పోయినా తనకేమీ సేగిలేదని, తన మెజార్టీకేమి డెబ్బరాలేదని అంటున్నాడు. (140 సభ్యులు గలిగిన ఒరిస్సా అసెంబ్లీలో సతంత్ర: 50, జనకాంగ్రెస్-22, ఉత్కళ్ కాంగ్రెస్-23, పి. ఎస్. పి. 21, రైట్ కమ్యూనిస్టు-7, ఇందిరా కాంగ్రెస్-7, సిండికేట్ కాంగ్రెస్-2, సం.సో.పా-2 చిల్లర పార్టీలు 5.) జనకాంగ్రెస్ పోతే ఉత్కళ్ కాంగ్రెస్ ప్రభుత్వము వస్తారనేమో. వీమైనా ఒరిస్సా అసెంబ్లీ ఎలక్షన్ విషయమై ఈనాటి వరకూ ఇంకా వీమీ తేలలేదు.

● ఉన్నట్టుండి జగ్జీవనరామ్‌గారి అనారోగ్యంవల్ల ఇందిరమ్మకు కాస్త వెసలు బాటు దొరికినట్లే వుంది. ఇందిరమ్మ ఇప్పట్లో జగ్జీవనరామ్, చవాన్‌లతో సర్దుబాట్లు చేసుకుంటూ రావల్సిందేగదా. వివిధ రాష్ట్రాల నాయకులు తమతమ లిస్టులతో డిల్లీ నాయకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు.

● ఇందిరమ్మ కొన్ని ప్రతిపక్ష రాష్ట్రాల్లో ఎలక్షన్‌టూర్లు వేసుకోబోతున్నది. గుజరాత్‌లో 16 తేది అట. ఈ పర్యటనల్లో తన ప్రభుత్వమో దాను, ప్రధానమంత్రి పదవిని పార్టీవయోజనాల కోసంగా దుర్వినియోగం చేస్తుందనే అరోపణలు వుండబోతాయి. అప్పుడే ప్రతిపక్షాలవారు ఎలక్షన్ కమిషన్‌తో మొత్తుకోవడం ప్రారంభించారు.

● గ్యాండ్ అలయన్స్‌లో స్వతంత్రపార్టీవారి పాత్ర ఇంకా అనేకట్టిట్ల నిగ్గుతేలలేదుగాని సిండికేట్–జనసంఘం–ఎస్. ఎస్. పి. లుసీట్ల సర్దుబాట్ల మంతనాలు సాగుతున్నాయి. వీళ్ళమధ్య సర్దుబాట్లు పొత్తు ఏరీతిగా సాధ్యమవుతుందో చూడాలి.

● పి.ఎస్.పి. వాళ్లదిగందరగోళంగా వుంది. కొందరు ఇంకొందరితోగా వున్నారు. మైసూరు అసెంబ్లీలో ఆరేడు మంది పి. ఎస్. పి. శాసనసభ్యులు ఇందిరమ్మ కాంగ్రెస్‌లో చేరిపోయారు. పి. ఎస్. పి. నిజంగా ఇందిరా కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుకునేపనైతే తాము దాన్ని బాహాటంగా వ్యతిరేకిస్తామంటున్నారు హెచ్.వి. కామత్ బోటివారు. పి. ఎస్. పి. పార్లమెంటు సభ్యుల్లోకూడా ఇదే పరిస్థితే- పదిమందిదాకా ఇందిరమ్మవైపూ, ఇంకో పదెనిమిదిమందిదాకా సిండికేటువైపు వున్నారు. మొత్తానికి మైసూరులో నిజలింగప్పశిష్యుడు వీరేంద్రపాటిల్ డిఫెన్స్‌లో పడ్డాడు పావం.

కొందరు అభ్యర్థులు

ఇంకా వీయేసీట్లకు వీయే అభ్యర్థులనేది దాలామటుకు తేలలేదు అయినా బయట పడ్తున్నంతవరకూ కొన్ని పేర్లివి:

మైసూర్లో ఇండికేట్లిస్టు దాదాపు విడుదలై పోయింది-బళ్లారి: కేంద్రమంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, హొస్కొటే: ఎం. వి. కృష్ణప్ప, బెంగుళూరు సిటీ: కేంద్ర మంత్రి కె. హనుమంతయ్య, ఉత్తర ధార్వార్: కేంద్రమంత్రిణి శ్రీమతి సరోజిని మహిషి.

మైసూర్లో స్వతంత్రపార్టీవారు పది మందిదాకా పోటీపెట్టేట్లున్నది. ఇందులో దక్షిణమంగుళూరునుండి జనరల్ కరియప్ప, ఉత్తర మంగుళూరునుండి లోబో ప్రభు పేర్లు వినబడుతున్నాయి.

మొరార్జీదేశాయ్‌గారు గుజరాత్‌లోని సూరత్‌నుండి, సం.సో.పా. మధులిమాయే బీహార్‌లోనిమాంఘిర్‌నుండి పోటీచేస్తారట.

ఎస్. కె. పాటిల్‌గారు దక్షిణబొంబాయినుండి పోటీచేసి, గతంలో అయన్ను వోడగొట్టిన ఎస్. ఎస్. పి. పెర్నాండెజ్‌ను బీహార్‌కు పంపించే ప్రతిపాదన వొకటి బలంగానే వున్నట్లున్నది. సిండికేట్లతో శివసేన పొత్తుకుదుర్చుకుని మధ్య బొంబాయి స్థానంలో వొకర్నినిలువుతుందంటున్నారు.

లోకసభ స్పీకరు జి. ఎస్. ధిల్లాగారు పంజాబ్ తరన్ తరన్ నుండి 'స్వతంత్రు డు'గా పోటీ చేస్తారట.

కేంద్ర విద్యాశాఖ స్టేట్ మంత్రి భక్త దర్శన్‌గారు యీ ఎలక్షన్లలో ఎక్కడా నిలవకుండా రాజకీయాలనుండి రిటైరవుతున్నారట.

అట్లనే సం.సో.పా. ముఖ్యుడు ఎస్. ఎం. జోషికూడా ఎక్కడా పోటీ చేయడట. అయన గతంలో పూనా నుండి పోటీ చేసాడు.

కాడెద్దుల గుర్తు ఈతూరి ఎవరికీ వుండేటట్లులేదు; ఎలక్షన్ కమిషన్ తమబద్ది మెంటును త్వరలో ప్రకటించవల్సివుంది. ఎవరికి గుర్తునిచ్చినా మిగతావారు సుప్రీం కోర్టులో రిట్ వేస్తారు. ఎలక్షన్లయ్యేలోగా ఇది బహుశా తేలకపోవచ్చు. అందువల్ల ఇండికేట్– సిండికేట్లు ప్రత్యామ్నాయ గుర్తుల్ను కోరుకోవల్సి వుంటుంది. సిండికేట్‌వాళ్లు 'రాట్నం' తమ గుర్తుగా కోరుకోవచ్చునంటున్నారు.

ఎం. వి. రాఘవారెడ్డి (అంబే అంధ్ర ప్రదేశ్ పీపుల్స్ సెక్రటరీ) పార్లమెంటుకు పోటీ చేస్తారట. ఉన్నతోద్యోగులుగా బాగా తర్వాత రాజకీయాల్లోకి దిగాలని వుంటుంది కాబోలు!

హైబ్రిడ్ సజ్జ 'సీడ్ ప్రొడక్ట్'

★ ★ ★

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కార్పొరేషన్ వారు నెల్లూరుజిల్లాలో హైబ్రిడ్ సజ్జ విత్తనములు పండించుటకు రైతులకు అగ్రిమెంటు యివ్వనున్నారు గావున వుత్సాహముగల రైతులు వివరములకు యీ క్రింది వారిని సంప్రదించవలసినదిగా కోరుతున్నాను.

షేక్ షఫీసాహెబ్ బి. ఎస్సీ. (Ag)
రిప్రజంటేటివ్, మ. హై. సీ. కార్పొరేషన్

వివరములకు:

శ్రీనివాస సీడ్స్‌సప్లయర్స్

17/57 ట్రంకురోడ్డు
(షాఫీ స్టోర్సు ప్రక్కన)

నెల్లూరు.

జమీందారైతు

సంవత్సరం చందా	రు. 15–00
6 మాసములకు	రు. 8–00
విడిప్రతి	రు. 0-80

సంక్రాంతికి

ఫోన్: 888

నవీన వస్త్రాలయము

ట్రంకురోడ్డు ★ ★ ★ నెల్లూరు

నవీనవైన కంచి, ధర్మవరం, బెనారస్, కతా,
తదితర రకరకాల పట్టుచీరలు

100% వెరీ, వెరికాట్ చీరలు

మహల్‌లాల్, బాంబే డయింగ్, గ్వాలియర్, బెన్నీ, కటాక్ మరియు పలురకములు నవీన డిజైనులలో సంక్రాంతి పండుగకు వచ్చివున్నవి.

●●● ఆదివారం (10 తేది) కూడా అంగడి వున్నది!

మా శుభాకాంక్షలు

Edited Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press. 170. Thipparajuvari Street. Nellore (A. P.)